RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

17 వసంతంలోకి
వ దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..
తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 8919586239

కరీంనగర్ | సంపుటి : 17 | సంచిక : 50 | ఎడిటర్ : బి. వెంకటేశం | శుక్రవారం, జూన్, 6, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-



## జమ్మూకశ్మీర్‌లోని 35 ప్రాంతాల్లో ఎన్ఐఏ సోదాలు

**శ్రీనగర్,జూన్,05:** పహెల్గామ్ దాడి తరవాత ఎన్ఐఏ ఉగ్రకార్యకలాపాలపై డేగ కన్నువేసింది. ఈ నేపథ్యంలో వరుస సోదాలు నిర్వహిస్తోంది. తాజాగా జమ్మూ కశ్మీర్‌లోని 32 ప్రాంతాల్లో ఎన్ఐఏ సోదాలు నిర్వహించింది. ఎల్ఈటీ మరియు జేఈఎం యొక్క ఉగ్రవాద సంస్థలతో పాటూ ఇతర ఉగ్రవాద సంస్థలతో సంబంధాలు ఉన్న వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని ఈదాడులు నిర్వహించింది. ఉగ్రవాదులకు సహాయం చేయడం,ఐఈడీలు మరియు బాంబుల తయారీ,మాదక ద్రవ్యాలు ఆయుధాలను ఉగ్రవాదులకు సరఫరా చేయడంతో స్థానిక యవతను తీవ్రవాదం వైపు మళ్లిస్తున్నారనే సమాచారంతో ఎన్ఐఏ దాడులు చేసినట్టు తెలు స్తోంది. జమ్మకశ్మీర్‌లో హింసను ప్రేరేపించడా నికి పాకిస్థాన్‌లోని ఉగ్రవాద సంస్థలు జమ్మూలోని కొన్ని గ్రూపులకు ప్రత్యక్షంగా మద్దతు ఇస్తున్నారని అధికారులు చెబుతున్నారు. ఈ సోదాల్లో రెండు లైవ్ కార్ట్రిడ్జ్‌లుకాల్చిన బుల్లెట్ హెడ్ మరియు బ యోనెట్ స్వాధీనం చేసుకున్నారు. కొన్ని కీలక పత్రాలను కూడా స్వాధీనం చేసుకున్నారు.

### ఆపరేషన్ సిందూర్‌తో

# మన శక్తేంటో ప్రపంచం చూసింది..

## కేబినెట్ భేటీలో.. మోడీ వ్యాఖ్య...



**న్యూఢిల్లీ,జూన్,05: ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత శక్తేంటో ప్రపంచానికి తెలిసిందని ప్రధాని మోడీ అన్నారు. బుధవారం మోడీ అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సహచర మంత్రులకు ఆపరేషన్ సిందూర్ ఎందుకు చేపట్టాల్సి వచ్చిందో వివరించారు. ఈ ఆపరేషన్ ద్వారా ప్రపంచ దేశాలు మన బలాన్ని చూశాయని గుర్తుచేశారు. ఇక జూన్ 9తో ఎన్డీఏ–3 ప్రభుత్వం ఏర్పడి 11 ఏళ్లు పూర్తవుతుంది. ఈ 11 ఏళ్లలో ఎన్డీఏ ప్రభుత్వం ప్రజలకు ఏం చేసిందో వివరిం చాలని కేంద్రమంత్రులకు మోడీ సూచించారు. చేసిన పనులు, ప్రాజెక్టులు గురించి ప్రజలకు వివరించాలని తెలిపారు. అనవసరంగా గత ప్రభుత్వాలతో పోలికలు పెట్టుకోవద్దని కోరారు.**

**ఆ సమయం అయిపోయింది..**

ఇంకా పోలికలు పెట్టడం ఏ మాత్రం భావ్యం కాదన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిర్ణయాలు



తీసుకోవడానికి రోజులు పట్టేవని.. ఇప్పుడు అలా కాదని.. కేవలం 22 నిమిషాల్లోనే ఆపరేషన్ ముగించేసినట్లు తెలిపారు. దీంతో ప్రభుత్వం వేగంగా నిర్ణయాలు తీసుకుంటు ందన్న సంకేతాలు ప్రజల్లోకి వెళ్లిందని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ లక్ష్యాలను ప్రజల్లో తీసుకెళ్లాలని మంత్రులకు సూచించారు. మన లక్ష్యాలు పెద్దవి.. సమయం తక్కువగా ఉందని.. అందుకే శ్రద్ధగా పని చేయాలని దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వం చేపట్టే ప్రాజెక్టుల్లో నాణ్యత, సామర్థ్యం, ప్రాముఖ్యతను నొక్కి చెప్పాలని కోరారు. ప్రపంచం మనల్ని గమనిస్తోందని.. అనవసరమైన విషయాల్లో జోక్యం చేసుకోవద్దని సూచించారు. ఇక అన్ని మంత్రిత్వ శాఖలు త్వరలో కొత్తగా నిర్మించిన సెంట్రల్ విస్టా సచివాలయానికి మారతాయని మోడీ వెల్లడించారు. దీంతో సమయం ఆదాతో పాటు మంత్రిత్వ సమన్వయం కూడా సానుకూలంగా ఉంటుందని వివరించారు. ఎన్డీఏ సర్కార్ 3.0ఏర్పడి జూన్ 9 నాటికి ఏడాది పూర్తికానుంది. దీంతో మోడీ 11ఏళ్ల పాటు నిరంతరాయంగా ప్రధాని పదవిలో కొనసాగడం విశేషం. ఇక 2027 లో జనాభా లెక్కలు, కుల గణన చేపట్టాలని కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఏప్రిల్ 22న పహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది చనిపోయారు. అనంతరం భారత్.. పాకిస్థాన్‌పై ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. 22 నిమిషాల్లో 100 మంది ఉగ్రవా దలను హతమార్చారు. ఇక పాకిస్థాన్ వైమానిక స్థావరాలను ధ్వంసం చేశారు. ఇలాత్రివిధ దళాలు చేపట్టిన ఆపరేషన్ విజయవంతం అయింది.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి

### సీఎం రేవంత్ పిలుపు




**హైదరాబాద్, జూన్,5,తెలంగాణ పత్రిక:** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకురా వాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఆయన సీఎం కార్యాల యంతరఫున ఒక ప్రత్యేక సందేశాన్ని విడుదల చేశారు. "ప్రకృతిని మనం కాపాడితే, అదే మనల్ని కాపాడుతుంది" అని సీఎం స్పష్టంగా తెలిపారు. ఈ ఏడాది ప్రపంచ పర్యావరణ దినోత్సవం థీమ్ "ప్లాస్టిక్ కాలుష్య నియంత్రణ"గా ఉన్న నేపథ్యంలో, ప్రజలం దరూ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించే దిశగా కృషి చేయాలని,దానికి సంబంధించి ప్రతిజ్ఞ చేయాలని సీఎం కోరారు. సహజ వనరుల సంరక్షణకు ప్ర తిసారీ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని, రాబోయే తరాల కోసం ఈ వనరులను నిలుపుదలచేయాల్సిన బాధ్యత మనందరిపైన ఉందన్నారు.మేరకు ఆయన తెల ంగాణ సీఎంవో కార్యాలయం ద్వారా ఒక సందేశం విడుదల చేశారు. ప్రకృతిని మనం కాపాడితే అదే మనలను కాపాడుతుందని పేర్కొన్నారు.

## 5 వేలకు చేరువలో కోవిడ్ కేసులు..!

### రాష్ట్రాల్లో మాక్ డ్రిల్‌కు కేంద్రం నిర్ణయం...





**న్యూఢిల్లీ,జూన్, 05:**దేశంలో కోవిడ్ కేసులు భయాం దోళన కలిగిస్తున్నాయి. రోజురోజుకు కేసులు పెరిగిపో తున్నాయి. దీంతో ప్రజల్లో మరోసారి భయాందోళనలు నెలకొన్నాయి. నెమ్మదిగా మొదలైన కేసులు.. ఆ సంఖ్య ఐదు వేలకు చేరువలోకి వచ్చేసింది. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా 4, 866 కేసులు ఉన్నట్లుగా ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ తెలిపింది. గత 24 గంటల్లో ఏడు మరణాలు సంభవించాయని ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇక గురువారం ఉదయం 8 గంటలకు 4,866కు కేసులు పెరిగినట్లుగా స్పష్టం చేసింది.



## హైదరాబాద్ కు మరో ప్రతిష్టాత్మక కంపెనీ..!

### రాఫెల్ యుద్ధ విమాన భాగాల యూనిట్..?

**హైదరాబాద్, జూన్,5,తెలంగాణ పత్రిక:** తెలంగాణ రాజధాని హైదరాబాద్నగరానికి మరో ప్రతిష్టాత్మక కంపెనీ రాబోతోంది. భారత్‌లో నెలకొల్పబోయే రాఫెల్ యుద్ధ విమాన భాగాల ఉత్పత్తి యూనిట్ హైదరాబాద్‌లో ఏర్పాటు చేసేందుకు రంగం సిద్ధం అయింది. టాటా అడ్వాన్స్డ్ సిస్టమ్స్ లిమిటెడ్, డసాల్ట్ ఏవియేషన్ కలిసి రాఫెల్ యుద్ధ విమానాల ఫ్యూజ్‌లేజ్ తయారీ కోసం నాలుగు ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. ఇందులో భాగంగా హైదరాబాద్‌లో అతి పెద్ద ఉత్పత్తి కేంద్రం ఏర్పాటుకు ఒప్పందం కుదిరింది. ఇది ఫ్రాన్స్ బయట రాఫెల్ ఫ్యూజ్‌లేజ్‌లు తయారయ్యే తొలి యూని ట్ గా గుర్తింపు పొందనుంది. ఈ ఉత్పత్తి కేంద్రం 2028 నుంచి రాఫెల్ విమానాలకు కావాల్సిన లాటరల్ షెల్స్, సెంట్రల్, ఫ్రంట్ సెక్షన్‌లను తయారు చేస్తుంది.


## ఇంకా ఎన్ని రకాలుగా రైతులను గోసపెడుతావ్..

### ఇథనాల్ ఫ్యాక్టరీ పోరుపై హరీశ్‌రావు రియాక్ట్



**హైదరాబాద్, జూన్,5,తెలంగాణ పత్రిక:** ఇంకాఎన్ని రకాలుగా రైతులను గోసపెడుతావ్ సీఎం రేవంత్ రెడ్డిఅంటూ మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. నిన్న జోగులాంబ గద్వాల జిల్లా పెద్ద ధన్వాడ గ్రామంలో ఇథనాల్ ఫ్యాక్టరీ బౌన్సర్లు, పోలీసులు రైతులపై విచక్షణారహితంగా దాడి చేశారని ఆరోపణలు వచ్చాయి. ఈ ఘటనపై గురువారం మాజీ మంత్రి హరీశ్‌రావు స్పందించారు. బీదరైతుల కడుపు కొట్టి బడా పారిశ్రామిక వేత్తలకు భూములను కారుచౌకగా కట్టబెట్టడం ముఖ్యమంత్రికి అలవాటుగా మారిపోయిందని ఆరోపించారు.

## ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత సుధాకర్ మృతి



**హైదరాబాద్, జూన్,5,తెలంగాణ పత్రిక:** మావోయిస్టు పార్టీకి ఎదరు దెబ్బ తగిలింది. ఆ పార్టీ అగ్రనేత, కేంద్రకమిటీ సభ్యులు సుధాకర్ అలియాస్ సింహాచలం గౌతమ్ గురువారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందారు. మావోయిస్టు అగ్రనాయకుడు నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్ జరిగిన నెల రోజులలోపే ఆ పార్టీకి మరో భారీ ఎదురు దెబ్బ తగిలింది. బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు తెంటు సింహాచలం మృతి చెందాడు. అతడు సుధాకర్‌గా పార్టీలో ప్రసిద్ధి చెందాడు. అతడికి గౌతమ్, ఆనంద్, చంటి , బాలకృష్ణ రామరాజు, సోమన్న అనే మారు పేర్లు ఉన్నాయి.

## ఇథనాల్ ఫ్యాక్టరీ రగడలో 57 మంది రైతులపై కేసులు



**హైదరాబాద్, జూన్,5,తెలంగాణ పత్రిక:** జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం,పెద్ద ధన్వాడ గ్రామ సమీపం లో 35ఎకరాల్లో గాయత్రి ఇథనాల్ కంపెనీ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ చేపట్టిన ఆందోళన కేసులో 57 మంది రైతులపై కేసులు నమోదు చేశారు. అందులో 12 మంది రైతులను గురువారం రిమాండ్‌కు తరలించగా 40 మంది రైతులు పరారీలో ఉన్నారని, 5 మందికి నోటీసులు ఇవ్వడం జరిగిందని పోలీసులు తెలిపారు. ఫ్యాక్టరీ నిర్మాణం దగ్గం12 గ్రామాల రైతులు కంపెనీ నిర్మాణం చేపట్టే ప్రదేశంలో భారీ వాహనాలను, యంత్ర సామాగ్రిని, కూలీల పూరి గుడిసెలు, కంటైనర్లను తగులబెట్టి సుమారు రూ 40 లక్షల ఆస్తిని నష్టపరిచినట్లు యజమాని మంజునాథ్ ఫిర్యాదులో పేర్కొన్నారు.

## సిందూరం మొక్కను నాటిన ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ,జూన్, 05:** ప్రపంచ పర్యావరణ దినోత్సవం. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ ఢిల్లీలోని తన నివాసంలో సింధూరం మొక్కను నాటారు. గుజరాత్‌లోని కుచ్‌కు చెందిన తల్లులు, సోదరీమణులు ఈ మొక్కను తనకు గిఫ్ట్‌గా ఇచ్చినట్లు ఆయన తెలిపారు. 1971లో ఇండియా, పాకిస్థాన్ మధ్య యుద్ధం సమయంలో ఆ మహిళలు అసాధారణ సాహసాన్ని, దేశభక్తిని చాటినట్లు మోదీ తెలిపారు. సోషల్ మీడియా అకౌంట్‌లో మోదీ .. సిందూరం మొక్క నాటిన వీడియోను, ఫోటోలను పోస్టు చేశారు.

## మంత్రివర్గంలో చోటు కల్పించండి.. మాదిగ ఎమ్మెల్యేల వినతి

### సానుకూలంగా స్పందించిన హై కమాండ్



**న్యూఢిల్లీ,జూన్, 05:**మంత్రివర్గ విస్తరణలో మాదిగ సామాజిక వర్గానికి చోటు కల్పించాలని తెలంగాణ కాంగ్రెస్ మాదిగ ఎమ్మెల్యేల బృందం ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే పాటు జనరల్ సెక్రెటరీ కెసి వేణుగోపాల్ కు విన్నవించారు. ఈరోజు (గురువారం) తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఎస్సీ మాదిగ వర్గానికి చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు వినతిపత్రం అందజేశారు. గత 30 సంవత్సరాలుగా మాదిగ జాతి కల అయిన ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు అనుకూల తీర్పు వెలువడిన వెంటనే, శాసనసభలో తీర్మానం చేసి, దేశంలో ఏ ఇతర రాష్ట్రం ఇంకా అమలు చేయని చట్టాన్ని మన తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేశారని అందుకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలిపారు.

## త్వరలోనే బాలికా రక్షక టీం..

### – మంత్రి సీతక్క ప్రకటన



**హైదరాబాద్, జూన్,5,తెలంగాణ పత్రిక:** మహిళా శిశు సంక్షేమం కోసం ఎన్నో కొత్త ఆలోచనలకు మేధో మథన సదస్సు ప్రాణం పోసిందని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. రెండు రోజుల పాటు జరిగిన మేధో మథన సదస్సు ముగింపు సభలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. మేధో మథన సదస్సు విజయవంతం అయ్యిందని.. ప్రతీ మూడు నెలలకు ఒకసారి ఇలాంటి సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాల్లో ఇలాంటి సదస్సులు నిర్వహించడం ద్వారా అనుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చున్నారు. ఈ సదస్సులో మహిళా శిశు సంక్షేమంపై పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థలు, మేధావులు తమ విలువైన సలహాలు ఇచ్చారని అన్నారు. మహిళా శిశు సంక్షేమం కోసం నిపుణులతో ఒక అడ్వైజరీ కమిటీ నియమిస్తామని చెప్పారు.

## ఈవీఎంలను తారుమారు చేశారు.. బ్యాలెట్ పేపర్ ఓటింగ్ ప్రవేశపెట్టాలి: మాయావతి

**లక్నో,జూన్,05:** బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ)అధినేత్రి మాయావతిసంచలన వ్యాఖ్యలు చేశారు. ఉత్తరప్రదేశ్‌లో బీఎస్పీ అభ్యర్థుల గెలుపును అడ్డుకునేందుకు ఈవీఎంలను తారుమారు చేశారని ఆరో పించారు. అలాగే బ్యాలెట్ పేపర్ ఓటింగ్ ను తిరిగి ప్రవేశపెట్టాలని మరోసారి డిమాండ్ చేశారు. లక్నోలో మీడియా సమావేశంలో మాయావతి మాట్లాడారు. 'ఈవీఎంలు నమ్మదగినవి కావు. బ్యాలెట్ పేపర్ల ద్వారా ఎన్నికలు నిర్వహిస్తే బీఎస్పీ గెలుస్తుంది.

## ప్రజలందరూ పర్యావరణ
# పరిరక్షణ కోసం మొక్కలు నాటాలి

### ఎమ్మెల్యే డాక్టర్ మట్టా దంపతులు..

సత్తుపల్లి, జూన్ 05 (తెలంగాణ పత్రిక)ప్రజలందరూ పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటాలని సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, ప్రజా శ్రామికుడు భావితరాల ఆశాదీపం అభివృద్ధి ప్రదాత పేదోళ్ల పక్షపాతి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టైగర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా వన మహోత్సవ కార్యక్రమంలో, సత్తుపల్లి లో నూతన షాప్ లు ప్రారంభ కార్యక్రమాలలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా దంపతులు పాల్గొన్నారు. అనంతరం సత్తుపల్లి పట్టణం లో వేశ్య కాంతుల చెరువు వద్ద మొక్కలు నాటారు. రాజీవ్ రెడ్డి సిరి సర్జికల్స్ అండ్ డయాగ్నోస్టిక్స్ నూతన షాప్ ను ప్రారంభించి, యాజమాన్యం కు శుభాకాంక్షలు తెలిపారు. వేంసూరు రోడ్, ఐసిఐసిఐ బ్యాంక్ వద్ద నిఖిల్ గుప్తా వినూత బిల్డ్ టెక్ ఆఫీస్ ను ప్రారంభించారు. సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ కమీషనర్ నరసింహ, హౌసింగ్ ఆఫీసర్ పవన్, సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, చల్లగుళ్ల కృష్ణారావు, సత్తుపల్లి మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్, సత్తుపల్లి పట్టణం, సత్తుపల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మన చుట్టూ ఉండే పర్యావరణాన్ని
# కాపాడుకోవడం మన బాధ్యత

### - వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి జిల్లా ప్రతినిధి జూన్ 5 తెలంగాణ పత్రిక: అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా అటవీశాఖ ఆధ్వర్యంలో ఎకో పార్క్ దగ్గర ఏర్పాటుచేసిన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ముఖ్యఅతిథిగా పాల్గొని వనపర్తి అదనపు కలెక్టర్ యాదయ్యతో కలిసి జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం వనపర్తి పట్టణంలోని ఏకో పార్క్ పరిసర ప్రాంతాలను శ్రమదానం శుభ్రం చేసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అధునాతన విజ్ఞానం విస్తరిస్తున్న ప్రస్తుత తరుణంలో మనిషి తన ముగడకు కావలసిన చాలా వాటిని యంత్రాల సహాయం ద్వారా అందిపుచ్చుకుంటున్నాడు. ఈ నేపథ్యంలో కర్మాగారాలు ఫ్యాక్టరీలు వాహనాల వల్ల కొంత కాలుష్యం ఏర్పడటం సహజం. కానీ వాటిని అధిగమించే ప్రత్యామ్నాయ మార్గాలు ఎన్నో ఉన్నాయి. అందులో ప్రధానంగా మొక్కలు నాటడం పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవడం శాస్త్రవేత్తల సూచనలు పాటించడం మన కనీస బాధ్యత గుర్తుంచుకోవాలని వివరించారు. వని అంటే నీరు అని నీరు సమృద్ధిగా ఉండటం వల్ల వనపర్తికి ఆ పేరు వచ్చి ఉంటుందని తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ యాదయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరి ఇంటి పరిసర ప్రాంతాలలో కనీసం మూడు మొక్కలనైనా నాటి పెంచి పెద్ద చేయాలని సూచించారు. ప్రభుత్వ సేవకులపై ఎల్లప్పుడూ ఆధార పడకుండా తమ వీధులను తాము శుభ్ర పరుచుకునే శ్రమదానం నెలలో ఒక్కసారైనా చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా అటవీ శాఖ అధికారి నిఖిల్ రెడ్డి మాట్లాడుతూ మన జిల్లా సస్యశ్యామలంగా ఉండాలంటే ప్రధానంగా నీటి వనరులకోసం భూగర్భ జలాలను పెంచుకోవాలని అన్నారు. అందుకు చెట్లను పెంచడమే అసలైన మార్గమని పేర్కొన్నారు. ప్రతి ఇంటికి ఇంకుడుగుంతాలు ఉండాలని అన్నారు. అనంతరం అధికారులు, ఉద్యోగులు సామాజిక కార్యకర్తలు మున్నగువారు




పర్యావరణ అవగాహన ర్యాలీ ఏకో పార్క్ నుండి మర్రికుంట వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి అదనపు కలెక్టర్, యాదయ్య, వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్, వెంకటేశ్వర్లు, అటవీ శాఖ ఫారెస్ట్ రేంజ్ అధికారి, నిఖిల్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్, వనపర్తి సీఐ, కృష్ణయ్య రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, శ్రీనివాస్, అప్పలనాయుడు, నిస్వార్థ ఆర్గనైజేషన్ సభ్యులు, స్నేక్ సొసైటీ సభ్యులు, అటవీ శాఖ అధికారులు, సిబ్బంది, పోలీస్ అధికారులు, సిబ్బంది, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## భూభారతిలో రైతుల
# భూ సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

### సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్




తెలంగాణ పత్రిక: ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ /వైరా జూన్ 5 :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూ భారతి రెవెన్యూ సభలో రైతుల భూ సమస్యలు పరిష్కరించాలని, ధరణి పాస్ బుక్స్ లో వచ్చిన రైతుల సర్వే నెంబర్లు తప్పులు తడకలను రెవెన్యూ సభలో సరిచేసి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్ డిమాండ్ చేశారు. స్థానిక బోడేపూడి భవనంలో పార్టీ వైరా పట్టణ కమిటీ సమావేశం మచ్చ మణి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సుంకర సుధాకర్ మాట్లాడుతూ జూన్ మూడో తేదీ నుండి 18 తేదీ వరకు వైరా మండలంలో జరుగుతున్న రెవెన్యూ సభలలో రైతుల భూ సమస్యలుపై దరఖాస్తులు చేసుకోవాలన్నారు. దాదాపు 80 సంవత్సరాల నుండి దళితులు, పేదల సాగు స్వాధీనంలో ఉన్న భూములకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని, వాళ్లకు రైతు భరోసా, రైతు బీమా వర్తింపజేయాలని, రెవెన్యూ రికార్డుల్లో గాని భూమి స్వాధీనంలో గాని ఎటువంటి ఆధారాలు లేని నవాబులు, నాజూరుద్దీన్ వారసులం మేము అని వచ్చి రెవెన్యూ సభలో దరఖాస్తులు చేసుకుంటున్నా వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, సీలింగు అసైన్మెంట్ బంజారా, నవాబు నజూరుద్దీన్ పేర్లతో ఉన్న సాగు భూమి ప్రస్తుతం ఎవరు స్వాధీనంలో ఉంటే వాళ్లకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చి ప్రభుత్వం నుండి వచ్చే రాయితీలను రైతులకు ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వాలు మారినప్పుడు పథకాలు మార్చడం కాకుండా ఇప్పటికైనా నిర్దిష్టంగా రైతుల భూ సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, పట్టణ నాయకులు బొంతు సమత, గుడిమెట్ల రజిత, హరి వెంకటేశ్వరరావు, సంక్రాంతి నరసయ్య, పైడిపల్లి సాంబశివరావు, రాచబంటి బత్తిరన్న, కొంగర సుధాకర్, అనుమోలు రామారావు, గుడిమెట్ల మోహన్ రావు, గుమ్మా నరసింహారావు, తోట కృష్ణవేణి, కామినేని రవి తదితరులు పాల్గొన్నారు.

## నిర్లక్ష్యం వహిస్తే వేటు తప్పదు
# అధికారులకు తహశీల్దార్ వార్నింగ్




కల్లూరు జూన్ 5( తెలంగాణ పత్రిక): జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కల్లూరు రైతు వేదికలో ఎంపీడీవో దినసరి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విపత్తుల నివారణ పై అవగాహన సదస్సు లో స్పెషల్ ఆఫీసర్ సునీత,తహశీల్దార్ పులి సాంబశివుడు పాల్గొన్నారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విపత్తుల నివారణ చర్యల్లో అలసత్వం వహిస్తే వేటు తప్పదని అధికారులకు వార్నింగ్ ఇచ్చారు. వచ్చే వర్షాకాలంలో మండల పరిధిలో అన్ని శాఖలకు సంబంధించిన అధికారులందరూ నివారణ చర్యల్లో అలసత్వం వహిస్తే ఉన్నతాధికారుల ఆదేశానుసారం చర్యలు తీసుకుంటామని అన్నారు. మండల వ్యాప్తంగా వర్షాకాలంలో ప్రజలకు, జంతువులకు ఎలాంటి ప్రాణహాని జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. వర్షాకాలంలో సంభవించే వైరల్ ఫీవర్,డెంగ్యూ, మలేరియా,టైఫాడ్, కోవిడ్ వంటి వ్యాధులు ప్రబలకుండా సంబంధిత అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని, నీరు నిలవ ఉండే ప్రదేశాలను గుర్తించి శుభ్రపరచాలని అధికారులను ఆదేశించారు. ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పని చేయాలని ప్రజల యొక్క సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని విధులు నిర్వర్తించాలని కోరారు. విపత్తు సమయంలో సంబంధిత అధికారులు ఆయా గ్రామాల్లో నివాసం ఉండేలా ప్రణాళిక తయారు చేసుకోవాలని ,ఆయా గ్రామాలకు సంబంధించిన కార్యదర్శులు, అంగన్వాడీటీచర్లు, ఆశా వర్కర్లు టీమ్ గా ఏర్పడి సమన్వయంతో ప్రజలకు రక్షణ కల్పించాలని కోరారు. ఏ అధికారైన విపత్తుల సమయంలో ఇది నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కలెక్టర్ ఆదేనుసారం టెర్మినేట్ చేస్తామని అధికారులను హెచ్చరించారు .గత సీజన్ లో జరిగిన పొరపాట్లు పునరావతం కాకుండా కొత్తగా వచ్చిన కార్యదర్శులు అధికారులు సమన్వయంతో పని చేయాలని అధికారులను ఆదేశించారు .ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ రంజిత్ కుమార్ ఎంఈఓ నివేదిత, ఏపిఎం బీరవల్లి రాంబాబు ,ఏసీడీపీఓ రత్తమ్మ ,వైద్యాధికారులు నవ్య కాంత్, విద్యుత్ ఏఈ వెంకట్,గ్రామపంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి సూపర్వైజర్లు,అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## కనుమరుగు అవుతున్న కరుకొండ గుట్ట,
# అనుమతులు లేకుండా విచ్చల విడిగా తొలకాలు

### పట్టించుకోని మైనింగ్ , రెవిన్యూ ,అధికారులు..- ఆదివాసీ హక్కుల పోరాట సమితి ( తుడుందెబ్బ ) జిల్లా అధ్యక్షులు సనప కోటేశ్వర రావు



కొత్తగూడెం ఆర్ సి జూన్ 5 (తెలంగాణ పత్రిక ):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండల కేంద్రంలోని. సనప కోటేశ్వరావు మాట్లాడుతూ. కారుకొండా గుట్ట అక్రమ మైనింగ్ మాఫియా రాత్రి పగలు తేడా లేకుండా విచ్చల విడిగా జేసిబి తో తవ్వకాలు జరిపి ట్రాక్టర్ ల ద్వారా చుట్టూ పక్కల ప్రాంతాలకు అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారనీ, ఐన అధికారులు మాత్రం మాకెందుకు అన్నట్లు వ్యవహరిస్తున్నారు.ఏజెన్సీ ప్రాంతాల్లో 1/70 చట్టం ,పీసా చట్టాలను అమలు లో ఉన్న ,స్థానికేతర గిరిజనేతరులు ఏజెన్సీ ప్రాంతం లోకి వచ్చి గుట్ట రాయిని తీసి ,మట్టిని జెసిబి ద్వారా తోవ్వి తీసుక పోతున్న చర్యలు తీసుకునే అధికారులు కరువయ్యారనీ, ఇప్పటి కైన అధికారులు స్పందించి గుట్టను తొడేస్తున్న మాఫియాను నిలుపుదల చేయాలి అన్నారు.

## పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా, మొక్కను నాటిన గ్రంథాలయ నూతన కార్యదర్శి. కే. కరుణ కుమారి

కొత్తగూడెం ఆర్ సి జూన్ 5 (తెలంగాణ పత్రిక ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. చుంచుపల్లి మండల కేంద్రంలోని. జిల్లా గ్రంథాలయ ఆవరణలో జిల్లా గ్రంథాలయ నూతనకార్యదర్శి కే కరుణ కుమారి గురువారం మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రంథాలయ కార్యదర్శిగా పదవీ బాధ్యతలు చేపట్టిన మొదటి రోజే గ్రంథాలయావరణలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కని నాటడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని చెప్పారు. అడవులు అంతరించిపోయి వాతావరణ సమతుల్యతలో మార్పులు చోటు చేసుకుంటున్నాయని విరివిగా మొక్కలను నాటడం ద్వారా రాబోయే తరాలకు మేలు జరుగుతుందని చెప్పారు. బాధ్యతగా ప్రతి ఒక్కరూ తలా ఒక మొక్కను నాటాలని సూచించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆమెకు సిబ్బంది మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ ఇంచార్జి ఎం. నవీన్ కుమార్, గ్రంథ పాలకురాలు జి. మణిమృదుల, రీటైడ్ ఉద్యోగి కోటేశ్వర రావు విద్యార్థిని విద్యార్థులు మరియు పాఠకులు పాల్గన్నారు.



## ప్రైవేటు సెక్యూరిటీ ఫోర్స్ నియమాకాలో. రామవరం రుద్రపురం ప్రాంత వాసులను పరిగణలోకి తీసుకోవాలి

### - బీజేపీ కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు, శీలం విద్యాసాగర్ డిమాండ్.

కొత్తగూడెం ఆర్ సి జూన్ 5 (తెలంగాణ పత్రిక ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని. సింగరేణి హెడ్ కోటర్స్ నందు. బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ.ఏ 1 ప్రైవేట్ సెక్యూరిటీ ఫోర్స్ నియామకాలను రామవరం, రుద్రంపూర్ ప్రాంత వాసులను కూడా పరిగణలోనికి తీసుకోవాలిసింగరేణి లో జరుగుతున్న ప్రైవేటు సెక్యూరిటీ నియామకాల పై సెక్యూరిటీ జిఎం సత్యనారాయణ ను కలిసిన కొత్తగూడెం పట్టణ అధ్యక్షుడు శీలం విద్యాసాగర్ ఈ సందర్భంగా విద్యాసాగర్ మాట్లాడుతూ కొన్ని దశాబ్దాలుగా రామవరం, రుద్రంపూర్ ప్రాంతంలో నివసిస్తున్న ప్రాంతవాసులకు కూడా అవకాశం కల్పించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ విషయాన్ని సింగరేణి సిఎన్ఎండి మరియు నేషనల్ ఎస్టీ కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్ కూడా తెలియ చేయడం జరిగింది అని అన్నారు సింగరేణి భూమి



పుత్రులుగా ఐదు కిలోమీటర్ల పరిధిలో ఉన్న అందరికీ అవకాశం కల్పించాలని అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి గుంపుల మహేష్,కృష్ణారెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షుడు ఎనుమూరి శివ కృష్ణ, పట్టణ ఉపాధ్యక్షుడు రాంబాబు నాయక్ మరియు రాజు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో రైతు మృతి



సదాశివపేట,జూన్ 5, ( తెలంగాణ పత్రిక )విద్యుత్ షాక్ తో పటోళ్ల రాజిరెడ్డి %o/శీ% భీమ్ రెడ్డి 40 సంవత్సరాలు గల వ్యక్తి గురువారం నాడు తన వ్యవసాయ పొలానికి ఉదయం ఏడు గంటల 30 నిమిషాలకు ఆరూర్ గ్రామ శివారులో గల 214 సర్వేనెంబర్ పొలంలో బోరు మోటర్ స్టార్ట్ చేయడానికి వెళుతుండగా అదే పొలంలో ఉన్న ట్రాన్స్ఫార్మర్ పక్కన గల పోల్కు సపోర్టు వైర్ తనకు తగిలి కరెంట్ షాక్ తగలడంతో అక్కడ ఉన్న మహేందర్ రెడ్డి అనే వ్యక్తి చూసి రాజు రెడ్డి కుమారుడైన హరి ప్రసాద్ రెడ్డికి చెప్పగా తన కుటుంబ సభ్యులతో కలిసి కారులో చికిత్స నిమిత్తం సదాశివపేట ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడ ఉన్న డాక్టర్లు పరి శీలించి చనిపోయాడని తెలిపా రు. ఈ విషయంపై



చనిపోయిన వ్యక్తి కుమారుడైన పట్లోళ్ల శివప్రసాద్ రెడ్డి రాజిరెడ్డి పోలీస్ స్టేషన్ కి వెళ్లి కరెంటు తీగల విషయంలో ఇంతకుముందు కరెంటు అధికారులకు ఎన్నోసార్లు విన్నవించిన వారు పట్టించుకోలేదని, మా నాన్న యొక్క మరణం కరెంట్ అధికారుల నిర్లక్ష్యం వల్లే సంభవించిందని, కావున ఇట్టి విషయంపై పోలీసు అధికారులు సత్వరమే తప్పు చేసిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## కొత్తగూడెం కార్పొరేషన్ కమిషనర్ కి వినతి పత్రాన్ని అందజేసిన కోమటిపల్లి,లక్ష్మీదేవి పల్లి,నిమ్మలగూడెం గ్రామపంచాయతీ ప్రజలు



కొత్తగూడెం ఆర్ సి జూన్ 5 (తెలంగాణ పత్రిక ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల కేంద్రంలోని. కోమటిపల్లి, నిమ్మలగూడెం గ్రామపంచాయతీలను సుజాతనగర్ లోని 39వ కలపడం వలన మా దళిత, గిరిజనులకు తీరని అన్యాయం జరుగుతుంది, కావున కోమటిపల్లి లక్ష్మీదేవి పల్లి నిమ్మలగూడ మూడు గ్రామపంచాయతీలను కొత్తగూడెం కార్పొరేషన్ లో కలిపి నూతన వార్డు ఏర్పాటు చేయుట వలన మా పక్క గ్రామపంచాయతీలకు సత్సంబంధాలు కలిగి ఉండడం వలన మాకు అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుంది లక్ష్మీదేవి పల్లి (776), నిమ్మలగూడెం (525 ), కోమటిపల్లి (618 ) గ్రామాలు పూర్తిగా ఎస్సీ ఎస్టీ, జనాభాతో కూడిన గ్రామాలు కావున దీనిలో సుజాతనగర్ ప్రాంతాన్ని కలపడం వల్ల గిరిజన తండాలో అభివృద్ధి చెందే అవకాశం కోల్పోతాము. కావున మా ప్రాంతంలో ప్రజా అభిప్రాయ సేకరణ నిర్వహించి, విభజన చేయగలరని కోరడం జరిగింది.కోమటిపల్లి తాజా మాజీ ఎంపీటీసీ మూడ్ గణేష్ మాజీ. ఎంపీటీసీ తుంపురు రాములు,భూక్య భీమా ,కూన్సొత్ భగత్ సింగ్ ,భూక్య శ్రీను , భూక్య రాజేష్ ,మూడ్ ప్రశాంత్ , లావుడ్యా జబ్బర్ , భూక్య రవి , భూక్య నగేష్ డైరెక్టర్ బండి అమృత రావు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## రష్యాపై ఉక్రెయిన్ భారీ దాడి - పర్యవసానాలు

నాటో కూటమి దేశాలు సృష్టించిన ఉక్రెయిన్ సంక్షోభం అక్షరాలా పదకొండు వందల తొంభై ఆరవ రోజులో ప్రవేశించింది. ఎప్పుడు, ఎలా ముగుస్తుందో తెలియదు. ఆదివారం నాడు రష్యా గడ్డ మీద ఆపరేషన్ స్పైడర్ వెబ్ (సాలె గూడు) పేరుతో ఉక్రెయిన్ జరిపిన డ్రోన్ల దాడిలో భారీ మొత్తంలో నష్టం చేకూర్చినట్లు జెలెన్స్కీ ప్రకటించాడు. దాన్ని ఉగ్రవాద చర్యగా వర్ణించిన రష్యా ప్రతిగా వెంటనే పెద్ద ఎత్తున దాడి చేసింది. ఉక్రెయిన్ చర్య మీద మంగళవారం నాడు ఇది రాసిన సమయానికి అటు డోనాల్డ్ ట్రంప్ వైపు నుంచి ఇటు వ్లదిమిర్ పుతిన్ నుంచి ఎలాంటి స్పందన వెలువడలేదు. దాడి గురించి ఉక్రెయిన్ తమకు ఎలాంటి ముందస్తు సమాచారమూ ఇవ్వలేదనే ఒక్క మాట మాత్రమే అమెరికా అధ్యక్ష భవనం నుంచి వెలువడింది. సోమవారం నాడు టర్కీ నగరమైన ఇస్తాంబుల్‌లో రెండు దేశాల మధ్య యుద్ధ ఖైదీలు, మరణించిన వారి మృతదేహాల మార్పిడికి సంబంధించిన అవగాహన కుదిరింది. మూడు రోజుల పాటు కాల్పుల విరమణ చేస్తామని రష్యా ప్రతిపాదిస్తే బేషరతుగా అంగీకరించాలని ఉక్రెయిన్ చేసిన ప్రతిపాదనను పుతిన్ దూతలు తిరస్కరించారు. పరిస్థితి నివురుగప్పిన నిప్పులా ఉంది. యుద్ధం అన్న తరువాత రెండు వైపులా నష్టం ఉంటుంది. మూడున్నరేళ్ల రష్యా మిలిటరీ చర్యలో ఉక్రెయిన్ ఇప్పటి వరకు కోల్పోయిన ప్రాంతం, ఇతర వాటితో పోల్చితే ఆదివారం నాటి రష్యా నష్టం పెద్దదేమీ కాదు. ఉక్రెయిన్ దాడిని అవకాశంగా తీసుకొని పశ్చిమ దేశాల పండితులు రష్యన్ సామర్థ్యం గురించి కథనాలు వండి వారుస్తున్నారు, ప్రచార దాడికి పూనుకున్నారు. వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న సైబీరియాతో సహా రష్యా భూభాగంలోకి ఉక్రెయిన్ డ్రోన్లను ఎలా పంపింది? ఏక కాలంలో ఐదు వైమానిక స్థావరాల మీద ఎలా దాడి చేసింది? అన్నది ఇంకా బహిర్గతం కావాల్సి ఉంది. ఈ పథకాన్ని రచించేందుకు తమకు పద్దెనిమిది నెలలు పట్టిందని జెలెన్స్కీ చెప్పుకున్నప్పటికీ పశ్చిమ దేశాలన్నింటి ఉమ్మడి హస్తం దీనివెనుక లేకుండా ఉక్రెయిన్‌కు అంత శక్తి లేదు. అంతర్గతంగా రష్యాలో కొందరు చేతులు కలిపిన కారణంగానే డ్రోన్ల రవాణా జరిగిందన్నది ప్రాథమిక సమాచారం. రష్యా పత్రిక 'మాస్కో టైమ్స్' కథనం సారాంశం ఇలా ఉంది. ఉక్రెయిన్ నగరాల మీద బాంబులు వేసేందుకు ఉపయోగించే బాంబర్లు, రాడార్ విమానాన్ని ధ్వంసం చేసినట్లు ఉక్రెయిన్ చెప్పినదాన్ని నిర్ధారించుకోవాల్సి ఉంది. వీటిలో పది కంటే తక్కువే మిలిటరీ సర్వీసులో ఉన్నాయి. మరో రెండింటిని 2024లో ఉపరితలం నుంచి ప్రయోగించే క్షిపణులతో ఉక్రెయిన్ కూల్చివేసింది. మూడున్నర సంవత్సరాలలో ఇది రష్యాకు మూడవ పెద్ద దెబ్బ. చెక్క పెట్టెలలో 117 డ్రోన్లను ఉంచి రష్యా ట్రక్కులలోనే రహస్యంగా తరలించామని, రిమోట్ కంట్రోలుతో చెక్క పెట్టెల మూతలను తొలగించి డ్రోన్లతో దాడి చేసినట్లు ఉక్రెయిన్ పేర్కొన్నది. వైమానిక కేంద్రాల సమీపం నుంచి వాటిని ప్రయోగించినట్లు రష్యా రక్షణ మంత్రిత్వశాఖ చెప్పింది. మూడు కేంద్రాల మీద జరిగిన దాడిని తిప్పికొట్టినట్లు పేర్కొన్నది. పర్యవసానాలు, రష్యన్ మిలిటరీ సామర్థ్యాన్ని అంచనా వేయటం ఈ దశలో కష్టం. ఇదీ 'మాస్కో టైమ్స్' మరుసటి రోజు విశ్లేషణ. ఉక్రెయిన్ దాడి మీద రష్యా ఎలా స్పందిస్తుందోనని ప్రపంచమంతా ఎదురుచూస్తున్నది. రష్యన్ మిలిటరీ వైమానిక, పెద్ద డ్రోన్ల దాడిని ఎలా ఎదుర్కోవాలా అన్నదాని మీదే భద్రత గురించి దృష్టి సారించింది తప్ప భూమి మీద నుంచి డ్రోన్లను ప్రయోగించి దెబ్బతీసే ఎత్తుగడల గురించి కేంద్రీకరించలేదన్నది ప్రాథమికంగా కనిపిస్తున్నది. తక్కువ ఎత్తులో సమీపం నుంచి దాడి చేసే చిన్న డ్రోన్ల గురించి దృష్టి సారించలేదు. ఇది ఒక్క రష్యాకే కాదు యావత్ ప్రపంచానికి ఒక మిలిటరీ గుణపాఠం. మాస్కోలోని ప్రధాన గూఢచార కార్యాలయం సమీపం నుంచే స్పైడర్ వెబ్ కమాండ్ సెంటర్‌ను ఏర్పాటు చేసి రిమోట్ కంట్రోల్‌తో పని చేయించారని చెబుతున్నారు, నిర్ధారించుకోవాల్సి ఉంది. ఈ దాడి తరువాత పుతిన్‌పై ట్రంప్ పట్టు పెరుగుతుందని కొందరు భావిస్తున్నారు. ఇప్పటి వరకు రష్యాకు అనుకూలంగా పరిస్థితి ఉందని వేసిన అంచనాలను సవరించుకోవాలని సూచిస్తున్నారు. అందువలన రష్యా డిమాండ్ చేస్తున్న షరతులతో ఒప్పందానికి అంగీకరించే అవకాశం ఉండదని సూత్రీకరిస్తున్నారు. ఇంతకు ముందే ఆ షరతులకు ట్రంప్ అంగీకరించలేదని, ఇప్పుడు మరింతగా వైఖరి గట్టిపడుతుందని అంటున్నారు. దాడికి ముందే గత కొద్ది రోజులుగా రష్యా మీద మరింత కఠిన వైఖరి తీసుకోవాలని, ఆంక్షల తీవ్రతను పెంచాలనే ఒత్తిడి ట్రంప్ మీద వస్తున్నది, ఐరోపా దేశాలు బహిరంగంగానే చెప్పాయి. పుతిన్ స్వయంగా కాల్పుల విరమణకు అంగీకరించకపోతే కొత్త ఆంక్షలను అమలు జరుపుతామనే సందేశాన్ని పంపగలడని విశ్లేషకులు చెబుతున్నారు. నాటో ప్రధాన కార్యాలయంలో అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్‌సేత్ ఫిబ్రవరిలో మాట్లాడుతూ 2014కు ముందు కలిగి ఉన్న ప్రాంతాలన్నీ తిరిగి వస్తాయని ఉక్రెయిన్ భావించటం వాస్తవ విరుద్ధమన్నాడు. ఇప్పుడు ధ్వంసం చేశామని చెబుతున్న ఫైటర్‌లు రష్యా దగ్గర ఉన్నవాటిలో ఒక చిన్న భాగమే. రష్యా మిలిటరీ బలగంతో పోల్చితే ఉక్రెయిన్ ఏ మాత్రం పోల్చటానికి లేదు. అయినప్పటికీ మూడున్నర సంవత్సరాలుగా అది నిలిచి ఎదిరిస్తున్నది. కొందరు చెబుతున్నదాని ప్రకారం ఉక్రెయిన్ తన సమాచారం మొత్తాన్ని మైక్రోసాఫ్ట్‌కు తరలించింది. దాని క్లౌడ్ సేవలను ఉపయోగించుకుంది. పలు పశ్చిమ దేశాలు సమన్వయం చేసుకొని రష్యా మీద సైబర్ దాడులు జరిపాయి. ఎలన్ మస్క్ స్పేస్ ఎక్స్ కంపెనీ స్టార్ లింక్‌ను అందచేసింది. ఇది ఉక్రెయిన్ సమాచార వ్యవస్థలను పటిష్టం కావించింది. ఒక్క మాటలో చెప్పాలంటే అమెరికాతో సహా నాటో దేశాలన్నీ తమ సర్వ శక్తులను ఉక్రెయిన్ మీద వడ్డి అనేక విధాలుగా సాయపడ్డాయి. వాటిలో ఆధునిక డ్రోన్ల ఉత్పత్తి ఒకటి. ఇది రష్యా కంటే ఆధునికమైన వాటిని ముందుగానే రూపొందించేందుకు తోడ్పడింది. గూఢచార సమాచారం, ఆధునిక ఆయుధాల అందచేత గురించి చెప్పనవసరం లేదు. ఒక చిన్న దేశం రష్యాను ఓడించిందనే ప్రచార దాడికి దాన్ని ఒక సాధనం చేసుకోవాలని చూశాయి. మరోవైపున ఆర్థికంగా ఆంక్షలతో ఎలా దెబ్బ తీశాయో చెప్పనవసరం లేదు. ఇంత చేసినప్పటికీ వాటన్నింటినీ రష్యా అధిగమిస్తూ ఇప్పటి వరకు ఐదో వంతు ఉక్రెయిన్ భూభాగాన్ని తన ఆధీనంలోకి తెచ్చుకోగలిగింది. అనేక మౌలిక వ్యవస్థలను ధ్వంసం చేయగలిగింది. నాటో దేశాలు ఉక్రెయిన్‌ను నిలిపేందుకు ఎంత చేసినా అవి సఫలం కాలేకపోతున్నాయి. ఆయుధాలు ఇచ్చినా వాటిని వినియోగించే నైపుణ్యం ఉక్రెయిన్ మిలిటరీకి లేదని తేలింది. అంతే కాదు అవసరమైన సంఖ్యలో సైనికుల సంఖ్య కూడా లేదు. రష్యాలో ఉన్న రక్షణ ఉత్పత్తుల మౌలిక వ్యవస్థ ఎంతో ముఖ్యమైనది. రోజురోజుకూ రష్యాకు అనుకూలంగా పరిస్థితులు మారటంలో అది కూడా ముఖ్యపాత్ర పోషిస్తున్నది. అయితే తెల్లవారేసరికి రష్యా పైచేయి సాధిస్తుందని అర్థం కాదు. పోరు దీర్ఘకాలం సాగినందున ఉక్రెయిన్‌కు లభించిన సాయాలన్నీ తాత్కాలికం తప్ప ముఖ్యంగా ఆయుధాలు శాశ్వతం కాదు. ముందే చెప్పుకున్నట్లు అనేక ప్రాంతాలు రష్యా స్వాధీనంలోకి వచ్చాయి. ఇది రష్యాకు అనుకూలతలను పెంచింది. మిలిటరీ జవాన్ల సంఖ్యలో రష్యాదే ఆధిపత్యం. అందువల్లనే దాని ఆధీనంలోకి వచ్చిన ప్రాంతాల మీద పట్టు నిలుపుకుంటోంది. ఉక్రెయిన్‌కు తగినన్ని బలగాలు లేని కారణంగా రష్యాలో ఆక్రమించుకున్న కురుస్క్ ప్రాంతాన్ని అది నిలుపుకోలేకపోయింది.

# ప్రకృతి జీవజాతికి అందించిన గొప్ప వరం "చెట్టు"

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 05 జూన్ ( తెలంగాణ పత్రిక): జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నిరంతరం ప్రకృతి పరిరక్షణ కోసం తపిస్తున్న పర్యావరణ రక్షకులకు అంకితం ఈ పాట
తూముల శ్రీనివాస్ అభ్యుదయ కవి 939702 5027



చెట్టే మనిషికి ఆధారం ఆచెట్టేమనిషికిఆరోగ్యం
సకల జీవులకు ప్రాణవాయువును అందించేది
చెప్పేరా ఆరోగ్యానికి ఔషధాలను అందించేది
చెట్టేరా
//చెట్టే//
గడ్డి పోరకలోనూ ఔషధ గుణాలుఉన్నాయిచూ
డరా...........
ఆవు మేసి వస్తే పిండిన పాలను తాగి
చూడరా.......
ఆవు మూత్రము ఆరోగ్యానికి సంజీవిని రా
సోదరా.......
ఆవుపేడతోకలావునల్లిన ఆరోగ్యం కథ
చెల్లెలా......
// చెట్టే//
రామరావణయుద్ధమందున మూర్చనొందిన లక్ష్మణుడు,.
సంజీవి చెట్టుతో ప్రాణాలను రక్షించే కదా హనుమంతుడు...
మొక్కకున్నగొప్పతనాన్నిశ్రీరాముడిగుర్తించకథ.....
ఋషులు సైతం మొక్కలపై ఆధారపడి జీవించెను కదా...
//చెట్టే//
నువ్వు తినే తిండి నిత్యం చెట్టే నీకు ఇచ్చును రా.......
నువ్వు కట్టే బట్ట నిత్యం చెట్టే నీకు ఇచ్చును రా..
తలకు రాసే సమరు కూడా చెట్టునుండే వచ్చును రా.... తలనరుద్దే
షాంపో కూడా కుంకిడి చెట్టే ఇచ్చును రా......
//చెట్టే//
ఉత్తరేణి చెట్టు పంటి దిగువును నీకు అందిస్తుంది.... కొండపిండి మొక్క కిడ్నీల రాళ్ళను సైతం కరిగిస్తుంది..... కరివేపాకు మునగ ఆకు కంటి వెలుగులను ప్రసరిస్తుంది..... తిప్పతీగ రణపాలకు షుగర్ జబ్బును తరిమేస్తుంది......
//చెట్టే //
చింత చెట్టు చిగురు పుల్లటి చింత పండును చూడరా..... నోరూరించే తీపి వగరుల అడవి ఉసిరిని చూడరా.... నిమ్మకాయ అమ్మలాగా అలసట నెంతో తీర్చును రా..... మామిడి జామా మధుర ఫలాలు ప్రపంచమే మరిపించును రా...
//చెట్టే//
ఆంధ్రమాత గోంగూరలో ఐరన్ శాతం
ఎంతో ఉండును రా....... నువ్వులు
బెల్లం కొబ్బెర ఉండలు తింటే రక్తము
పెరుగును రా.... కోతిమీర మెంతికూర
పుదీనా ఆకుల పుణ్యఫలం రా....
//చెట్టే//
తల్లి లాంటి ఉల్లి ఎల్లి గడ్డలు ఎంతో
ఘనము రా.......
రక్తపోటుకు గుండె రక్షణకు కవచమైనది
చూడరా.....
టమాట క్యాబేజి క్యాలిఫ్లవరు చర్మ
సౌందర్యం పెంచును రా......
క్యారేటు బీట్రూటు
కీరదోసల మేలును నీవుమరవకురా.....
//చెట్టే//
అడవి బిడ్డలఆత్మరక్షణ అడవితల్లినిచూడరా... ఇప్పపువ్వు తునికి పాల పరికి పండ్లను చూడరా..... తానికరక్కాయ ఉసిరి పండ్ల త్రిపుర చూర్ణము చూడరాఆరోగ్యానికిఔషధాలను అందించేది అడవి తల్లి రా.....
//చెట్టే//
జీవజాతిలో అన్ని జీవాలు వాటి ధర్మాన్ని పాటిస్తున్నవి...... మనిషి ధర్మము మరిచినాడు రా వింతజంతువు బై విహరిస్తున్నడు.... ప్రకృతి
వికృతి చేస్తూ మనిషి
సుఖాలఊబిలో కూరుకుపోయి.... అడవితల్లికిఆపద
తెస్తూ..... ప్రాణవాయువులు హరింప చేస్తూ....
//చెట్టే//
జ్ఞానమున్న మనిషి విజ్ఞానం ఎంతో పెరిగి....
ఎక్కిన చెట్టును నరికె అజ్ఞానం విడనాడాలి... పర్యావరణపరిరక్షణమే
తమలక్ష్యంగాభావించాలి....
మనిషి మనుగడకు ఎంతో ముఖ్యం జీవకోటికీ జీవాధారం
//చెట్టే//

# ముఖ్యమంత్రి గారూ...జెర నా వైపు చూడండి...

**- చదువుల సంగతి సరే - విద్యార్థుల ప్రాణాలకు రక్షణ లేదు- ఏండ్లుగా మొర పెడుతున్నా పట్టించుకునే నాథుడేడి?- ఇదీ శిథిలావస్థలో ఉన్న ఆలేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవేదన**




అయ్యా ! ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు... ఈరోజు మీరు ఆలేరు ప్రాంతానికి దగ్గరగా వస్తున్నారని తెలిసింది.జెర ఇటు వైపు ఒక అడుగు వేస్తే నేను మిమ్మల్ని కలుద్దామని ఆశ పడుతున్నాను.కానీ మీరు అటు నా వైపు రారని స్థానిక నాయకుల మాటలను బట్టి తెలుస్తుంది.అయినా నా మొర ఆలకిస్తారనే అనుకుంటున్నాను. సరిగ్గా 1983లో అప్పటి ముఖ్యమంత్రి, మీ గురువు అయిన నందమూరి తారక రామారావు గారు నన్ను ఏర్పాటు చేశారు.ఆనాటి నుంచి నేటి వరకు ఎందరో విద్యార్థులకు అన్ని రకాల గ్రూపులకు సంబంధించిన కోర్సులతో పాటు ఒకేషనల్ కోర్సులు కూడా అందించి, వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది సమాజానికి అందించాను. అయినా ఇంకా పిల్లలకు సేవ చేయాలనే ఆరాటం,తపన నాలో తగ్గలేదు. నాతో పాటు జీవన ప్రయాణం చేసే గురువులకు ఇదే తపన. కానీ ఇప్పుడు ఆ తపన ఆగిపోతుందేమో అని బాధగా ఉంది.ఎందుకంటే నాలుగు పదుల వయసు కాగానే నన్ను పట్టించుకోవడం మానేశారు. ప్రైవేటు సంస్థలపై ఉన్న అభిమానం నాపై చూపలేదు గత నాయకులు. నిర్వహణ లోపం వలన గోడలు బీటలు వాడుతున్నాయి.ఇనుప కిటికీలు తుప్పుపట్టి రాలిపోతున్నాయి. సైన్సు ల్యాబు చెత్త కుప్పలా మారిపోయింది. శౌచాలయాల పరిస్థితి చెప్పనక్కరలేదు.ఏ వర్షానికి ఏ గోడ కూలి నా పిల్లల ప్రాణాలు హరిస్తుందోనని భయం గుప్పిట్లో జీవచ్ఛవంలా బ్రతుకుతున్నాను.నా జీవితం ఇంతటితో అయిపోయిందట. నేను సేవచేసే అవకాశం లేదట. కానీ ఈ తప్పు ఎవరిది.? విద్యా వ్యవస్థను గాలికొదిలేసిన నాయకులదా? కొన ఊపిరితో సాయం కోసం ఎదురు చూస్తున్న నాదా? నాకు ఇంకా బ్రతకాలని ఉంది.నలుగురిని బతికించాలని ఉంది.నలుగురికి సేవ చేయాలని ఉంది. ఈ సమాజానికి నావంతుగా నిపుణులను తయారు చేసి ఇవ్వాలని ఉంది.కానీ ఇప్పుడు నా జీవితం నా చేతిలో లేదు. ప్రకృతి ఒడిలో నేను సమిధలా మారబోతున్నాను. గట్టిగా నాలుగు వర్షాలు పడితే నా జీవితం ఖతం. నాకేమైనా భరించగలను కానీ నా పిల్లలకు ఏమైనా జరిగితే నేను తట్టుకోలేను. తెలంగాణా రాష్ట ముఖ్యమంత్రి హోదాలో నేనున్న ఊరికి మీరు వస్తున్నారని తెలిసి ఎంతో ఆశతో అడుగుతున్నాను.గత నాయకులు చేసిన తప్పు మీరు చేయరని నేను బలంగా నమ్ముతున్నాను. దయతో తమరు నా మొరను ఆలకించి,మీ మిత్రుడు,ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య గారి ద్వారా నాకు పునరుజ్జీవం కల్పిస్తారని,వేలమంది విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తారని గంపెడాశతో ఎదురు చూస్తున్నాను.

**ఇట్లు -ఆలేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల,**
**యాదాద్రి భువనగిరి జిల్లా.**

# ముత్యాలమ్మ తల్లి గుడి ప్రతిష్ట, బొడ్రాయి ప్రతిష్ట పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మట్టా దంపతులు

సత్తుపల్లి, జూన్ 05 (తెలంగాణ పత్రిక)సత్తుపల్లి మండలం, కాకర్లపల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన ముత్యాలమ్మ తల్లి గుడి ప్రతిష్ట, బొడ్రాయి ప్రతిష్ట పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, ప్రజా శ్రామికుడు, భావితరాల ఆశాదీపం, అభివృద్ధి ప్రదాత, పేదోళ్ల పక్షపాతి, జననేత, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టైగర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ గ్రామస్తులతో కలిసి పాల్గొన్నారు. కిష్టారం గ్రామంలో సింగరేణి బ్లాస్టింగ్ వల్ల ఇల్లు పూర్తి గా పగిలిపోయిన బాధితులకు ఆనాడు ఎమ్మెల్యే రాగమయి దయానంద్ ఇచ్చిన మాట ప్రకారం సింగరేణి, కాంగ్రెస్ ప్రభుత్వం సహకారం తో కిష్టారం లో నూతన ఇంటిని నిర్మించగా సింగరేణి హౌస్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు .ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన, బొమ్మ పూజ కార్యక్రమం లో సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ దంపతులు పాల్గొన్నారు. పది సంవత్సరాలు నిరీక్షణ తర్వాత ఇచ్చిన మాట ప్రకారం పేదింటి కల నెరవేర్చటానికి పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర మంత్రి బట్టికి, పొంగులేటి కి, తుమ్మలకి సత్తుపల్లి నియోజకవర్గ ప్రజల తరపున ఎమ్మెల్యే మట్టా దంపతులు ప్రత్యేకమైన ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం





లో సింగరేణి జిఎమ్, పీవో, అధికారులు,సత్తుపల్లి పట్టణ, సత్తుపల్లి మండలం, కాకర్లపల్లి, కిష్టారం గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ లబ్ధిదారులు, ప్రజలు పాల్గొన్నారు.

# పొచ్చెర జలపాతంలో దూకి వ్యక్తి ఆత్మహత్య





బోథ్, జూన్ 5, తెలంగాణ పత్రిక:బోథ్ మండలంలోని పొచ్చెర జలపాతంలో దూకి గురువారం ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. తేజపూర్ గ్రామానికి చెందిన నర్సరెడ్డి జలపాతం వద్ద ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇది గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు గజఈతగాళ్ల సాయంతో మృతదేహాన్ని బయటకు తీశారు. తగు చర్యలు తీసుకోవాలి :- పొచ్చర జలపాతంలో ఇప్పటి వరుకు ఇలాంటి సంఘటనలు కోకొల్లలు, ఎప్పటికైనా ఫారెస్ట్ అధికారులు జలాపాతం దగ్గర గల ప్రమాదకర ప్రాంతాలలో కంచెను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# బొంతుపల్లి బొడ్రాయి ఉత్సవాలకు ఉదయ్ రెడ్డి 20 వేల ఆర్థిక విరాళం





వీణవంక ప్రతినిధి, జూన్ 5( తెలంగాణ పత్రిక):వీణవంక మండలం బొంతుపల్లి గ్రామంలో భూలక్ష్మి, మహాలక్ష్మి, బొడ్రాయి, పోచమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా ఈ ఉత్సవాలకు వీణవంక ముద్దుబిడ్డ, యుఫ్ టీవీ సీఈవో పాడి ఉదయ నందన్ రెడ్డి విరాళంగా రూ 20,000 ఇరువై వేల రూపాయలను బొంతుపల్లి గ్రామప్రజల గురువారం మహత్తరమైన ఉత్సవానికి తన అనుచరులచే అందజేశారు. బొంతుపల్లి గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధులు పాడి ఉదయ్ నందన్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోవీణవంక మాజీ జడ్పిటిసి దసారపు ప్రభాకర్,మహంకాళి రాజ్ కుమార్, మాజీ సర్పంచ్ చదువు మహేందర్ రెడ్డి, జున్నుతుల జనార్దన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ జితేందర్ రెడ్డి, రత్నాకర్ రెడ్డి,నరహరి మల్లారెడ్డి, నల్లగోని రమేష్ గౌడ్, మర్రి శ్రీనివాస్, బావు సంపత్, వెన్నంపల్లి నారాయణ, అమృత ప్రభాకర్,సమిండ్ల చిట్టి, దసారపు లోకేష్, వంశీకృష్ణ, తాళ్లపెల్లి కుమారస్వామి, మహంకాళి రాజు, బొంతు పల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచం పర్యావరణ పై అవగాహనా దినోత్సవ కార్యక్రమం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 05:ప్రపంచం పర్యావరణ పై అవగాహనా దినోత్సవకార్యక్రమలలో భాగంగా దక్షిణ మధ్య రైల్వే హైదరాబాద్ డివిజన్ లో ని నిజామాబాదు రైల్వే స్టేషన్ లో ప్రపంచ పర్యావరణ దినోత్సవా లలో భాగంగా నేడు చివరిరోజు కార్యక్రమం హెల్త్ ఇన్స్పెక్టర్ ప్రేమ సాగర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగం గా డివిజనల్ వైద్యాధికారి దీప ఆధ్వర్యంలో పర్యావరణపరిరక్షణ కై పాటుపడుతామని దక్షిణ మధ్య రైల్వే లో వివిధ శాఖధికారులు ప్రతిజ్ఞ చేశారు అనంతరం ప్రయాణికుల అవగా హన నిమిత్తం సెల్ఫీ పాయింట్, ర్యాలీ, సంతకా లాసేకరణ, కర పత్రాల ద్వారా, పలువిధములైన అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ ఇన్స్పెక్టర్ శ్రీ ప్రేమ సాగర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కై నిజామాబాదు రైల్వే కాలనీ పరిధిలో నేడు 50 పండ్లమొక్కలు, 20 పూలమొక్కలు పాతి పెట్టాము అని తెలియచేశారు. గత నెల 22 వతేదీ నుండి నేటి వరుకు ఈ కార్యక్రమం లో పాల్గొని సహకారమందించిన పాత్రికేయులకు ధన్యవాదములు తెలియచేసారు. హెల్త్ ఇన్స్పెక్టర్ ప్రేమ సాగర్, కమర్షియల్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్ , సీనియర్ సెక్షన్ ఇంజనీర్ జనార్ధన్ ,రైల్వే రక్షక దళ ఉప ఇన్స్పెక్టర్ మరియు, సిబంది, రైల్వే చైల్డ్ హెల్ప్ డెస్క్ సిబంది సోని, ధర్మసింగ్, హౌస్ కీపింగ్ స్టాఫ్ , తదితరులు పాల్గొన్నారు.

# రసాభాసగా రెవెన్యూ సదస్సు

## 15 ఎకరాలు గోల్మాల్ చేసిన వారి పట్టాలను రద్దు చేయాలి : వి డి సి

సోన్ మండల ప్రతినిధి జూన్ 5 ( తెలంగాణ పత్రిక): మండలంలోని సిద్దులకుంట గ్రామంలో రెవెన్యూ సదస్సును మండల అధికారులు డిప్యూటీ తాసిల్దార్ ఎం జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. గ్రామంలోని రైతులు తమ పట్టా పాస్ పుస్తకాల్లో దొర్లిన అనేక పొరపాట్లను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు వాటిని నమోదు చేసుకున్న రెవెన్యూ అధికారులు సవరణలు చేస్తామని వినతి పత్రాలు స్వీకరించి రసీదులు కూడా ఇవ్వడం జరిగింది. భోజన విరామం అనంతరం గ్రామంలోని రైతులు ఒక్కసారిగా గ్రామపంచాయతీకి చేరుకొని వీడిసి సభ్యులు నూతుల సర్వారెడ్డి, అంకం సురేష్, బ్యాగరి భాస్కర్, కనకాపురం ముత్యంరెడ్డి, కాలుమ్మల్ల ఆధ్వర్యంలో గ్రామంలోని సర్వే నెంబరు 420 లోని 15 ఎకరాల భూమిని గ్రామానికే చెందిన కొందరు వ్యక్తులు తిరుమల సాగర్, తిరుమల పూర్ణచందర్, తిరుమల బోజవ్వ పేరుల దొంగ డి1 పట్టాలను సృష్టించుకుని చలామణి అవుతున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు గత 7-8 సంవత్సరాలుగా ఈ సమస్య గ్రామంలో తీవ్ర ఆందోళనలను సృష్టిస్తుందని వాపోయారు. స్థానిక నాయకులు బ్యాగరి సంతోష్, గాదెపెల్లి మహేందర్ రెడ్డి, మూడ మహిపాల్ ఆధ్వర్యంలో డిప్యూటీ తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించి సమస్య పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమస్య తీవ్రతను గమనించిన డిప్యూటీ తహసిల్దార్ వెంటనే సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్తానని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు శాంతించారు.




# టీబీ ముక్త్ అభియాన్ భారత్



మెట్టుపల్లి, జూన్, 05, ( తెలంగాణ పత్రిక ):టి బి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం వంద రోజుల కార్యాచరణ భాగంగా మెట్టుపల్లి అర్బన్ వైద్యాధికారి డాక్టర్ వాణి రెడ్డి ఆధ్వర్యంలో క్యాంప్ నిర్వహించనైనది, ఈ కార్యక్రమంలో జిల్లా టీబీ అధికారి డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ వాణి రెడ్డి మాట్లాడుతూ క్షయ అనుమానితులను ఇక్కడే పరీక్షించి ఎక్సరేలు కూడా నిర్వహించి ఫలితాలు వెంటనే తెలుపుతున్నాము. అని చెప్పారు. వీరిలో ఎక్కువగా అరువై సంవత్సరములు పైబడిన వృద్ధులు పొగ తాగే వారు ఆల్కహాల్ సేవించేవారు పొగాకు తినేవారు డయాబెటిస్ ఉన్నవారు. పూర్వం టీబీ మందులు వాడిన వారు మరియు వారి సన్నిహితులకు పరీక్షలు నిర్వహించి రోగనిర్ధారణ అయితే ఉచిత మందులతో పాటు పోషణ బత్యం ఇవ్వబడుతుంది అని చెప్పడం జరిగింది టీబీ నాట్ కోరుట్ల కు 15 శాంపిల్స్ పంపించనైనది వంద రోజుల కార్యాచరణ లో అన్ని వార్డులు కవర్ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ వాణి రెడ్డి . హరీష్ జిల్లా టీబీ కోఆర్డినేటర్ ,సూపర్వైజర్ జగన్నాథం గారు, ఎస్ టి ఎస్ ఆంజనేయులు, మరియు టెక్నిషన్ రంజిత్ , ఏఎన్ఎం లత,పద్మ ఆశ కార్యకర్తలు రోజా, అనిత, జ్యోతి పాల్గొన్నారు.

# తెలంగాణలో రానున్నది నిశ్శబ్ద విప్లవం

## కోరుట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మానుక ప్రవీణ్ కుమార్

మల్లాపూర్ జూన్ 5 2025 (తెలంగాణ పత్రిక) కోరుట్ల నియోజకవర్గంలోని మల్లాపూర్ పట్టణంలో తెలుగుదేశం పార్టీ క్రియాశీల సభ్యత్వ కార్డుల పంపిణీ అనంతరం ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణలో రానున్నది నిశ్శబ్ద విప్లవం అని తెలంగాణలో నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లో చెరగని ముద్ర వేసుకొని, బడుగు బలహీన వర్గాలకు మహిళలకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన ఘనత తెలుగుదేశం పార్టీది అని, అలాగే రాబోయే రోజులలో తెలుగుదేశం పార్టీ కోరుట్ల నియోజకవర్గంలో మళ్లీ జెండా ఎగరవేయడం ఖాయమని తెలిపినారు. ఈ సమావేశంలో కోరుట్ల నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు మల్లాపూర్ మండల టిడిపి అధ్యక్షులు ఎండి సాదుల్ల, మల్లాపూర్ పట్టణ అధ్యక్షులు మాధవరెడ్డి ,ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, టిడిపి నాయకులు ఎండి రఫీ యుద్దీన్ ,గంగులు, కృష్ణ ,శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## పెబ్బేరు పట్టణంలో సీఐటీయూ

# వనపర్తి జిల్లా నాలుగవ మహాసభలు

### - సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు



వనపర్తి జిల్లా ప్రతినిధి జూన్ 06 తెలంగాణ పత్రిక: సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సీఐటీయూ) వనపర్తి జిల్లా 4వ మహాసభలు జూన్ 29, 30 తేదీలలో మొట్టమొదటిసారిగా పెబ్బేరు మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సందర్భంగా మహాసభలు జయప్రదం కోసం జూన్ 6 శుక్రవారం సన్నాహక సమావేశాన్ని నిర్వహిస్తున్నామని సిఐటియు వనపర్తి జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు మాట్లాడుతూ సిఐటియు జిల్లా నాలుగవ మహాసభలు పెబ్బేరు పట్టణ కేంద్రంలో నిర్వహించాలని సీఐటీయూ వనపర్తి జిల్లా కమిటీ నిర్ణయించిందని అందులో భాగంగానే సీఐటీయూ జిల్లా మహాసభలు పెబ్బేరు మండలంలో మొట్టమొదటిసారి నిర్వహించడం జరుగుతుంది ఈ సన్నాహక సమావేశానికి సిఐటియు రాష్ట్ర కార్యదర్శి భూపాల్ ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారు కావున సీఐటీయూ అనుబంధ రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు పెబ్బేరు మండలం ఉన్న సీఐటీయూ అనుబంధ రంగాల కార్మికులు సీఐటీయూ జిల్లా మహాసభల జయప్రదం కోసం సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూనాయకులు భగవంతు అయూబ్ తదితరులు పాల్గొన్నారు.

# టిపిసిసి కార్యదర్శి దండుగుల పార్వతి యాదగిరి దంపతులు ఆధ్వర్యంలో ఘనంగా గడప పూజలు

## పార్టీలకు అతీతంగా పాల్గొన్న నాయకులు

సికింద్రాబాద్/కంటోన్మెంట్/ జూన్ 05 తెలంగాణ పత్రిక : ఓల్డ్ బోయిన్ పల్లి హస్మత్ పేట119 డివిజన్ పరిధిలో వేంచేసియున్న శ్రీ దుర్గామాత, పరమేశ్వర సమేత,శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం నిర్మాణ పనుల్లో భాగంగా అమ్మవారు ముఖ్య ద్వారం గడప పూజ ప్రారంభోత్సవ కార్యక్రమం టిపిసిసి కార్యదర్శి దండుగుల పార్వతి యాదగిరి దంపతులు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి దండుగుల యాదగిరి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా పార్టీలకు అతీతంగా మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్,కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్,వడ్డేపల్లి రాజేశ్వరరావు, మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు,119 డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్,సనత్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోట నీలిమ, మక్కల నర్సింగరావు,గోట్టుముక్కల వెంగళరావు, మాధవరం కాంతారావు,బోర్డ్ మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్,బానుక మల్లికార్జున్,ఆర్.టింకు గౌడ్,బోయిన్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనందబాబు, వి.ఆర్ హాస్పిటల్ ఎండి వై.నందకిషోర్,మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్య నారాయణ,కూకట్ పల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య,కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి,వై. సత్యమూర్తి తదితరులు నాయకులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ముఖ్య అతిథులను అందర్నీ శాలువా తో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు దండుగుల యాదగిరి ఆధ్వర్యంలో భక్తులకు అన్న దానం నిర్వహించారు.ఆదేవిధంగా ఆలయ ప్రాంగణంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు,టిపిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం, కూకట్ పల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య జన్మదినోత్సవం వేడుకలు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మధ్య కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా టిపిసిసి కార్యదర్శి, ఆలయ చైర్మన్ దండుగుల యాదగిరి మాట్లాడుతూ ఈ ఆలయ అభివృద్ధికి తమకు తోచిన విధంగా దాతలు సహక రించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలోఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్ ప్రెసిడెంట్ మల్లికార్జున యాదవ్,మార్కెట్ కమిటీ సభ్యులు రాజేందర్,అస్లాం,కెపి హెచ్ బి వర్కింగ్ ప్రెసిడెంట్ అరవింద్,ప్రవీణ్,రవీందర్ రెడ్డి, దండుగులఅమూల్య, షహన్నా కనకరాజు, సందీప్,అశోక్, కిరణ్ గౌడ్,విజయలక్ష్మి, రమాదేవి ప్రగతి,రేష్మ ,ప్రకాష్,అర్జున్, ముస్తఫా,సంతోష్ తదితరులు పాల్గొన్నారు..



## వివాహ మహోత్సవంలో పాల్గొన్న లక్ష్మీదేవిపల్లి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, కొట్టి వెంకటేశ్వర్లు.



కొత్తగూడెం ఆర్ సి జూన్ 5 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండల కేంద్రంలోని రుద్రంపూర్ ఏరియా గౌతమ్ పూర్ కమ్యూనిటీ హాల్లో, లక్ష్మీదేవి పల్లి మాజీ మండల కో అప్షన్ సభ్యులు జక్కుల సుందర్రావు బామ్మర్ది పాత నరసయ్య అండ్ రాజేశ్వరి దంపతుల కుమారుడు పాత మనోహర్ అండ్ సాయి శృతి వివాహ వేడుకలో పాల్గొని నూతన వధువులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన. లక్ష్మీదేవి పెల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు. ఆత్మ కమిటీ డైరెక్టర్ శేషాద్రి వినోద్. లక్ష్మీదేవి పల్లి. ఎస్సీ సెల్ అధ్యక్షుడు తుంపూరి ప్రసాద్, గోనే సురేష్, ప్రేమ్ కుమార్, పాత మధు, మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పలు శాఖల అధికారులతో సమీక్షించిన తహసిల్దార్



తల్లాడ, (తెలంగాణ పత్రిక) జూన్ -5:తల్లాడ పట్టణ కేంద్రంలో కేంద్రంలో రైతు వేదిక క్లస్టర్ నందు విపత్తు నిర్వహణ కార్యక్రమం. నిర్వహించిన తల్లాడ తాసిల్దార్ .హాజరైన వివిధ శాఖల అధికారులు .ఇందులో భాగంగా ఎమర్జెన్సీ సర్వీస్ అయిన విద్యుత్ .ఇరిగేషన్. పంచాయతీరాజ్. అగ్రికల్చర్. ఆశ వర్కర్లు, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు దీనిలో భాగంగా మండల రెవెన్యూ ఆఫీసర్ మాట్లాడుతూ ఏ శాఖ అధికారులు ప్రజలకు విపత్తు సమయంలో ఎలా సేవలందించాలి అనే విషయం వివరించడం జరిగింది.. వాతావరణం లో జరిగే మార్పుల వల్ల ఎప్పుడు ఏ విపత్తు సంభవిస్తుందో తెలియనందున ముందస్తుగా అధికారులు ప్రజలకు సేవలు ఎలా చేయాలో వివరించడం జరిగింది..

## శ్రీరామ కోటి రామరాజు సహకారంతో తలంబ్రాల పంపిణీ



వనపర్తి జిల్లా ప్రతినిధి జూన్ 05 తెలంగాణ పత్రిక: వనపర్తి పట్టణంలోని శ్రీ వాసవి సేవా సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ పూరి సురేష్ శెట్టి స్వగృహం నందు భద్రాచలం నుండి వచ్చిన సీతారాముల కళ్యాణ తలంబ్రాలను మహిళలకు పంపిణీ చేయడం జరిగినది ఈ సందర్భంగా పూరి సురేష్ శెట్టి మాట్లాడుతూ భద్రాచల%8% శ్రీ సీతారాముల కళ్యాణం తలంబ్రాలు మనకు రావడం ఎంతో సంతోషకరమని తలంబ్రాలుఉచిత పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా మోర్చా ఉప కోశాధికారి జ్యోతి రమణ వనపర్తి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు అశ్విని రాధా రాష్ట్ర నాయకురాలు అలివేలు జిల్లా మాజీ అధ్యక్షురాలు కల్పనా మేడం అర్చన సుమిత్రమ్మ పూరి చంద్రకళ సరళ దేవి శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపురం,బూరుగుపల్లి లో భూభారతి రెవెన్యూ సదస్సులు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 05 (తెలంగాణ పత్రిక):రాజాపేట మండలంలో గురువారం నర్సాపురం, బూరుగుపల్లి గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సులు జరిగాయి. రైతుల సమస్యల పరిష్కారం కోసం భూభారతి రెవెన్యూ సదస్సులు కొనసాగుతూ దరఖాస్తుల స్వీకరిస్తున్నట్లు తహసిల్దార్ ఇంద్రాకర్ అనిత చెప్పారు. బూరుగుపల్లి గ్రామంలోని రెవెన్యూ సదస్సుకు తహసిల్దార్ ఇంద్రాకర్ అనిత నాయకత్వం వహించగా నరసాపురం గ్రామంలోని రెవెన్యూ సదస్సుకు నాయబ్ తహసిల్దార్ షేరి వెంకటేశ్వర్ రెడ్డి నాయకత్వం వహించారు.ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరించి రసీదు అందజేశారు.

## మాజీ ఉపసర్పంచ్ కుటుంబాని పరామర్శించినఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి

శివంపేట/ తెలంగాణ పత్రిక05:శివంపేట మండల కేంద్రంలో ని పిలుట్ల గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ నాయిని దామోదర్ రెడ్డి నిన్న సాయంత్రం రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది. అతని మరణ వార్త తెలుసుకొని పిలుట్ల స్వగృహానికి చేరుకొని ఆ బాధిత కుటుంబానికి పరామర్శించి మనోధైర్యం కల్పించారు ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి. ఈ కార్యక్రమంలో తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా తాజా మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ మా తాజా మాజీ జిల్లా కో ఆప్షన్ సభ్యులు మన్సూర్ యాద గౌడ్ తాజా మాజీ సర్పంచ్ పెద్దపల్లి రవి చింత స్వామి శేఖర్ గౌడ్ పిల్లి శివకుమార్ వినోద్ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తోటి మిత్రుని కూతురు వివాహానికి మిత్రులు చేయూత



కథలాపూర్ తెలంగాణ పత్రిక జూన్ 5:కథలాపూర్ మండలంలోనిఅం బరిపేట గ్రామ పాఠశాలలోని 6 వ-7 వ తరగతి 1995 వ బ్యాచ్ మిత్రులు అదే గ్రామానికి చెందిన చిన్ననాటి మిత్రుడు కొత్తపెల్లిలింగయ్య కూతురు వివాహానికి లింగయ్య వధునికి 100000 లక్ష కట్నం ఒప్పుకోగా లింగయ్య పరిస్థితి ఆలోచించి క్లాస్మేట్స్ అంబారి పేట %ద% పోతారం గ్రామానికి చెందిన మిత్రులు అందరు కలిసి లక్ష రూపాయలు కట్నం ఇవ్వడం జరిగింది

## వెంకటరావుపేటలో ఘనంగా పోచమ్మ, పెద్దమ్మ తల్లి ఉత్సవాలు



మల్లాపూర్ జూన్ 5 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలంలోని వెంకటరావుపేట గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో పోచమ్మ, పెద్దమ్మతల్లి ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకున్నారు. ప్రతి సంవత్సరం ఆనవాయితీ గా వచ్చే పెద్దమ్మ తల్లి ఉత్సవాలను ప్రజలు యువకులు పాల్గొని విజయవంతం చేశారు. పాడి పంటలు,పశువులు పిల్లలు చల్లగా ఉండాలని కోరుకున్నారు. దీనిలో గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## విద్యార్థుల సంఖ్యను పెంపొందించటయే లక్ష్యంగా బడిబాట కార్యక్రమం

### - ప్రభుత్వ పాఠశాలలను ప్రజలు ఆదరించాలి- ఎంఈఓ కొమరం నాగయ్య



పినపాక, జూన్ 05 (తెలంగాణ పత్రిక) విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ప్రభుత్వం నిర్వహించే ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని 2025 - 26 విద్యాసంవత్సరానికి గాను ఈ నెల జూన్ 6 -19వ తేదీ వరకు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వ ఆదేశాలతో నిర్వహించనున్నట్లు పినపాక మండల విద్యాధికారి కొమరం నాగయ్య గురువారం నాడు ఒక ప్రకటనలో తెలియజేశారు. విద్యార్థుల సంఖ్య పెంచేందుకు వివిధ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. జూన్ 6వ తేది మొదటి రోజున అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో గ్రామసభలు నిర్వహించనున్నారు. ఈ గ్రామ సభలకు విద్యార్థుల తల్లిదండ్రులతో పాటుగా గ్రామ ప్రజలను ఆహ్వానించి విద్యార్థులసంఖ్య పెంపుకై వారి నుండి సలహాలు, సూచనలు తీసుకోవాలని ఉపాధ్యాయులను కోరారు. సూర్పు బడుల్లోని వసతులు, నాణ్యమైన బోధనను ప్రజలకు వివరించనున్నారు. విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ కమిటీలు ప్రత్యేక చొరవ చూపాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## ఎస్సీ అభివృద్ధి అధికారిని



మందమర్రి టౌన్ జూన్ 0 5 (తెలంగాణ పత్రిక) మర్యాదపూర్వకంగా కలిసిన ముల్కల్ల రాజేంద్రప్రసాద్ బృందంమంచిర్యాల జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారిగా పదవి బాధ్యతలు స్వీకరించిన చాతరాజు దుర్గ ప్రసాద్ఈడి మరియు డిడి ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన బహుజన్ సమాజ్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్, ఉపాధ్యక్షులు నాగుల కిరణ్ బాబు, బెల్లంపల్లి అసెంబ్లీ అధ్యక్షులు దాగాం శ్రీనివాస్, మంచిర్యాల పట్టణ నాయకులు బూడిద మల్లేష్, కుమ్మరి కృష్ణ చైతన్య, తదితరులు.

## ఆడపడుచు వివాహానికి పుస్తె మెట్టెలు అందజేత

### తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త.

శివ్వంపేట/ తెలంగాణ పత్రిక.05:మెదక్ జిల్లా శివ్వంపేట మండలం శభాష్ పల్లి గ్రామానికి చెందిన సోమగారి ఆగమయ్య చిన్న కూతురు శిల్ప వివాహానికి ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త వారి సొంత నిధుల నుండి ఆ కుటుంబానికి పుస్తె మెట్టెలు అందజేశారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ పార్వతి సత్యం, బి ఆర్ ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు భిక్షపతి,మొహమ్మద్ ఇస్మాయిల్, గుడికందుల నర్సిములు,మార్గమని వెంకటేష్,మహేష్, సురేష్,కుమార్, ఉస్మాన్,భిక్షపతి,నరేష్ భాస్కర్,శేఖర్ నాగరాజ్,విజయ్ మధు, మధు ప్రశాంత్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు



పినపాక, జూన్ 05 (తెలంగాణ పత్రిక):ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా రేంజర్ తేజస్వి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించి పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద పారిశుధ్య పనులు నిర్వహించి ప్లాస్టిక్ కు సేకరించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ.. పర్యావరణం కాపాడటానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి మొక్కను పెంపొందించాలన్నారు. చెట్లను నరకడం వలన మానవ మనుగడకు ముప్పు వాటిల్లుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్వోలు గోవింద్, ఏడుకొండలు, వెంకటమ్మ, రామనాధం, సూరయ్య, బీట్ ఆఫీసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## మృతి చెందిన బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేతతాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా



శివంపేట/ తెలంగాణ పత్రిక05:శివంపేట మండలం రత్నాపూర్ గ్రామంలో బొల్లు మానెమ్మ మృతి చెందిన విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త ఆ బాధిత కుటుంబానికి పరామర్శించి ఆర్థిక సాయం నగదు 5000 వేల రూపాయలు అందజేశారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ బొగ్గుల యాదగిరి నాయిని వేమారెడ్డి చిక్కుడు బాలేష్ బొగ్గుల శ్రీనివాస్ కుమ్మరి శంకర్ చెరివిరాల అశోక్ గుప్తా కండగారి కృష్ణ మంగళ్ దుర్గయ్య బొల్లు నరసయ్య ఉట్ల శ్రీనివాస్ బొగ్గుల కుమార్ శ్రీనివాస్ బెస్త మల్లేశా తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వెలువర్తిలో రేషన్ డీలర్ దౌర్జన్యాన్ని అరికట్టాలి





తెలంగాణ పత్రిక ఒలిగొండ మండలం జూన్ 5: యాదాద్రి భువనగిరి జిల్లా మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలోని రేషన్ షాపు డీలర్ కడవేరి నరసింహ వారి ఇంట్లో రేషన్ షాప్ నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్న సందర్భంగా ఆయన సోదరుడు కడవేరి యాదగిరి రేషన్ బియ్యాని తీసుకోవడానికి వచ్చిన బూడిద గీతపై కులం పేరుతో దూషిస్తూ బూతులు తిడుతూ ఇంట్లో నుంచి బయటికి నెట్టేయడంతో ఎడమ చేయి వేలుకు తీవ్రంగా గాయమైంది ఈ సందర్భంగా మీడియా ద్వారా రేషన్ డీలర్ పై వెంటనే చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని బూడిద రాజ్ కుమార్ గీత దంపతులు అధికారులను వేడుకున్నారు

## నీటి సమస్య పట్టించుకునే నాధుడే లేడా

మందమర్రి టౌన్ జూన్0 5 (తెలంగాణ పత్రిక) మందమర్రి పట్టణంలో నార్లాపూర్ లో నీటి సమస్య నార్లపూర్ లో దాదాపుగా 60 కుటుంబాలకు నీరు అందక పాఠశాలలోని బోర్ వెల్ ద్వారా వచ్చే నీటి పైన ఆధారపడుతున్నారు.. మున్సిపల్ అధికారులు విడిచే నీరు ఇంతకుముందు రెగ్యులర్గా రోజు విడిచేవారు కానీ ఏం సమస్య వచ్చిందో ఏమో తెలియదు గత వారం రోజుల నుంచి డే బై డే అంటే ఒక రోజు తప్పించి మరొక రోజు వదులుతున్నారు... పనులకు వెళ్లే కార్మికులకు మరియు ఉదయాన్నే పని చేసుకుని మహిళలకు చాలా అంటే చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. గత ప్రభుత్వంలో చెన్నూరు ఎమ్మెల్యేగా ఉన్న నల్లాల ఓదెలు మాకు ఇక్కడ బోర్వెల్ వేయించారు అవి ఇప్పుడు చెడిపోవడం ద్వారా ప్రజ లు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు, దయచేసి సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి మాకు నీటి సమస్యకు పరిష్కారము చూపించగలని ప్రజలు కోరుతున్నారు



## కరీంనగర్ వరంగల్ రహదారి పై ఘోర రోడ్డు ప్రమాదం.

## - కాకతీయ కాలువ బ్రిడ్జ్ వద్ద రెండు లారీలు ఎదురెదురుగా ఢీ.



హుజురాబాద్ జూన్ 05 (తెలంగాణ పత్రిక): కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం తుమ్మనపల్లి గ్రామ శివారులోని కాకతీయ కాలువ బ్రిడ్జ్ వద్ద రెండు లారీలు ఎదురెదురుగా ఢీ కొనడంతో ఈ ప్రమాదం జరిగి ఓ లారీ డ్రైవర్ దుర్మరణం చెందారు. గురువారం తెల్లవారుజామున వరంగల్–కరీంనగర్ జాతీయ రహదారిపై రెండు లారీలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. దీంతో లారీ డ్రైవర్ ప్రకాశం జిల్లా టంగుటూరు గ్రామానికి చెందిన దాచేపల్లి కృష్ణ కిషోర్ (45) క్యాబిన్లో ఇరుక్కొని గంట సేపు నరకయాతన అనుభవించి ఆస్పత్రికి తరలించే లోపు మృతి చెందాడు. గ్రామస్తులు గంటన్నర పాటు తీవ్రంగా శ్రమించి క్యాబిన్లో ఇరుక్కున్న అతన్ని బయటకు తీసి 108 అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యంలో డ్రైవర్ మరణించాడు. దీంతో డ్రైవర్ మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. గాయపడ్డ లారీ క్లీనర్ మస్తాన్కు, మరో డ్రైవర్ కు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. లారీ డ్రైవర్ ఎక్కువసేపు క్యాబిన్లో ఇరుక్కుని ఉండి రక్తస్రావం జరిగి చనిపోయాడని స్థానికులు చర్చించుకుంటున్నారు. లారీలు జాతీయ రహదారిపై ప్రమాదం జరగడంతో కరీంనగర్–వరంగల్ ప్రధాన రహదారిపై గంటకు పైగా రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పోలీసులు దారి మళ్లించి వాహనాలను సైదాపూర్ బైపాస్ రోడ్డు ద్వారా తరలించారు.

## కౌటా (బి) గ్రామంలో - రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు



బోథ్, జూన్ 5,తెలంగాణ పత్రిక బోథ్ మండలం కౌటా (బి) గ్రామంలో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమం వ్యవసాయ కళాశాల ఆదిలాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్, శాస్త్రవేత్తలు, మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి, మాజీ సర్పంచ్, స్థానిక రైతులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డా. శ్రీధర్ చౌహాన్, అసోసియేట్ డీన్, వ్యవసాయ కళాశాల, అదిలాబాద్ మాట్లాడుతు వ్యవసాయంలో తక్కువ యూరియా వాడకం, అవసరం మేరకు రసాయన మందులను వినియోగించడం, ఎరువులు పురుగు మందులు మరియు గడ్డి మందుల రసీదులను భద్రపరచడం, సాగునీటి ఆదా చేయడం, పంట మార్పిడి పద్ధతి పాటించడం, చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడడం వంటి ఆరు అంశాల గురించి చర్చించడం జరిగింది. డా. ఎం. సురేష్, అసిస్టెంట్ ప్రొఫెసర్, వ్యవసాయ కళాశాల, అదిలాబాద్ పాల్గొని వ్యవసాయ విశ్వవిద్యాలయం ద్వారా చేపడుతున్న విస్తరణ కార్యక్రమా లను మరియు ఇతర మాధ్యమలైనటువంటి టీవి, వార్తా పత్రికలు, రేడియో మరియు యూట్యూబ్ వంటి సామాజిక మాధ్యమాల ద్వారా నూతన సమాచారాన్ని ఎలా తెలుసుకోవాలి అని వివరిస్తూ, వ్యవసాయంలో తక్కువ సాగు ఖర్చు, అధిక నికర లాభాలు పొందాల్సిన ఆవశ్యకత వివరించారు.

## ప్రజా ప్రభుత్వంలో ప్రభుత్వ బడుల బలోపేతం

## - డిసిసి జనరల్ సెక్రెటరీ తాళ్లపెల్లి సంపత్ గౌడ్



కరీంనగర్ టౌన్,జూన్5(తెలంగాణ పత్రిక)కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వంలోనే ప్రభుత్వ బడులు బలోపేతం చేయబడ్డాయని జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రెటరీ తాళ్లపల్లి సంపత్ గౌడ్ పేర్కొన్నారు.యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్ ఆధ్వర్యంలో మానకొండూరు మండలంలోని పలు గ్రామాల్లో చేపట్టిన బడిబాట ప్రచారానికి మద్దతుగా ప్రచారంలో పాల్గొని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు.ప్రజా ప్రభుత్వంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా ప్రభుత్వ బడుల్లో ఎలక్ట్రిసిటీ, త్రాగునీరు,మరుగుదొడ్ల నిర్మాణం,మైనర్ మరమ్మత్తులు వంటి మౌలిక సౌకర్యాల కల్పన జరిగి ఆధునీకరించబడ్డాయన్నారు.2024 డిఎస్సీ ద్వారా11000 పైచిలుకు ఉపాధ్యాయ పోస్టులను ప్రభుత్వం భర్తీ చేసిందన్నారు.నిష్ణాతులైన ఉపాధ్యాయులచే గుణాత్మక బోధన అందించబడి భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను అవలీలగా అధిగమించే శారీరక మానసిక దృఢవికాసం ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులకే సొంతం అన్నారు.ప్రచారంలో కాంగ్రెస్ గంగిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు రామకృష్ణ,ఎంపీటీసీ సంపత్,కాంగ్రెస్ నాయకులు రావుల చిన్న గౌడ్,నిఖిల్,దేవదాసు, జగ్గయ్య పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండాలి.

## హెల్త్ ఆఫీసర్లతో రివ్యూ లో మంత్రి దామోదర రాజనర్సింహ



సంగారెడ్డి జూన్ 5 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...ప్రభుత్వ ఆసుపత్రులలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండాలని తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మరియు కుటుంబ అండ్ సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గురువారం తెలిపారు. తాత్కాలిక పద్ధతిలో ఎలక్ట్రికల్ ఇంజనీర్లను నియమించుకోవాలి తెలిపారు. అవసరమైన విద్యుత్ పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలని పేర్కొన్నారు. విద్యుత్ సరఫరా లోపంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పెద్ద ఆసుపత్రులు అన్నప్పుడు నిరంతరం కరెంటు ఉండవలసిందేనని మంత్రి తెలపడంతో అలాగే సీజనల్ వ్యాధుల నిర్మూలనకు ముందస్తు చర్యలు తీసుకోవాలి. అధికారులు సమన్వయంతో శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సాధించాలి. పల్లెటూర్లలో ఉంటున్న కరెంటు ప్రభుత్వ ఆసుపత్రిలో లేదని చెప్పడం ఆశాస్పదం. ఇకనుంచి ఇలాంటి సమస్యలు వచ్చినా కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి రివ్యూ మీటింగ్ లో తెలిపారు.

## దేశంలో నరేంద్ర మోడీ

# నియంతృత్వ పాలనపై ఉద్యమం

## - దక్షిణాదిపమావోయిస్టు పార్టీని అంతం చేయడం సాధ్యం కాదు

## - సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి



కరీంనగర్ టౌన్, జూన్ 5(తెలంగాణ పత్రిక)కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్యంలో రాజ్యాంగ విరుద్ధ పాలన కొనసాగిస్తోందని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి దుయ్యబట్టారు. మోడీ నియంతృత్వ పోకడతో ఉత్తరాధి రాష్ట్రాలకు పెద్దపీట వేస్తూ దక్షిణాదిపై చిన్నచూపు చూస్తున్నారన్నారు. ఉత్తరాది రాష్ట్రాల సీట్లు పెంచుకునేందుకే కులగణన అన్నారు. దక్షిణాది రాష్ట్రాలు సీట్లు తగ్గింది అన్యాయం చేస్తారన్నారు.ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే విదంగా మనువాద సిద్ధాంతం పాటించే ఆర్ఎస్ఎస్ ఏజెండాను అమలు చేస్తున్న మోడీ ప్రభుత్వంపై భవిష్యత్తు ఉద్యమ కార్యచరణకు సిద్ధమయ్యామన్నారు. గురువారం కరీంనగర్ బద్దం ఎల్లారెడ్డి భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాకిస్తాన్ ఉగ్రవాదులపై కగార్ ఆపరేషన్ పేరిట యుద్ధం చేసి చర్చలు జరిపారు కానీ మావోయిస్టులతో చర్చలు జరిపి పరిష్కరించడం లేదన్నారు.మావోయిస్టులను అంతం చేయాలని మోడీ, అమిత్ షా కంకణం కట్టుకున్నాడన్నారు. ప్రశ్నించే గొంతు ఉండకూడదని చూస్తున్నారన్నారు. ప్రజాస్వామ్యంపై కేంద్ర ప్రభుత్వం దాడి చేస్తోందన్నారు. నియంతృత్వ పాలనతో బానిసలుగా ఉండే పరిస్థితి నెలకొందన్నారు. మావోయిస్టు పార్టీని అంతం చేయడం సాధ్యం కాదన్నారు. మావోయిస్టులది సామాజిక ఆర్థిక సమస్య అన్ని శాంతియుతంగా మోడీ ప్రభుత్వం చరిష్కరించాలని కోరాడు. అభివృద్ధిలో మాత్రం దక్షిణాదిపై నిర్లక్ష్యం చూపెడతారన్నారు. పక్షపాతం చూపెడితే సహించేది లేదని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో అణచివేస్తామంటే కుదరదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అవుతున్నా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం లేదన్నారు. రాజీవ్గంధీ హయాంలో సుసలిపాలన కోసం 78, 74వ రాజ్యాంగ సవరణలో ఉన్న విధంగా స్థానిక సంస్థల ఎన్నికలునిర్వహించాలన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎన్నికలను జాప్యం చేయడం సరికాదని, వెంటనే నిర్వహించి గ్రామ పంచాయతీ పెండింగ్ నిధులు విడుదల చేయాలన్నారు. సాగునీటి ప్రాజెక్టుల గురించి ప్రభుత్వం ఆలోచించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లలో రాజకీయ జోక్యం లేకుండా పారదర్శకంగా అర్హులందరికీ మంజూరు చేయాలని కోరారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పోనగంటి కేదారి, జిల్లా కార్యవర్గ సభ్యులు కసిరెడ్డి సురేందర్ రెడ్డి, నాగెల్లి లక్ష్మారెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, పైడిపల్లి రాజు, బండ రాజిరెడ్డిలు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్లకు పూజా కార్యక్రమం సీడీసీ చైర్మన్ గడిల రామ్ రెడ్డి



సంగారెడ్డి కాంసెన్సీ (తెలంగాణ పత్రిక) జూన్ 5 గురువారం నాడు సదాశివపేట మండలంలోని ఆరూరు గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించి భూ సమస్యలను వినతుల రూపంలో స్వీకరించి పరిష్కారం మార్గం చూపనున్నారు. అలాగే ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ కార్యక్రమం సీడీసీ చైర్మన్ గడిల రామ్ రెడ్డి గారి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ సరస్వతీ మేడం, ఎంపీడీవో లక్ష్మి మేడం, డి ఈ మాధవ రెడ్డి, ఏఈ రేష్మ , మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్ధన్న , ఒగ్గు శ్రీనివాస్ ఆరూరు గ్రామస్తులు గ్రామ సర్పంచ్ మధు, గ్రామపంచాయతీ సెక్రటరీ, మేదరి విటల్, మానయ్య, సదాశివుడు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మరియు మిగతా గ్రామస్తులు పాల్గొన్నారు.

## సదాశివపేటలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం



సంగారెడ్డి కాంసెన్సీ ( తెలంగాణ పత్రిక) జూన్ 5 : పురపాలక సంఘం సదాశివపేట పట్టణంలో ఈ రోజు %యబఅవ క్ష్ట్ర% ప్రపంచ పర్యావరణ దినోత్సవం ,అమృత్2.0 భాగంగా ఈరోజు ఊబ చెరువు పై మొక్కలు నాటటాన్ని లాంచింగ్ ప్రోగ్రాం ఏర్పాటు చేసుకున్నాము ఇట్టి ప్రోగ్రాంలో గౌరవ కమిషనర్ గారితో పాటు పురపాలక సిబ్బంది హాజరైనారు. పట్టణంలోని %వాం+% మహిళలచే ఆ మొక్కలను నాటించడం జరిగింది. తర్వాత గవర్నమెంట్ హాస్పిటల్ దగ్గర కూడా మొక్కలను %వాం+% మహిళలచే నాటించడం జరిగింది. దాని తదనానంతరం 8 వార్డులో మిషన్ భగీరథ ట్యాంక్ వద్ద త్రాగు నీటి కి సంబంధించి క్లోరినేషన్ టెస్ట్ చేయడం జరిగింది. చివరిగా పురపాలక సంఘ ఆవరణలో గౌరవ కమిషనర్ గారు మేనేజర్ గారు పురపాలక సిబ్బంది మొక్కలు నాటడం జరిగింది.

## సమైక్య సిసి శ్రీనివాసరావు గుండెపోటుతో మృతి



తెలంగాణ పత్రిక ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్/ వైరా జూన్ 5:వైరా మండలం మండలం సిరిపురం క్లస్టర్ సీసీ కోఆర్డినేటర్ గా విధులు నిర్వహిస్తున్న తేజావత్ శ్రీనివాస్ రావు గుండేపోటు తో మృతి చెందారు.తేజవతి శ్రీనివాస్ స్వగ్రామం నేలకొండపల్లి మండలం అజయ్ తండా గ్రామం. శ్రీనివాస రావు కు కొడుకు, కూతురు, భార్య ఉన్నారు.శ్రీనివాసరావు మరణంతో ఆ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి తేజావత్ శ్రీనివాస్ రావు గత నాలుగు సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తున్నాడు. శ్రీనివాసరావు మరణ వార్త తెలుసుకున్న డి ఆర్ డి ఓ పి డి సన్యాసయ్య అజయ్ తండా వెళ్లి శ్రీనివాస్ రావు భౌతిక వద్ద పూలమాలేసి నివాళులర్పించారు .అనంతరం డిపార్ట్మెంట్ నుంచి వచ్చే తక్షణ సహాయం కింద 30 వేల రూపాయలు శ్రీనివాసరావు కుటుంబ సభ్యులకి అందజేశారు. శ్రీనివాసరావుకు నివాళు లర్పించిన వారిలో డిపిఎం దర్గయ్య, పి రాజేష్, హెచ్ఆర్ ఏపిఎం కిరణ్ రాయి ,వైరా ఏపిఎం చిన్న వెంకటేశ్వర్లు, కే శ్యామ్ కుమార్, వెంకట రామారావు, తిరుమలరావు, శ్రీనివాసరావు

## రాగన్నగూడలో మద్రాస్ కాఫీ సెంటర్ ఘనంగా ప్రారంభోత్సవం

తుర్కయంజాల్ మున్సిపాలిటీ 05 (తెలంగాణ పత్రిక): –తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని రాగన్నగూడ సెంటర్ లో సామ వెంకట్ రెడ్డి,దిలీప్ అనే మిత్రులు నూతనంగా ఏర్పాటు చేసిన మద్రాస్ కాఫీ సెంటర్ ను గురువారం భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భం గా చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ యువత తమ స్వశక్తి మీద ఆధారపడి తమ సామర్థ్యాన్ని ప్రదర్శించినప్పుడే ఉ పాధి రంగంలో ముందంజ వేస్తారని తద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని అన్నారు.అనంతరం కాఫీ సెంటర్ ను ఏర్పాటు చేసిన యాజమాన్యానికి ప్రత్యేక శుభాభినందనలు తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి,టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి కొత్త కుర్మ శివకుమార్,మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు (మాజీ సర్పంచ్) కొత్త కుర్మ మంగమ్మ,యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వెదిరె సికిందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాలు అందజేత

## డిసిసి డెలిగేట్ కొట్టం మనోహర్.



కోటగిరి తెలంగాణ పత్రిక జూన్ 5.కోటగిరి మండల కేంద్రంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ( డిసిసి )కొట్టం మనోహర్ ఎస్సీ కాలనీలోని 26 మంది లబ్ధిదారులకు మంజూరు పాత్రలను అందజేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా డిసిసి కొట్టం మనోహర్ మాట్లాడుతూ..... కోటగిరిలోని 90 మంది లబ్ధిదారులకు ఇల్లు మంజూరు కావడం జరిగిందని ఆయన అన్నారు.ఇండ్లు మంజూరు కానీ వారు నిరాశ పడొద్దు ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ సహకారంతో ప్రతి నిరుపేదలకు విడతల వారీగా ఇండ్లు మంజూరు చేయుటకు కృషి చేస్తామని లబ్ధిదారులకు భరోసా కల్పించారు. మంజూరైన లబ్ధిదారులకు ఇండ్లు నిర్మాణం చేపట్టిన లబ్ధిదారులకు విడతలవారీగా ఖాతాలో డబ్బులు జమ కావడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటగిరి సొసైటీ సహకార సంఘం చైర్మన్ కూచి సిద్దు నాయకులు బర్ల మధు తేల్ల రవికుమార్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అఫ్జల్ ఖాన్ కన్నం శ్రీనివాస్ బర్ల సాయిలు ఆటో సాయిలు గ్రామ పంచాయతీ ఈవో ముజాఫర్ బేగ్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ నాయకత్వంలో శక్తివంతమైన దేశంగా భారత్



నంగునూరు జూన్ 5(తెలంగాణ పత్రిక):ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలో శక్తివంతమైన దేశంగా అవతరించిందని బీజేపీ నేతలు పేర్కొన్నారు. నరేంద్ర మోడి ప్రధానమంత్రిగా 11 సంవత్సరాల పదవీకాలాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో బీజేపీ నాయకులు మొక్కలు నాటారు. బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు చౌడుచర్ల వెంకట్రాంరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు పరకాల తిరుపతిరెడ్డి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు రజనీకర్ రెడ్డి, గంధం పరమేశ్వర రెడ్డి, ఉపాధ్యక్షుడు కోల సతీశ్ గౌడ్ తదితరులు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తన పాలనలో ఎన్నో సాహసోపేతమైన నిర్ణయాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నిలిపారని తెలిపారు. సంక్షేమ పథకాలతో పేద మధ్య తరగతి ప్రజలు, కార్మికులు, రైతులు అన్ని వర్గాల వారి సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టారని చెప్పారు. దేశ అభివృద్ధి లక్ష్యంగా 11 ఏళ్ల పాలనలో భారతదేశ ఆర్థిక వ్యవస్థను ప్రపంచంలో నాలుగవ స్థానంలో నిలిపిన ఘనత గౌరవ ప్రధాని మోడికి దక్కుతుందన్నారు.

# రాఘవపేటలో ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం



మల్లాపూర్ జూన్ 5 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలంలోని రాఘవపేట గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ కమిటీ ద్వారా ఎంపికైన లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పంపిణీ కార్యక్రమంలో భాగంగా రాఘవపేట గ్రామంలోఐదు గ్రామాల ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం రాఘవపేట్ లో మొదటి విడత కార్యక్రమం నిశ్చయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి నర్సింగరావు మండల కిషన్ సెల్ అధ్యక్షులు ఎల్లల జలపతి రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు యువకులు మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా బొంతుపల్లిలో గ్రామ దేవతల ప్రతిష్టాపన మహోత్సవం..

వీణవంక ప్రతినిధి, జూన్ 5( తెలంగాణ పత్రిక).వీణవంక మండల పరిధిలోని బొంతుపల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా భూలక్ష్మి, మహాలక్ష్మి,బొడ్రాయి గ్రామదేవతల, పోచమ్మ తల్లి విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవం ఉత్సవాలలో భాగంగా గురువారం గ్రామ దేవతలను ప్రతిష్టాపన వేదమంత్రోత్సవాల మధ్య జరిగింది. అలాగే పోచమ్మ దేవాలయంలో పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కనుల పండుగగా జరుపుకున్నారు. గ్రామ దేవతల ప్రతిష్టాపనతో గ్రామం ప్రజలు పాడిపంటలతో సుఖసంతోషాలతో ఉంటారని అన్నారు. గ్రామ ప్రజల అందరి సహకారంతో ఘనంగా జరుపుకున్నారు. గురువారం సాయంత్రం పోచమ్మ బోనాలు అంగరంగ వైభవంగా గ్రామంలో మహిళలు కుటుంబ సమేతంగా కన్నుల పండుగ జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, ఉత్సవ కమిటీ సభ్యులు,గ్రామ ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.



# నిరుపేదలకు రావలసిన ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో ఎంపీడీఓ రాజకీయం

## - రాజీవ్ యువ వికాస్ పథకం లబ్ధిదారుల ఎంపికలో కాంగ్రెస్ నాయకుల బహిరంగ జోక్యం- ఎంపీడీవో వైఖరిపై వెంటనే విచారణ జరపాలని కలెక్టర్ కు సిపిఐ నాయకుల విజ్ఞప్తి..

చిగురుమామిడి,జూన్ 5(తెలంగాణ పత్రిక):రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరీ,రాజీవ్ యువ వికాస్ లబ్ధిదారుల ఎంపికలో నిబంధనలను పక్కనపెట్టి కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎంపీడీఓ లబ్ధిదారులను ఎంపిక చేశారని,ఎంపీడీవో పై పూర్తి విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ సిపిఐ పార్టీ నాయకులు నాగేల్లి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టర్ ప్రమేల సత్పత్తిని కలిసి ఫిర్యాదుచేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి నాగేల్లి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అధికారులు,ఇందిరమ్మ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గ్రామసభలలో లబ్ధిదారుల ఎంపిక జరగాల్సి ఉన్నప్పటికీ నిబంధనలను తుంగలో తొక్కి అధికార పార్టీ నాయకులతో కలిసి అర్హులైన నిరుపేదలకు అన్యాయం చేశారని మండిపడ్డారు.ఎంతో మంది అర్హులైన వారు ఆయా గ్రామాల్లో ఇండ్లు లేక కిరాయి ఇండ్లలో ఉంటూ జీవిస్తున్నారని,కోట్లాది రూపాయల విలువ చేసే భూములు ఉన్న వారికి ఇండ్లను కేటాయించి,అర్హులైన నిరుపేదలకు అన్యాయం చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.నిరుద్యోగ యువతీ,యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం ప్రభుత్వం ఇటీవల రాజీవ్ యువ వికాస్ పథకం ప్రకటించిందని,యువ వికాస్ పథకం కోసం ఎంతోమంది గంపెడు ఆశతో దరఖాస్తు చేసుకున్నారన్నారు.దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను కూడా గ్రామ సభలల్లో పెట్టకుండా,గ్రామాల వారిగా ఎంపీడీవో కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎంపిక చేయడంపై ఎంపీడీవో పై అనేక అనుమానాలు కలుగుతున్నాయన్నారు.ఎంపీడీవో కార్యాలయంలో



అర్ధరాత్రి వరకు అధికార పార్టీ నాయకులను కూర్చోబెట్టుకొని ఎంపిక చేసినట్లుగా మండలంలో విస్తృతంగా ప్రచారం జరుగుతుందని అందుకు సీసీ కెమెరాల్లో దాగి ఉన్న వీడియోలే సాక్ష్యమని,వాటిని పరిశీలించి కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరినట్లు వారు చెప్పారు.చిగురుమామిడి మండలంలో ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక విధానంపై,రాజీవ్ యువ వికాస్ పథకం లబ్ధిదారుల ఎంపికలో ఎంపీడీవో వైఖరి పై సమగ్రమైన విచారణ జరపి,అర్హులైన నిరుపేదలకు ఇండ్లు,రాజీవ్ యువ వికాస్ పథకం మంజూరీ చేసిఅసలైన లబ్ధిదారులకు తగు న్యాయం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీచిగురుమామిడి మండల సమితి వైపున కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మాజీ జడ్పిటిసి అందే స్వామి,సిపిఐ మండల సహాయ కార్యదర్శి బూడిద సదాశివలు ఉన్నారు.

# ఖమ్మం ఎం పి గా ఏడాది కాలం పూర్తిచేసుకున్న శ్రీ రామసహాయం రఘురాం రెడ్డి కి శుభాకాంక్షలు.భూక్యా సురేష్ నాయక్



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జులై 5)ఖమ్మం నగర పరిధి లోని గట్టయ్య సెంటర్ నందు ఖమ్మం మెంబర్ ఆఫ్ పార్లమెంట్ సభ్యులు శ్రీ రామసహాయం.రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయం లో కొప్పుల.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఖమ్మం ఎం పి గా ఏడాది కాలం పూర్తిచేసుకున్న సందర్భంగా ఖమ్మం జిల్లా అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ. దుర్గాప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా లోని అన్ని ప్రాంతాల అభివృద్ధి,ప్రజా సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తూ ఖమ్మం ఎం పి గా ఏడాది కాలం పూర్తిచేసుకున్న సందర్భంగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ తరుపున అలాగే ఖమ్మం జిల్లా నాయకులు అనుబంధ సంఘాల నాయకులు కార్పొరేటర్లు కార్యకర్తలు అభిమానులు అందరి తరుపున శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ రాయల నాగేశ్వరరావు,మాజీ ఏం ఎల్ సి బాలసాని లక్ష్మీనారాయణ,తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ శ్రీ తుంబురు దయాకర్ రెడ్డి,రాష్ట్ర నాయకురాలు బేబీ.స్వర్ణ కుమారి, ఖమ్మం నగర మేయర్ పూనకొల్లు.నీరజ,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు మానుకొండ.రాధాకిషోర్, భూక్యా సురేష్ నాయక్ అనుబంధ సంఘాల నాయకులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

# ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఎగరాలి - - ఎమ్మార్పీఎస్ నాయకులు,ములకలపల్లి రవిమాదిగ

కొత్తగూడెం ఆర్ సి జూన్ 5 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో నందు ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి, మాదిగ మహిళా సమైక్య అనుబంధ సంఘాల , జిల్లా సమీక్ష సమావేశానికి దేపంగి రమణయ్య మాదిగ, దాసరి శ్రీనివాస్ మాదిగ,ల అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్చార్జి ములకలపల్లి రవి మాదిగ, మచ్చ ఏడుకొండలు మాదిగ మాట్లాడుతూ,మహాజన మార్గదర్శి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ, గత 30 సంవత్సరాలుగా సుధీర్ఘ కాలంగా సామాజిక పోరాటం చేసి, ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనారిటీ ల హక్కుల సాధన కోసం సామాజిక న్యాయ పోరాట ఎస్సీ వర్గీకరణ సాధన ఎస్సీ రిజర్వేషన్ల ప్రమోషన్ల రిజర్వేషన్ల కొరకు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్టు రక్షణకై మహిళల ఆత్మగౌరవ రక్షణకై ఆరోగ్యశ్రీ పథక సాధనకు తెల్ల రేషన్ కార్డుల కోటా పెంపుకై ఇలా మానవ హక్కుల కోసం ఎన్నో పోరాటాలు చేసి ఫలితాలు సాధించిన చరిత్ర మహాజన మార్గదర్శి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారు పోరాడి ఈ సమాజానికి అందించినందుకు దేశమే గుర్తించి పద్మశ్రీ అత్యున్నత పౌర పురస్కారం రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకోన్నారు, మంద కృష్ణ మాదిగ, అన్న ఆదేశాల మేరకు




నూతన కమిటీల నిర్మాణం కోసం భద్రాద్రి కొత్తగూడెం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో. ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొత్తపల్లి సోమయ్య మాదిగ. మంద జగన్నాథం. చాట్ల అనుమంతు, చాపల మడుగు వెంకటేశ్వర్లు, చలిగంటి బాబు, తప్పు కుమార్, బోట్ల స్వామి, డి సారథి, ఇస్తారీ, గంగపురి శీను. మహిళా నాయకురాలు సంధ్యారాణి సమ్మక్క,సువాసినీ, ధనలక్ష్మి. సీనియర్ నాయకులు ఈశ్వరయ్య. తదితరులు పాల్గొన్నారు

# విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో గోవులను రక్షించాలని ఎస్పీకి వినతిపత్రం



సంగారెడ్డి జూన్ 5 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిది:గోవులను రక్షించాలని కోరుతూ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరతోష్ పంకాజ్ ఎస్పీ కార్యాలయంలో గురువారం వినతిపత్రం సమర్పించారు. చెక్ పోస్ట్ ల వద్ద వాహనాలను ప్రత్యేకంగా తనిఖీ చేయాలని ఎస్పిని కోరారు. మంగళవారం రాత్రి వట్టిపల్లిలో జరిగినటువంటి విధ్వంసం గోవులను తీసుకెళ్లవలసిన వారిని అడ్డుకుంటూ పోలీసులు ఇబ్బంది పడ్డారని విశ్వసియందు పరిషత్ పరిరక్షణ సమితి వారు కూడా, ఆ యొక్క సమయంలో అర్ధరాత్రి వేళ నారాయణఖేడ్ నుంచి వస్తున్నటువంటి గోవులను పరిరక్షిదుకు ఐదు మందికి దెబ్బలు తగిలాయని వారిని జోగిపేట ఆసుపత్రిలో చేర్పించాలని తెలిపారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రత్యేకంగా ప్రతి చెక్ పోస్ట్ వద్ద వాహనాలను ప్రత్యేకంగా అతనికి చేయించాలని కోరారు ధర్మ ప్రసాద్ స్టేట్ కో కన్వీనర్, సుభాష్ చంద్ర జిల్లా అధ్యక్షులు, పవన్ రాష్ట్ర నాయకులు. బ్రహ్మానంద గౌడ్. ప్రకాష్ రవి బజరంగ్దళ్ నాయకులు ప్రభు గౌడ్ సురేష్ మనోజ్ లక్ష్మణ్ పాల్గొన్నారు.

# సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోగుల శ్రీనివాస్ మృతి పార్టీకి తీరని లోటు...

## -నల్లు సుధాకర్ రెడ్డి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు

డోర్నకల్ జూన్ 05(తెలంగాణ పత్రిక)సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు, గీత పనివారలసంఘం రాష్ట్రకార్యదర్శి పోగుల శ్రీనివాస్ గౌడ్ అనారోగ్యంతో గురువారం కురవి మండలం రాజోలులో మృతి చెందారు.సిపిఐ జిల్లా సహాయకార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి, బి అజయ్ సారధిరెడ్డి, టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, మండలఅధ్యక్షులు గుంటి సురేష్, సిపిఐ కురవి మండలకార్యదర్శి కర్నం రాజన్న, గీతపనివారలసంఘం జిల్లానాయకులు బండారి రమేష్, కత్తి వీరన్న, సిపిఐ పార్టీ నాయకులు బుడమవెంకన్న, కన్నెం వెంకన్న, పెరుగుకుమార్, చింతకుంట్ల వెంకన్న, రేషపల్లి నవీన్, వరిపెల్లి వెంకన్న తదితరులు రాజోలు గ్రామంలో పోగుల శ్రీనివాస్ గౌడ్ మృతదేహం పై ఎర్రజెండా కప్పి, పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.



# బొంతుపల్లి బొడ్రాయి ఉత్సవాల్లో పాల్గొన్న వొడితల ప్రణవ్...



వీణవంక ప్రతినిధి, జూన్ 5,( తెలంగాణ పత్రిక). వీణవంక మండలం బొంత పల్లి గ్రామంలో గురువారం ఉదయం గ్రామదేవతల ప్రతిష్టాపన మహోత్సవం జరగగా, హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి ప్రణవ్ బాబు విచ్చేయగా, ఉత్సవ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలుకుతూ శాలువాతో సన్మానించారు. వేద బ్రాహ్మణులు ఆశీర్వచనాలు అందజేశారు.గ్రామ దేవతలకు ప్రణవ్ బాబు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మామిడాలపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇండ్ల పట్టాల పంపిణీ చేశారు. ఇండ్ల శంకుస్థాపనలు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కొండా.సత్యనారాయణ కుటుంబసభ్యులను పరామర్శించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



(తెలంగాణ పత్రిక )జూన్:- 5/6/2025 గురువారం కూసుమంచి మండలం కూసుమంచి గ్రామానికి చెందిన కొండా.సత్యనారాయణ,ఇటీవల గత కొంతకాలంగా అనారోగ్యం తో మృతి చెందారు. కాగా వారి కుటుంబసభ్యులను ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా.సురేష్ నాయక్ పరామర్శించి వారి చిత్రపటానికి పూలు వేసి ఘన నివాళులర్పించారు.నిరుపేద కుటుంబం కావడంతో తన వంతు సహాయంగా అర క్వింటా బియ్యం మరియు ఆర్థిక సహాయం అందించి, అలాగే వారి ఆత్మకి శాంతి కలగాలని భగవంతునికి ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు మహమ్మద్. హఫీజుద్దీన్,అంతోటి.వెంకన్న,మీరా భాయ్,పాలేరు యువజన కాంగ్రెస్ నాయకులు బెల్లంకొండ.కిరణ్,మహిళా నాయకురాలు వాడిత్యా.విజయ,అంతోటి.జానమ్మ,ధనమ్మ, కందుల.మల్లయ్య,నాగిరెడ్డి.రంగా రెడ్డి, దామల్ల.విజయ,నవీన్ తదితరులు పాల్గొన్నారు

# 9వ రోజు అంతర్జాతీయ యోగ దినోత్సవ దశాబ్ధి ఉత్సవాలు



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జూన్, 05)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలో అంతర్జాతీయ యోగ దినోత్సవ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా (9 వ రోజు) గురువారం తెలంగాణ పత్రిక రిపోర్టర్ యం. మహేష్, ఆశవర్కర్స్, అంగన్వాడీ టీచర్, చిన్నారులకు యోగ నిర్వహించారు. దీని వల్ల పిల్లల్లో యోగ పట్ల మరింత ఉత్సాహం కలిగి చిన్నతనం నుంచే వారి జీవితంలో యోగ అలవరుచుకోవడం వల్ల జీవితంలో అత్యున్నతంగా ఎదవగచ్చు అన్న అంశాన్ని యోగ శిక్షకులు కృష్ణహరి, తెలియజేశారు.ఈ కార్యక్రమంలో,తెలంగాణ పత్రిక రిపోర్టర్ మైలారం మహేష్,ఆశ వర్కర్స్,అంగన్వాడీ టీచర్, గ్రామ ప్రజలు చిన్నారులు, పాల్గొన్నారు.

# పేపర్ యూనియన్ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ




సిరిసిల్ల తెలంగాణ పత్రిక జూన్ 05 ప్రపంచ సైకిల్ దినోత్సవ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణ న్యూస్ పేపర్ డిస్ట్రిబ్యూటర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా నుండి గాంధీచౌకమీదిగా సైకిల్ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు పోచంపల్లి రాజు మాట్లాడుతూ సైకిల్ మధ్య తరగతి కుటుంబానికి ఎంతో ఉపయోగమని సైకిల్ తొక్కడం వలన శరీరానికి ఎంతో ఉపయోగ ఉంటుందని సైకిల్ వాడకం వలన వాతావరణ కాలుష్యం ఉండదని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి మల్లేశం ఉపాధ్యక్షులు తడక చంద్రశేఖర్ గౌరవ సలహాదారులు బైరి దేవదాస్ జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జి ఏళ్లే రాజేంద్ర ప్రసాద్ కోశాధికారి గుడెల్లి నాగభూషణం సంయుక్త కార్యదర్శి రాగుల%య% వేణుగోపాల్ కార్యవర్గ సభ్యులు ముద్దుల బాలకృష్ణ పిసక సాయికుమార్ వెంగళ శ్రీకాంత్ నక్క వెంకటేష్ చిట్యాల శ్రీహరి గాజుల అశోక్ తడుక బాలకిషన్ మరియు పేపర్ బాయ్స్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు బోనకల్ లో విద్యుత్ సదస్సులు

తెలంగాణ పత్రిక: ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ /బోనకల్ జూన్ 5 నేడు బోనకల్ మండలంలోని రావినూతల క్లస్టర్ లో విద్యుత్తు సదస్సులను నిర్వహించనున్నామని వైరా సబ్ డివిజన్ విద్యుత్ ఏఈ సుందర్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు . రావినూతల రైతు వేదిక క్లస్టర్ ఆవరణలో విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్ట్ ఏర్పరచినట్లు ఈ లోకల్ కోర్టులో విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్లు మార్చటం, వోల్టేజ్ హెచ్చుతగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల, లోపాలు ఉన్న మీటర్లు మార్చడం, నూతన సర్వీసులు మంజూరు,అదనపు లోడు క్రమబద్ధీకరణ, సర్వీస్ పేరు మార్పు, వాడకానికన్న హెచ్చు మొత్తంలో గత బిల్లులు, కేటగిరి మార్పు, సర్వీస్ రద్దు మొదలగు వాటికి సంబంధించిన విద్యుత్ వినియోగ దారులు రాతపూర్వకంగా తమ ఫిర్యాదులు అందించవచ్చునని తెలిపారు.

# సింగరాయపాలెం లో అభయాంజనేయ స్వామి ఆలయ నిర్మాణ శంకుస్థాపన





**-కొత్తూరులో అతి పురాతన పేరుగాంచిన శ్రీ హనుమాన్.**

తెలంగాణ పత్రిక:ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ /కొణిజర్ల జూన్ 5 ఈ నెల 8న ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం సింగరాయపాలెం గ్రామంలో దక్షణముఖ అభయాంజనేయ స్వామి ఆలయ నిర్మాణం శంకుస్థాపన కార్యక్రమానికి నిర్వహిస్తున్నట్లు ఆ గ్రామ పెద్దలైన ఏలూరు శ్రీనివాసరావు ఓ ప్రకటనలో తెలిపారు.శ్రీమాన్ హనుమత్ ఆశీస్సులతో సింగరాయపాలెం గ్రామం కొత్తూరు లో నెలకొని ఉన్న అతి పురాతనమైన దక్షిణముఖ అభయాంజనేయ స్వామి విగ్రహ ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన మహోత్సవ కార్యక్రమం శ్రీ విశ్వావసునామ సంవత్సరం జేష్ట మాసం ద్వాదశి ఆదివారం అనగా జూన్ 8 న ఉదయం 8:55 నిమిషాలకు నిర్వహించుటకు శుభ ముహూర్తం నిర్ణయించడమైనది ఆయన తెలిపారు.భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

# తెలంగాణ రైజింగ్ లో భాగంగా మొక్క నాటిన ఎంఎల్ఏ సంజయ్

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 5తెలంగాణ రైజింగ్ 2047,వంద రోజుల కార్యచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జగిత్యాల పట్టణ 9 వ వార్డు లింగం చెరువు వద్ద వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. అంతకుముందు ఇటీవల మరణించిన 9వ వార్డు అర్ పి నూరి కి సంతాపంగా మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన ఎఇ లు అనిల్,శరన్, టిపిఒ శ్రీనివాస్,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# తిమ్మారెడ్డిపల్లి పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమం

కొండపాక, జూన్ 05,(తెలంగాణ పత్రిక): ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ వ్యవస్థాపకులు జోగినపల్లి సంతోష్ కుమార్ పిలుపు మేరకు తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో హరితసేన సభ్యులతో కలిసి మొక్కలు నాటడం జరిగిందని హరిత సేన సభ్యులు తెలిపారు. మొక్కలు నాటడం వల్లే పర్యావరణం పరిరక్షణ జరుగుతుందన్నారు. ప్రతీ ఒక్కరు మొక్కలు నాటాలని, అదేవిదంగా వాటిని సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో హరిత సేన కోఆర్డినేటర్ మహిపాల్ రెడ్డి, దుర్గాప్రసాద్, సిద్దిపేట జిల్లా హరిత సేన ఇంచార్జి చెప్యాల రాజేశ్వర్ రావు, గజ్వేల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ అనిల్ మొగిలి గారు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అంబటి బాలు గౌడ్, మాజీ సర్పంచ్ రవి, పాఠశాల ఉపాధ్యాయులు నాయకులు పాండు



గౌడ్, భాస్కర్, కనక సేన, నందు తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న కోడేలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి...

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**- షెడ్ల నిర్మాణ పనులు, కోడెల ఆరోగ్య పరిస్థితి పరిశీలన.**

**- గోశాలలో పనిచేయుటకు వర్కర్ల నియామకానికి చర్యలు.**

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రత్యేక పర్యవేక్షణ.**



వేములవాడ, జూన్,05, తెలంగాణ పత్రిక.వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన తిప్పాపూర్ లోని గోశాలలోనీ కోడెలకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని వాటికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. తిప్పాపూర్ లోని గోశాలను గురువారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి గోశాల ఆవరణలో పారిశుధ్య పనులు నిర్వహించుటకు అదనముగా వర్కర్లను నియమించుటకు ఉద్యోగ ప్రకటన జారీ చేశామని,కోడెల సంరక్షణకు పకడ్బందీగా అన్ని చర్యలు తీసుకోవాలని,పక్కా ప్రణాళిక ప్రకారం అన్ని పనులు చేయించాలని పేర్కొన్నారు.కోడెలకు అందిస్తున్న వైద్య చికిత్స వివరాలను వైద్యుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు.గోశాలలో నిర్వహిస్తున్న షెడ్ల నిర్మాణ పనులను స్వయంగా తిరిగి పరిశీలించి గోశాల ఆవరణను ఎల్లప్పుడూ శుభ్రం ఉంచాలని, కోడెలకు మెరుగైన దాణా, పచ్చి గడ్డి, తాగు నీరు అందించాలని అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో రాజన్న ఆలయ ఈవో వినోద్ రెడ్డి, పశు వైద్యులు, విశ్వహిందు పరిషత్ సభ్యులు రాధాకిషన్ రెడ్డి, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు భూమి పూజ..

**- లబ్ధిదారులకు ప్రొసీడింగ్ ఫారాల పంపిణీ ..**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- జూన్ 05 :ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం లోని ఇచ్చోడ మండలంలోని కోకస్ మన్నూర్ , గేర్జం గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు గృహ నిర్మాణాల మార్కింగ్ ఎంపీడీవో కొండా లక్ష్మణ్ సమక్షంలో మెజర్మెంట్ తీసుకోవడం . అలాగే ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ సర్టిఫికెట్లు ను అందించారు. ఇందిరమ్మ కమిటీ మెంబర్స్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామపంచాయతీ సెక్రటరీ, ఇల్లు లబ్ధిదారి ల తో కలసి ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసి కొబ్బరికాయలు కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎంపీడీవో కొండా లక్ష్మణ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇచ్చిన కులతల ప్రకారం ఇందిరమ్మ ఇల్లును నిర్మించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్క లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వడం జరుగుతుందని అన్నారు.. ఈ కార్యక్రమంలో పంచాయత్ సెక్రటరీ ఆడే మహేందర్, ఇందిరమ్మ కమిటీ మెంబర్స్ పట్ల గోవర్ధన్, గోపుల శివకుమార్ గోపుల వినోద్ కుమార్, పాముల నీల, షేక్ షబానా, కాంగ్రెస్ పార్టీ నాయకులు





షేక్ మౌలానా, షేక్ యూసుఫ్, యాకూబ్, కరోబారి సుభాష్, మున్సిపాలిటీ శ్రామికులు లింగన్న, యట రాజన్న గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి తోనే సామాన్య ప్రజలు రైతులకు భూ సమస్యల పరిష్కారం

డోర్నకల్ జూన్ 5 (తెలంగాణ పత్రిక)గురువారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, చిన్న గూడూరు మండలం జయ్యారం, కురవి మండలం నేరేడ, సుదనపల్లి గ్రామాలలో జరుగుతున్న గ్రామ రెవెన్యూ సదస్సుల ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టి ప్రవేశ పెట్టిన భూ భారతి నూతన ఆర్ఓఆర్ రెవెన్యూ చట్టం 2025, అని, ఈ చట్టం ద్వారా సామాన్య ప్రజలు రైతులకు భూ సమస్యల పరిష్కారానికి సరికొత్త విధానం అమలు చేస్తున్నట్లు తెలిపారు.కావున భూ సమస్యలు ఉన్న ప్రతి ఒక్క రైతు ఈ సదస్సులో తమ సమస్యలను లిఖితపూర్వకంగా ఇవ్వాల్సిందిగా కోరారు, క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చేయుటకు చర్యలు తీసుకుంటుందని



అన్నారు.రెవెన్యూ సదస్సులకు హాజరయ్యే లబ్ధిదారులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని దరఖాస్తు ఫారాలను ముందుగా అందించాలని ఆయన సూచించారు.

# రేషన్ పంపిణీలో ఇబ్బందులు రాకుండా ప్రభుత్వం వెంటనే తగు జాగ్రత్తలు తీసుకోవాలి...

**-పోకల వెంకటేశ్వర్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు**





(తెలంగాణ పత్రిక) జూన్5 గరిడేపల్లి:కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం కలిసి ఇస్తున్న రేషన్ పంపిణీలో ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోకుండా,ఒకేసారి మూడు నెలల రేషన్ ఇవ్వడం వలన వినియోగదారులకు సకాలంలో సరుకులు ఇవ్వకపోవడం వలన వినియోగదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన గరిడేపల్లి మండలం లోని చౌక ధరల దుకాణాలను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ అధికారులు ఇప్పటికైనా తగు చర్యలు తీసుకుని వినియోగదారులకు ఇబ్బందులు రాకుండా రేషన్ పంపిణీ చేయాలని అధికారులను కోరారు. రేషన్ పంపిణీలో మూడు నెలల బియ్యానికి ఆరు సార్లు తంబు చేయవల్సి రావటం వలన, కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న బియ్యానికి మూడుసార్లు,రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న బియ్యానికి మూడుసార్లు తంబు మొత్తం ఆరు తంబులు, ఆరు సార్లు బియ్యం కాంటా వేయవలసి రావటం వలన, ఒక్కో వినియోగదారుడికి, తంబులు వేయడానికే అరగంట సమయం, బియ్యం కాంటా వేయటానికి మరి కొంత సమయం పడుతోందని , ఒక్కోసారి సర్వరు పనిచేయటం వలన ఇంకా ఇబ్బందులు పడుతున్నారని, బియ్యం కొరకు ఇల్లు వదిలిపెట్టి, పనులను వదులుకొని రాత్రి 9 గంటల వరకు రేషన్ షాపులు వద్ద పడిగాపులు పడవలసి రావడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆయన అన్నారు. ఈ పద్ధతి వలన,సర్వర్ రాకపోవడం వలన రేషన్ డీలర్లు కూడా చాలా ఇబ్బందులు పడుతున్నారని మూడు నెలల రేషన్ కు కూడా ఒకే తంబు వేసే పద్ధతిని ఇచ్చి వినియోగదారుల ఇబ్బందులను, రేషన్ డీలర్ల కష్టాలను తీర్చాలని ఆయన ప్రభుత్వ అధికారులను కోరారు.

# ప్లాస్టిక్ నిర్మూలి ద్దాం పర్యావరణాన్ని రక్షిద్దాం





నర్సంపేట జూన్ 05 (తెలంగాణ పత్రిక) పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని వెంకటాపురం గ్రామపంచాయతీ నందు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో మండల స్పెషల్ ఆఫీసర్ జి అనసూర్య ఎంపీడీవో డాక్టర్ లెక్కల అరుంధతి పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడడం మనందరి బాధ్యత అందులో ముఖ్యంగా ప్లాస్టిక్ నివారణ చేయాలని పేర్కొనడం జరిగింది. అదేవిధంగా ఎంపీడీవో మేడం మాట్లాడుతూ ప్రతి ఇంటిని శుభ్రంగా ఉంచుకుంటూ తడి పొడి చెత్తను మీరు చేసి ట్రాక్టర్ నందు వేసి మీ ఇంటిని మీ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి తెలపడం జరిగింది అదేవిధంగా ప్రతి ఒక్కరూ ఐదు మొక్కలు నాటాలని చెప్పడం జరిగింది. తర్వాత ర్యాలీ నిర్వహించి గ్రామంలో ఉన్న కిరణం షాపుల వారితో మాట్లాడి మీ యొక్క బాధ్యతగా ప్లాస్టిక్ వాడకూడదు ప్రజల చేత వాడించకూడదని చెప్పడం జరిగింది అక్కడి నుండి స్మశాన వాటిక వద్దకు వెళ్లి మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీఓ దయ్యాల శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి యాదగిరి, హార్టికల్చర్ ఆఫీసర్ జ్యోతి, మార్కెట్ డైరెక్టర్ హింగే రామారావు, అంగన్వాడీ టీచర్స్ గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది

# హర్గర్ ఏక్ పెడ్ కార్యక్రమంలో మొక్కలు నాటిన నాయకులు...

సంగారెడ్డి జూన్ 5(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.. సంగారెడ్డి జిల్లా బిజెపి కార్యాలయంలో హర్గర్ ఏక్ పెడ్ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి, రాజేశ్వరరావు దేశ్ పాండే, జిల్లా ఉపాధ్యక్షులు ప్రతాపరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎడ్ల రమేష్, ప్రధాన కార్యదర్శి కొల్కూరు రాజశేఖర్ రెడ్డి, భూమన్న జిల్లా ప్రధాన అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి మాట్లాడుతూ. పర్యావరణాన్ని రక్షించుకోవడం మన యొక్క మానవత ధర్మం అని ప్రతి ఒక్కరూ ఒక్క మొక్కను నాటి దానిని సంరక్షించుకునే బాధ్యత చూసుకోవాలని ఆమె తెలియజేశారు. ఆ యొక్క మొక్క పెద్దగా



అయ్యేవరకు జాగ్రత్తలు పాటిస్తే పర్యావరణాన్ని కాలుష్యాన్ని మనం మనమే సాటిగా చెప్పుకునే స్థాయికి వస్తామని ఆమె తెలిపారు.

# భారతీయ జనతా పార్టీ వేములవాడ పట్టణ కార్యదర్శిగా బచ్చు వంశీకృష్ణ

**- నియామక పత్రాన్ని అందజేసిన పట్టణ అధ్యక్షులు డా.,రాపెల్లి శ్రీధర్.**

వేములవాడ, జూన్, 05, తెలంగాణ పత్రిక.వేములవాడ భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు శ్రీధర్ మాట్లాడుతూ పార్టీలో జాయిన్ అయినప్పటి నుంచి ఉత్సాహంగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నటువంటి జాతర గ్రౌండ్ కు సంబంధించిన బచ్చు వంశీకృష్ణకు ఈరోజు




బిజెపి పట్టణ కార్యదర్శి గా నియమించడం జరిగిందని తెలియజేశారు నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని తెలిపారు ఈ సందర్భంగా బచ్చు వంశీకృష్ణ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నాకు కార్యదర్శిగా అవకాశం కల్పించినందుకు పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ కి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి కి రాజన్న సిరిసిల్ల కాషాయ దళపతి ప్రతాప రామకృష్ణ కి పార్టీ సీనియర్ నాయకులు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. బిజెపి పార్టీ బలోపేతానికి అంకిత భావంతో సాయ శక్తుల కృషి చేస్తానని తెలియజేశారు.

## చిన్నారిని యశస్విని ఆశీర్వదించిన పీసీసీ సభ్యులు పెండెం రామానంద్



నర్సంపేట జూన్ 05 (తెలంగాణ పత్రిక)నర్సంపేట పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు బైరి సంధ్య-మురళీ దంపతుల కుమార్తె చిన్నారి బైరి యశస్విని నూతన వస్త్ర అలంకరణ కార్యక్రమానికి హాజరై చిన్నారిని యశస్విని ఆశీర్వదించిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ .ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాదాసి రవికుమార్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి మోటం రవికుమార్, 23వ వార్డు అధ్యక్షులు పెద్దపెల్లి శ్రీనివాస్, దామెర పూర్ణచందర్, సంగెపు తేజ, తదితరులు పాల్గొన్నారు..

## అదుపుతప్పి బోల్తా పడ్డ ట్రాక్టర్ వ్యక్తి మృతి



మల్లాపూర్ జూన్ 05 2025 (తెలంగాణ పత్రిక)మల్లాపూర్ మండల%శీ%లోని రాఘవపేట గ్రామం లో ట్రాక్టర్ బోల్తా పడి చెదలి ప్రవీణ్ అనే యువకుడు మృతి చెందాడు సమాచారం అందుకున్న స్థానికులు ట్రాక్టర్ను క్రింది నుండి శవాన్ని వెలికి తీశారు. సంఘటన స్థలంలో మృతుని కుటుంబ సభ్యుల రోదనలు మి న్నంటాయి.

## అట్టహాసంగా అమృత్ 2.0 వందరోజుల కార్యక్రమం



రాయికల్ జూన్ 5(తెలంగాణ ప్రతిక): అమృత్ 2.0 వందరోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని పెద్ద చెరువు కట్టపై పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ మాట్లాడుతూ అమృత్ 2.0 ద్వారా పర్యావరణ పరిరక్షణ,నీటి నిర్వహణ, పట్టణ అభివృద్ధికి ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నాం. ప్రజల భాగస్వాములై విజయవంతంగా కొనసాగిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ వెంకటి,మెప్మా డీఎంసీ సునీత,టీఎంసీ శరణ్య,మెప్మా ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గోహత్యను అరికట్టాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేసిన విశ్వహిందూ పరిషత్



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 5గోహత్యను అరికట్టాలని కోరుతూ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా సరిహద్దుల్లో ప్రత్యేక పోలీసు చేక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి గోవులను రవాణా చేస్తున్న వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని, రాష్ట్రంలో చట్టవిరుద్ధంగా కొనసాగుతున్న గోవధశాలలను తక్షణం మూసివేయాలని కోరుతూ జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఎవోకు వినతిపత్రం సమర్పించారు జగిత్యాల జిల్లా విశ్వహిందూ పరిషత్ నాయకులు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ,జిల్లా గోరక్ష ప్రముఖ్, భారత్ సురక్ష సమితి సభ్యులు విశ్వహిందూ పరిషత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ పట్టణంలో తిప్పాపూర్ లోని రాజన్న గోశాలను సందర్శించిన రాష్ట్ర ప్రభుత్వ విప్

**- గోశాలను పరిశీలించి, కోడెల ఆరోగ్య వివరాలు వైద్య అధికారులను అడిగి తెలుసుకున్నారు.**
**- పాల్గొన్న అలయ ఈఓ వినోద్, వైద్య అధికారులు.**



వేములవాడ, జూన్,05, తెలంగాణ పత్రిక. వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి గోశాలను సందర్శించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్. మాట్లాడుతూ,ఇటీవల కొన్ని కోడేలు అనారోగ్యంతో మరణించడం చాలా బాధాకరం.ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోడెల మరణల విషయంలో వాకబ్ చేసి రాష్ట్రస్థాయి అధికారులను పంపించడం జరిగింది.పశు సంవర్ధక శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్, ఆలయ ఈవో, సిబ్బందితో పాటు అన్ని విభాగాల అధికారులు గోవులను నిత్యం పర్యవేక్షణ చేస్తున్నారు. సీజనల్ వ్యాధులు వర్షా కాలం రావడంతో అందులో కొన్ని కోడెలకు లంపి స్కిన్ వ్యాధి వచ్చినట్లు పశుసంవర్ధక శాఖ అధికారులు చెప్పారు.16 మంది వైద్య సిబ్బంది కోడెలను పర్యవేక్షిస్తున్నారు.వైద్యధికారులు ఇచ్చిన సూచనలు సలహాలతో గోవులకు పచ్చి గడ్డి, ఇతర బలవర్ధకమైన ఆహార పదార్థాలను అందజేయడం జరుగుతుంది.కోడెల మృతి చాలా కలిసి వేసింది ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.ఇప్పటికే ఇంచుమించు 18 నుండి 20 కోడలు ఆనరోగ్యం భారీ నుండి కుదుటపడి ఆరోగ్యంగా ఉన్నట్టు తెలిపారు..భక్తులు కోడె మొక్కులు చెల్లించే క్రమంలో పాలు మరవని వాటిని, చిన్న కోడెలను సమర్పించడంతో కొద్ది ఇబ్బంది తలుచుతుందని అధికారులు చెప్పడం జరుగుతుంది.సువిశాలమైన ప్రదేశంలో గోశాల నిర్మాణం చేపడతాంప్రభుత్వం రంగారెడ్డి జిల్లాలో ని మొయినాబాద్ లో నిర్మించే గోషాల తరహాలో వేములవాడ లో విశాలమైన గోషాల నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పించారు.కోడె మోక్కు భక్తుల విశ్వాసానికి నమ్మకానికి ప్రతీక.రాజన్న ఆలయం,కోడెల పై రాజకీయం చేయడం మానుకోవాలిభవిష్యత్తులో గోశాలకు సంబంధించి ఎక్కడ ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.కోడెలను రైతులకు అందజేయడం జరుగుతోంది.మొదటి దశలో సుమారు 1000 కోడెలను రైతులకు పంపిణీ చేయడం జరిగింది.భక్తుల విశ్వాసాన్ని నమ్మకాన్ని కపడతాం.గోశాలలో జరిగే వాటిపై భక్తులు, ఇతరులు ఎలాంటి అపోహాలు పెట్టుకోకుడదు.భక్తులు సమర్పించిన కోడెలలో కొన్నింటికి లంపీ స్కిన్ వ్యాధి ఉండడంతో ఇతర కోడేలకు వ్యాపించినట్లు అధికారులు తెలిపారు.భక్తులు సమర్పించే నూతన కోడెలను పది రోజుల పాటు క్వారంటెన్ లో పెట్టీ తరవాత మిగితా వాటితో కలిపేల చర్యలు.రాబోవు రోజుల్లో సువిశాలమైన అత్యాధునిక గోశాల నిర్మాణానికి చర్యలు చేపడతాం.రాజన్న భక్తులకు శీఘ్రదర్శనం కలిగించే విధంగా ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం.భక్తుల



విశ్వాసానికి ప్రతీక అయిన కోడెల అంశాన్ని రాజకీయాలను చేయడం మానుకోవాలి.మీరు ఏమైనా సూచనలు సలహాలు ఇస్తే వాటిని స్వీకరించి ముందుకు పోతాం.ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటాం.

# భారతీయ జనతా పార్టీ పక్షాన ముసాయిదాను వ్యతిరేకిస్తున్న మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు



కరీంనగర్ టౌన్,జూన్6(తెలంగాణ పత్రిక)కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో బీజేపీ పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, ఎంఐఎం పార్టీ కక్షపూరితంగా కుట్ర చేసి, బలమైన ప్రతిపక్షం ఉన్నచోట వారు మాత్రమే లబ్ధి పొందడానికి డివిజన్లను విభజన చేశారని మండి పడ్డారు.ప్రజా క్షేత్రంలో కొట్లాడటం చేతకాక ప్రత్యర్థులను ఎదుర్కోలేక డీ లిమిటేషన్ పక్రియలో కుట్రలు చేశారని ద్వజమెత్తారు. కరీంనగర్ లో ఏ ఎన్నికలు వచ్చినా భారతీయ జనతా పార్టీ విజయం సాదిస్తుందని బీజేపి వైపే ప్రజలు ఉన్నారని భావించి ఎలాగైనా అడ్డుకోవాలని కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు కుట్రలకు తెరలేపారని నిప్పులు చెరిగారు. నగరపాలక సంస్థ అశాస్త్రీయంగా విడుదల చేసిన డివిజన్ల విభజన ముసాయిదాను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందంటేనే ఎంఐఎం అధికారంలోకి వచ్చినట్లేనని మండపడ్డారు. 2005 లో తొమ్మిది మంది ఎంఐఎం కార్పోరేటర్లు గెలిచేలా డివిజన్ల విభజన చేసి ఎంఐఎం పార్టీకి డిప్యూటీ మేయర్ పదవిని కట్టబెట్టిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని మండిపడ్డారు.దాని కొనసాగింపుగానే 2025 లో మళ్లీ ఎంఐఎం పార్టీకి మేయర్ పీఠం కట్టబెట్టే కుట్రలో భాగంగా కాంగ్రెస్ పార్టీ మరోసారి డివిజన్ల విభజను అశాస్త్రీయంగా చేయడం జరిగిందని అన్నారు. ఎంఐఎం పార్టీకి కరీంనగర్ కార్పోరేషన్ కట్టెబెట్టే కుట్ర కాంగ్రెస్ పార్టీ చేస్తుందని నిప్పులు చెరిగారు. ఈ మోసపూరిత చర్యను బారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఆక్షేపించడం జరుగుతుందని తెలిపారు. కరీంనగర్ లో జరిగిన అభివృద్ధి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికైన తర్వాతా స్మార్ట్ సిటీకి నిధులు తీసుకోచ్చి గత 5 సంవత్సరాల కాలంలో నగరాన్ని చాలా గొప్పగా అభివృద్ధి చేశారని అన్నారు. నగరం సుంధరంగా తయారైందన్న విషయం ప్రజల కళ్లకు కనబడుతుందని తెలిపారు. ఈ అభివృద్ధిని చూసి నగర ప్రజలంతా మళ్ళీ బండి సంజయ్ కుమార్ నేతృత్వంలో నగరపాలక సంస్థ ఉన్నట్లయితే ఇంగా గొప్పగా అభివృద్ధి చెందుతుందనే ఆశతో ప్రజలు బీజేపి వైపు చూస్తుంటే దాన్ని ఒర్వలేక తట్టుకొక కాంగ్రెస్ పార్టీ, ఎంఐఎం పార్టీ నాయకులు తెరచాటు ఒప్పందాలు పెట్టుకొని డివిజన్లను అశాస్తీయంగా విభజన చేసి నగర ప్రజలను మరో మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.స్మార్ట్ సిటీ నిధులే కాకుండా బండి సంజయ్ కుమార్ గారు గత ఐదు సంవత్సరాల కాలంలో అమృత్ పథకంలో రు 132 కోట్ల నిధులతో నగర ప్రజలకు ప్రతిరోజు మంచినీటి సౌకర్యం కల్పించింది కేంద్ర ప్రభుత్వం చొరవే అన్నారు. అదే విధంగా అమృత్ 2 పథకంలో విలీన గ్రామాలకు సంబంధించీ రూ 147 కోట్ల నిధులు తెచ్చి ప్రస్తుతం విలీన గ్రామాల ప్రజలకు త్రాగు అందించడానికి పనులు వేగవంతంగాకొనసాగుతున్నాయని తెలిపారు. ఇట్టి విషయాలను నగర ప్రజలు పూర్తిస్థాయిలోగమనిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వాల సహకారం నగర పాలక సంస్థకు లేకున్నా నిధులు మంజూరు చేయకున్న నగరం ఇంత గొప్పగాఅభివృద్ధి చెందింది అంటే అది కేవలం కేంద్ర మంత్రి బండి సజయ్ గారే కారణం అని ప్రజలు పూర్తి స్థాయిలో విశ్వసిస్తున్నారని కొనియాడారు. ప్రజలకు సేవలు అందించే కేంద్ర మంత్రిని ఎదో విదంగా సైడ్ ట్రాక్ చేయాలని డివిజన్లను వారికి అనుకూలంగా చేస్కోని భారతీయ జనతా పార్టని అడ్డుకునే కుట్ర చేస్తున్నారని అన్నారు. ఈ కుట్రలో భాగంగానే నగరపాలక సంస్థ డివిజన్ల డీ లిమిటేషన్ ప్రక్రియ అశాస్తీయంగా చేశారని మండి పడ్డారు. కరీంనగర్ లో ఏ సమస్య పరిష్కారం కావాలన్నా,ప్రజలకు మెరుగైన సేవలు అంశాలన్నా,మంచి సౌకర్యాలు కలగాలన్నా, భారతీయ జనతా పార్టీ వల్లే సాధ్యమన్నారు. ఏళ్ల తరబడి డంపు యార్డు కంపుతో ఇబ్బందులు పడుతూ అనారోగ్యాలకు గురౌతున్న నగరపాలక సంస్థ డంపింగ్ యార్డు సమస్య కూడ భారతీయ జనతా పార్టీ వల్లే సాధ్యమౌతుందని తెలిపారు. గత బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల పాలకవర్గంలో ఏనాడు డంపు యార్డును తొలగించాలనే ఆలోచన చేయలేదని నిప్పులు చెరిగారు. గత కొద్దిరోజుల క్రీతమే కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ గారు డంపు యార్డును సమూలంగా ప్రక్షాలన చేయాలని కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహార్ లాల్ కట్టర్ గారిని తీసుకొచ్చి డంపుయార్డు శాశ్వత పరిష్కారం చేసే ప్రయత్నం చేశారని గుర్తు చేశారు. త్వరలోనే కేంద్ర ప్రభుత్వం నుండి డంపు యార్డు ప్రక్షాలన కోసం నిధులు రావడం జరుగుతుందని తెలిపారు. దీంతో ఎంతొ కాలంగా ప్రజలు ఎదుర్కుంటున్న సమస్య పరిష్కారం కాబోతుందని తెలిపారు. కరీంనగర్ లోని రైల్వే స్టేషన్ ను గొప్పగా అధునీకరించి ప్రజలకు సౌకర్యం కలిగిందంటే దానికి కారణం బండి సంజయ్, భారతీయ జనతా పార్టే కారణం. ఇవన్ని చూసి ఒర్వలేక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంఐఎం పార్టీతో పొత్తు పెట్టుకొని డివిజన్లను విభజన చేశారని తెలిపారు. అశాస్త్రీయంగా, అసంబందంగా చేసిన డివిజన్ల విభజనను జిల్లా కలెక్టర్, కమీషనర్లు మార్చేందుకు చొరవ తీస్కోవాలని డిమాండ్ చేశారు. ఎక్కడెక్కడైతే కుట్రలకు తెరలేపారో అక్కడ న్యాయబద్ధంగా, చట్టబద్ధంగా డీ లిమిటేషన్ చేసి ప్రజల ముందు ఎన్నికలకు పోవాలని డిమాండ్ చేశారు. అధికారులను అడ్డం పెట్టుకొని కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు కుట్రలు చేస్తూ భారతీయ జనతా పార్టీ విజయాన్ని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్, ఎంఐఎం,పార్టీలు ఎన్ని కుట్టలు చేసిన, అడ్డుకోవాలని ప్రయత్నం చేసినా,నగర ప్రజల మద్దతుతో బల్దీయాలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేయడం ఖాయం అన్నారు. బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలను కలుపుకొని కాంగ్రెస్ పార్టీ ఎన్ని కుట్రలకు తెరలు లేపినా బండి సంజయ్ కుమార్ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ విజయాన్ని ఎవరు అడ్డుకోలేరని అన్నారు. కుట్రలు కుతంత్రాలకు తెరదింపి డివిజన్ల విభజనను శాస్త్రీయ బద్దంగా చట్టబద్ధంగా బౌండరీలను, ఓటర్లను పరిగణలోకి తీస్కోని మళ్లీ డీ లిమిటేషన్ ప్రక్రియను చేయాలని డిమాండ చేశారు. డివిజన్ల విభజన విభజన విషయంలో ఎక్కడైతే తప్పులు జరిగాయో వాటి పై భారతీయ జనతా పార్టీ తరుపున జిల్లా కలెక్టర్, కమీషనర్ ఉన్నతాధికారులకు వినతిపత్రం అందజేస్తామని తెలిపారు.ఈ సమావేశంలో భారతీయ జనతా పార్టీ నాయకులు మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిల్లపు రమేష్, మాజీ ఎంపీపీ వాసాల రమేష్, పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ కుమార్, అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు చొప్పరి జయశ్రీ, రాపర్తి విజయ, వంగల పవన్ కుమార్, కాసర్ల ఆనంద్ కుమార్, దుర్షేద్ అనుప్, బండ రమణారెడ్డి, తాడేపు చంద్రమౌళి, కొండపల్లి సతీష్, కొలిపాక శ్రీనివాస్, నాయకులు లోకేష్, శ్రీనివాస్, కార్యకర్తలు పాల్గొన్నారు

# మన ఊరు మన అంగన్వాడి...

డోర్నకల్ జూన్ 5 (తెలంగాణ పత్రిక) మన ఊరు మన అంగన్వాడి బడిబాట కార్యక్రమాన్ని చిన్నారుల జీవితానికి పూలబాట అవుతుందని అంగన్వాడి టీచర్ కుమ్మరి కుంట్ల జ్యోతి తెలిపారు. గురువారము మరిపెడ మండలం స్టేజి తండా గ్రామ పంచాయతీలోని కుడియ తండ గ్రామంలో కొనసాగుతున్న అంగన్వాడి కేంద్రం టీచర్ కుమ్మరికుంట్ల జ్యోతి ఆధ్వర్యంలో అంగన్వాడి బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బడిబాట కార్యక్రమంలో చిన్నారులు తల్లిదండ్రులు, గ్రామ పెద్దలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అంగన్వాడి కేంద్రాలలో రెండు సంవత్సరాల నుంచి ఐదేళ్లలోపు బడియుడు పిల్లల్ని తప్పకుండా అంగన్వాడి కేంద్రాలకు పంపాలని నినాదాలు చేస్తూ ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంగన్వాడి కార్యకర్త జ్యోతి మాట్లాడుతూ చిన్నారులకు మానసిక ,శారీరక వృద్ధి ,వ్యాధి నిరోధక టీకాలు ఆరోగ్య పరీక్షలు పౌష్టికాహారం ఆటపాటలతో కూడిన విద్యా సమహిక అక్షర అభ్యాసాలు ,పాలు గుడ్డు ఒక పూట సంపూర్ణ ఆహారం తమ అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు అందిస్తున్నమని తెలిపారు. తల్లితండ్రులు అంగన్వాడి కేంద్రాలను సద్విని మనం చేసుకోవాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. అంగన్వాడీ బడిబాట కార్యక్రమం ద్వారా చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో చిన్నారుల తల్లులు అంగన్వాడి టీచర్ కుమ్మరి కుంట్ల జ్యోతి గ్రామస్తులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## కాంట్రాక్టు ఉద్యోగుల పెండింగ్ వేతనాలను చెల్లించాలి



ఆసిఫాబాద్, జూన్ 05( తెలంగాణ పత్రిక) ఎన్ హెచ్ ఎం లో కాంట్రాక్టు మరియు ఔట్సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న ఉద్యోగులకు మే నెల వేతనంతో పాటు పెండింగ్ లో ఉన్న పి ఆర్ సి డబ్బులను వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి భోగే ఉపేందర్ డిమాండ్ చేశారు గురువారం ఎన్ హెచ్ ఎం ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఆసిఫాబాద్ లోని డి ఎం హెచ్ ఓ కార్యాలయ సూపర్డెంట్ షఫీ యుద్దీన్ కు వినతి పత్రం అందించారు ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ ఎన్ హెచ్ ఎం లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు పనికి తగిన క్యాడర్ ఫిక్స్ చేసి సమానమైన బేసిక్ వేతనాన్ని అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించి హెల్త్ కార్డ్స్ హెల్త్ ఇన్సూరెన్స్ ఉద్యోగి కుటుంబ సభ్యులందరికీ వర్తింపచేయాలని డిమాండ్ చేశారు మహిళా ఉద్యోగులకు 180 రోజుల ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని ప్రతినెల 1వ తేదీన వేతనాలు ఇవ్వాలని అన్నారు ఎన్ హెచ్ ఎం లోని కాంట్రాక్టు మరియు అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాల పెంపుదల గురించి కమిటీ వేశారు కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పడి 17 నెలలు గడుస్తున్న ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడం లేదని విమర్శించారు ప్రభుత్వం స్పందించి ఇప్పటికైనా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు తాళ్ల పెల్లి దివాకర్ ఉపాధ్యక్షుడు పిడుగు శంకర్ ఎన్ హెచ్ ఎం జిల్లా ఉపాధ్యక్షుడు ముస్తాక్ పాల్గొన్నారు

## అటవీశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ



రాయికల్ జూన్ 5(తెలంగాణ ప్రతిక):జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని చింతలూరు గ్రామంలోని అటవీ ప్రాంతం వరకు కొనసాగింది తదుపరి అటవీ అధికారులు మరియు గ్రామస్తులు, స్కూల్ విద్యార్థులతో కలిసి అటవీ ప్రాంతంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా రాయికల్ రేంజ్ ఆఫీసర్ టీ భూమేష్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అనేది అందరి బాధ్యతని మరియు ప్లాస్టిక్ నిర్మూలన గురించి విద్యార్థులు, గ్రామస్తులలో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో చింతలూరు సెక్షన్ ఆఫీసర్ ఎస్ మల్లన్న ,బీట్ అధికారులు రమణారెడ్డి, పాష, చంద్రశేఖర్, ఇలియాస్ ,కవిత, విజయ మరియు గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా నిధులను వెంటనే రైతుల ఖాతాలో జమచేయాలి...



**- రైతు సంఘం జిల్లా సహాయ కారదర్శి చెల్పూరి రాము.**

హుజురాబాద్ జూన్ 05 (తెలంగాణ పత్రిక)గురువారం రోజున తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కారదర్శి చెల్పూరి రాము. ఇల్లంతకుంటలో మాట్లాడుతూ ఈ సంవత్సరం ముందస్తు వర్షాలు పడటంతో వానాకాలం పంటలు వేయడం ప్రారంభమైంది. రైతులకు పెట్టుబడి కి డబ్బులు ఇప్పుడు అవసరం కాబట్టి తక్షణం రైతు భరోసాను రైతుల ఖాతాలో జమ చేయాలని రాము డిమాండ్ చేశారు. ఈ పథకాన్ని 2024 వానకాలం సీజన్ లో ఇవ్వలేదు ఎకరంకు రూ. 7,500 ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం రూ.6000లకు తగ్గించిది అన్నారు. 2025 యాసంగి సీజన్ లో 53.4 లక్షల మందికి రూ.4.366ల కోట్లు 72 లక్షల ఎకరాలకు మాత్రమే చెల్లించారు. ఆ తర్వాత చెల్లింపులు చేయలేదు అని అన్నారు. 2025' 26 సంవత్సరానికి వానకాలం సీజన్ ప్రారంభంమౌతున్నది. ఈ వానకాలానికి 70 లక్షల మంది రైతులకు రూ.7,320 కోట్లు రైతు భరోసా కింద చెల్లించాలి. అప్పుడే రైతులు తమ పంటలకు విత్తనాలు, ఎరువులు,కొనుగోలు చేస్తారని అన్నారు.

# సమస్యల పరిష్కార వేదికలుగా రెవెన్యూ సదస్సులు

**-కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 05: రెవెన్యూ సంబంధిత భూ సమస్యల పరిష్కారానికి భూభారతి రెవెన్యూ సదస్సులు వేదికలుగా నిలువాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. రుద్రూర్ మండలం రాణంపల్లి, సాలూర మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులను కలెక్టర్ సందర్శించారు. అర్జీదారుల సమస్యలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, వాటిని ఆన్లైన్ లో నమోదు చేస్తున్నారా? అని అధికారులను ఆరా తీశారు. వివరాల నమోదులో తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. స్వీకరించిన దరఖాస్తులకు రసీదులు అందించాలని, సంబంధిత రిజిస్టర్లలో వివరాలు రాయాలని ఆదేశించారు. దరఖాస్తుల స్వీకరణ, హెల్ప్డెస్క్ లను, రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. సమస్యల వారీగా అర్జీలను విభజిస్తూ, పక్కాగా రికార్డులను పొందుపర్చాలని అన్నారు. తహసీల్దార్ స్థాయిలో పరిష్కరించదగిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అన్నారు. జూన్ 20వ తేదీ వరకు అన్ని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నామని, భూ సమస్యలున్న ప్రజలు ఈ సదస్సులకు హాజరై దరఖాస్తులు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. సదస్సులలో ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తును స్వీకరించాలని, సానుకూలంగా ఉన్న సమస్యలను సాధ్యమైనంత వరకు అక్కడికక్కడే పరిష్కరించాలని సూచించారు. ఒకవేళ సమస్యను పరిష్కరించేందుకు నిబంధనలు అంగీకరించని పక్షంలో దరఖాస్తుదారుడికి ఆ విషయాన్ని స్పష్టంగా అర్థమయ్యే రీతిలో తెలియజేయాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ దరఖాస్తుదారులను పదేపదే తిప్పుకోకూడదని, సదస్సులో అర్జీలు అందించేందుకు వచ్చే వారితో సున్నితంగా వ్యవహరించాలని రెవెన్యూ బృందాలకు హితవు పలికారు. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, పూర్తి రికార్డుల ఆధారంగానే వాటిని పరిష్కరించాలని సూచించారు. ఈ రెవెన్యూ సదస్సులు ముగిసిన మీదట క్షేత్రస్థాయిలో విచారణ జరపాల్సి ఉంటుందని, దీనిని దృష్టిలో పెట్టుకొని వివరాల నమోదులో తప్పిదాలకు తావు లేకుండా చూడాలన్నారు. అర్హులైన వారికి పూర్తి న్యాయం జరిగేలా సానుకూల దృక్పథంతో పని చేయాలని, అప్పుడే భూభారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణకు సార్థకత చేకూరి, భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, సంబంధిత రెవెన్యూ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# ప్రతిరోజు గ్రామాలను సందర్శిస్తూ విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థను మరింత పట్టిష్టం చేయాలి

**- గంజాయి, పశువుల అక్రమ రవాణా, గ్యాంబ్లింగ్ లాంటి వాటిని అరికట్టాలి.**
**- పోలీస్ స్టేషన్లో రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఉండాలి.**
**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.**





తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- జూన్ 05 :- బక్రీద్ పండుగ సందర్భంగా సిబ్బంది పోలీస్ స్టేషన్లలో అప్రమత్తమై ఉండాలి.మండల పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పట్టిష్టమైన చర్యలు చేపట్టాలి.రానున్న గ్రామపంచాయతీ ఎలక్షన్లకు ప్రతి ఒక్క సిబ్బంది పూర్తి సంసిద్ధులై ఉండాలిమహారాష్ట్ర తో సరిహద్దుతో ఉన్న భీంపూర్ మండల పోలీస్ స్టేషన్ జిల్లా ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేసే పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సరిహద్దులు ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా జైనథ్ మండలం పిప్పర్ వాడ చెక్పోస్ట్ ను జిల్లా ఎస్పీ పరిశీలించడం జరిగింది. చెక్పోస్ట్ గుండా అక్రమంగా పశువుల రవాణా జరగకుండా నిరోధించాలని, 24 గంటలు వాహన తనిఖీలు నిర్వహిస్తూ ఉండాలని సూచించారు. జిల్లాలో బక్రీద్ సందర్భంగా ఎనిమిది చెక్పోస్టులను ఏర్పాటు చేసి పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. రానున్న గ్రామ పంచాయతీ ఎలక్షన్లకు ప్రతి ఒక్కరూ పూర్తి సంసిద్ధులై ఉండాలని తెలిపారు. గ్రామాలను సందర్శిస్తూ విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థను మరింత పటిష్టం చేయాలి. గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ఎలాంటి సమస్యలకైనా జిల్లా పోలీసు యంత్రాంగం డయల్ 100 ద్వారా అందుబాటులో ఉంటుందని తెలియజేయాలన్నారు. సైబర్ క్రైమ్ బారిన పడకుండా అవగాహన కల్పించాలన్నారు, గంజాయి మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకూడదని తెలియజేయాలన్నారు. మహిళలు చిన్నపిల్లల రక్షణకై షీ టీం బృందాలు అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అందజేస్తాయని తెలియజేయాలన్నారు. గ్రామాలలో గంజాయి, దేశి దారు, పశువుల అక్రమ రవాణా ఇసుక అక్రమ రవాణా లాంటివి జరగకుండా పటిష్టమైన గస్తీ నిర్వహిస్తూ అరికట్టాలని సూచించారు. విధులలో ఉన్న పోలీసు సిబ్బందికి ఆటంకపరిచే వారిపై కఠిన చర్యలు తీసుకుంటూ కేసులు నమోదు చేయాలని తెలిపారు. రాత్రి సమయాలలో ఫింగర్ ప్రింట్ డివైస్ ద్వారా అనుమానితులను గుర్తించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో ఉండే రికార్డుల ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఎలాంటి పెండెన్సీ లేకుండా చూడాలన్నారు. తదుపరి పోలీస్ స్టేషన్లో నమోదైన కేసులు వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్లో సిబ్బంది చేసే విధులు పట్ల క్రమశిక్షణ సమయపాలన తప్పనిసరిగా పాటించాలని సూచించారు. తదుపరి పోలీస్ స్టేషన్ కి కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జైనథ్ సిఐ డి సాయినాథ్, బీన్పూర్ ఎస్సై బి పీర్ సింగ్ నాయక్, పోలీస్ స్టేషన్ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ జ్ఞాన సరస్వతి మాత 7వ వార్షికోత్సవం



ధర్మసాగర్ జూన్ 5 (తెలంగాణ పత్రిక): చిన్న పెండ్యాల నుండి ప్రఖ్యాత చిల్పూరు శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి దేవస్థానమునకు వెళ్లే మార్గంలో గిర్ని తండా మాతా నగర్ రాయ గూడెం ధర్మసాగర్ మండలం లో బ్రహ్మశ్రీ వాస్తు బ్రహ్మ రామగిరి సోమలింగం ఆచార్య సోమలక్ష్మి దంపతులు కుమారుడు కోడలు పుష్పక్ చారి భవ్య శ్రీ దంపతులు మనవడు మనమరాలు హర్షిల్ జశ్విక లచే నిర్మింపబడి రెండవ బాసర పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్నటువంటి శ్రీ జ్ఞాన సరస్వతి మాత ఆలయ ఏడవ వార్షికోత్సవం గురువారం ఘనంగా అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా శ్రీ జ్ఞాన సరస్వతి మాత ఆలయ ప్రధాన అర్చకులు ఎర్రోజు వీరన్నాచార్యులు చే గణపతి పూజ అమ్మవారికి అభిషేకం పూర్ణావతి హెూమం అన్నదానం కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు ఎర్రోజు వీరనాచార్యులు మాట్లాడుతూ శ్రీ జ్ఞాన సరస్వతి మాత ఆలయంలో సంవత్సరం పొడవునా భక్తులకు అన్న ప్రసన్న అక్షరాభ్యాసం నామకరణ క్రతువులు నిర్వహించడం జరుగుతుందని దానితోపాటు ఇంజనీరింగ్ డిగ్రీలు విదేశాలకు వెళ్లి చదువుకోవాలనే విద్యార్థులు సైతం సరస్వతీమాత దేవాలయంలో మనసులో తమ కోరికలు తలచుకునీ మొక్కుకుంటే తీర్చుకునే అవకాశం ఉందని కనుక భక్తులు అధిక సంఖ్యలో శ్రీ జ్ఞాన సరస్వతి మాత ఆలయం సందర్శించి సరస్వతీ మాత కృపా కటాక్షములకు పాత్రులు అవ్వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు భక్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉంచాలి





**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ఏటూరునాగారం(ములుగు) జూన్5 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:ఖరీఫ్ సీజన్ లో రైతులు సాగు చేసేందుకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను సరిపోను విత్తన, ఎరువులు, పురుగుమందుల దుకాణాలలో అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్దివాకర టి.ఎస్.అన్నారు. గురువారం జిల్లా కేంద్రం లోని లక్ష్మి ఫర్టిలైజర్స్, ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విత్తన, ఎరువులు, పురుగు మందుల నిల్వలు, విక్రయాలకు సంబంధించిన రికార్డులు, బిల్లు బుక్కులు, లైసెన్స్ ను కలెక్టర్ తనిఖీ చేశారు. గోదాములో నిల్వ చేసి ఉన్న విత్తనాలు, ఎరువులు, మందులను కలెక్టర్ పరిశీలించారు. ఈ-పాస్ మిషన్ వినియోగం గురించి విత్తన, ఎరువుల దుకాణాదారులను అడిగి తెలుసుకున్నారు. దుకాణాలలో విత్తన, ఎరువులు, పురుగు మందుల నిల్వలకు సంబంధించిన స్టాక్ బోర్డులను పరిశీలించారు.పత్తి విత్తన ప్యాకెట్లకు ఉన్న లేబుల్స్ ను పరిశీలించారు. అదేవిధంగా పత్తి విత్తనాలకు సంబంధించి ఎన్ని రకాలు నిల్వ ఉన్నాయి,ఏ రకం ఎక్కువగా విక్రయిస్తున్నారనే వివరాలను దుకాణదారులను అడిగి తెలుసుకున్నారు. దుకాణంలో నిల్వల వివరాలను ప్రతిరోజు వ్యవసాయ శాఖ అధికారులకు అందించాలనిసూచించారు.ఈ సందర్భంగా దుకాణంలో పత్తి విత్తనాలు కొనుగోలుకు వచ్చిన రైతును ఎన్ని సంవత్సరాల నుండి ఈ షాపు లో విత్తనాలు కొనుగోలు చేస్తున్నారు, విత్తనాల నాణ్యత ఏవిధంగా ఉంది, రసీదు ఇస్తున్నారా అని అడిగి తెలుసుకొన్నారు. విత్తన కొనుగోలు రసీదులు జాగ్రత్త గా పొందుపరచుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి పరమేశ్వర్, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలు





చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జన్మదినం సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొండన్నపల్లిలోని సహస్ర లింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిజన్మదిన వేడుకలను గంగాధర మండలంలోని మధురానగర్ చౌరస్తాలో ఎమ్మెల్యే పేరు రాసి ఉన్న భారీ కేకును కట్ చేశారు.అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.అలాగే మహిళా విభాగం ఆధ్వర్యంలో గంగాధర లోని ఎమ్మెల్యే ప్రజా కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా మండలంలోని 33 గ్రామాల్లోని నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ చేసిన నాయకులు




తెలంగాణ పత్రిక జూన్ 05 మొగుడంపల్లి మండలంలో ఇందిరమ్మ ఇంటి పట్టాలను పంపిణీ చేయడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో మండల ప్రెసిడెంట్ మక్సూద్ కాంగ్రెస్ యువ నాయకులు విష్ణ వర్ధన్ గ్రామపంచాయతీ కార్యదర్శి మారుతి గారు,మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది

## పండగపూట విషాదం మృతి చెందిన డ్రైవర్ శ్రీను



వనపర్తి జిల్లా ఆత్మకూరు తెలంగాణ పత్రిక జూన్ 5 ఆత్మకూర్ మున్సిపాలిటీ పరిధిలోని వినాయక నగర్ లో డ్రైవర్ శ్రీనివాసులు వనపర్తి పట్టణం రాయగడ్డకు చెందిన వ్యక్తి బొడ్రాళ్ల పండగను పురస్కరించుకొని వారింటికి వచ్చి గురువారం ఉదయం ఆకస్మికంగా పడిపోవడంతో ఆత్మకూరు ప్రభుత్వాసుపత్రికి తరలించడంతో వైద్యాధికారులు పరిశీలించి మృతి చెందినట్లు తెలిపారు మృతుడికి భార్య ఇద్దరు ఆడపిల్లలు ఉన్నట్లు తెలిసింది పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

## అనంతపల్లి గ్రామంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పుట్టినరోజు వేడుకలు



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జూన్, 05) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం అనంతపల్లి గ్రామంలో చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం, పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేయడం జరిగింది అలాగే ఎమ్మెల్యే కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ టపాసులు పేల్చి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం లో తాజా మాజీ సర్పంచ్ వంగపల్లి సత్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి అల్వాల ధర్మయ్య, కాంగ్రెస్ పార్టీ మండల సోషల్ మీడియా జాగిరి వెంకటేష్ గౌడ్, గంగాధర లక్ష్మణ్, గంగినేని కరుణాకర్, జాగిర్ రమేష్, ఏమున్న రమేష్, జాగిరి తిరుపతి, ప్రజలు, యువకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ..



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జూన్, 05) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం వెంకటరావుపల్లి గ్రామానికి చెందిన పెంతల లచ్చిరెడ్డి మల్లవ్వ, కుమారుడు పెంతల శివతేజ ఆమని నూతన వధూవరులను మాజి ఎమ్మెల్యే సుంకే రవిశంకర్,స్థానిక బిఆర్ఎస్ నాయకులు బోయినిపల్లి మండల మాజీ వైస్ ఎంపీపీ కొనుకటీ నాగయ్య, వెంకట్రావుపల్లి గ్రామ మాజీ సర్పంచ్ బూర్గుల నందయ్య, కూస రవీందర్, పూదరి ఆంజనేయులు, ఉప సర్పంచ్ మేడిద మల్లయ్య, పెంతల చంద్రయ్య, కూస ఆంజనేయులు, బాదే రాజయ్య, బూర్గుల మహేందర్, చింతకుంట లింగయ్య, కొనుకటి బాల్ రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ కమల్ గౌడ్, అనుముల దేవయ్య, తో కలిసి ఆశీర్వదించడం జరిగింది

# కార్మికుల సంక్షేమము అధికారులు గుర్తించిన నాడే వారి జీవితాల్లో వెలుగులు నింపిన వారవుతారు

### -టి బి ఎన్ ఆర్ కే ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిన్నారపు మహేందర్

ధర్మసాగర్ జూన్ 5 ( తెలంగాణ పత్రిక): కార్మికుల సంక్షేమము అధికారులు గుర్తించిన నాడే వారి జీవితాల్లో వెలుగులు నింపిన వారవుతారని శ్రమ శక్తి అవార్డు గ్రహీత టీబిఎన్ఆర్ కే ఎస్ ఆర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిన్నారపు మహేందర్ అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మిక సస్యలపై గత నెల 26తారీఖున ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి వినతి పత్రం ఇవ్వడానికి వెళ్తున్న టి బి ఎన్ ఆర్ కె ఎస్ రాష్ట్ర అధ్యక్షులు ధరిపెల్లి చంద్రం అన్ని జిల్లాలలో కార్మిక నాయకులను ఆరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లో పెట్టారని అయినా కూడా సుమారు 50 మంది కార్మికులతో కలిసి వెళ్లగా పోలీసులు అడ్డగించి మా విషయం పూర్తిగా అర్థం చేసుకొని పోలీస్ వారు అనుమతించి వినతి పత్రం సీఎం పి ఏ కు ఇవ్వడానికి సహకరించారని మూడు రోజులలో సిఎం ను కలవడానికి సమయం ఇస్తామన్నారని యిప్పటికీ పది రోజులు కావస్తున్నా ఇప్పటి వరకు కార్మికుల ఊసేత్తడం లేదన్నారు.కార్మికులంతా ఏకమై పోరాడాలన్నారు. ముఖ్య మంత్రి మా సమస్యలను పరిష్కరించాలని కార్మికుల కోసం ప్రమాద బీమా పదిలక్షలు పెన్షన్ సౌకర్యం ఐదువేల రూపాయలు ఇస్తామని అన్నారనీ సంక్షేమ బోర్డు నుండీ ఇవ్వాలని ముఖ్య మంత్రి కోరుకుంటున్నామని అసంఘటిత కార్మికులు అంతస్తుల కోద్ధి అందమైన భవనాలు నిర్మిస్తూ ఆ నిర్మాణాల ద్వారా వస్తున్న 1 శాతం సెస్సు ద్వారా జమవుతున్న వేల కోట్ల రూపాయలు నిధి కార్మికుల కుటుంబాలకు ఆసరాగా నిలబడుతున్నదని ఆ విధంగా ఏర్పడిన ఆ నిధి నుండి కార్మికుల కుటుంబాల సంక్షేమం కోసం ఒకవేళ కార్మికుడు ఏదైనా ప్రమాదవశాత్తు చనిపోయిన అంగవైకల్యం ఏర్పడిన ఆ కుటుంబానికి అండగా ఉండాలన్న ఉద్దేశంతో ఆ కుటుంబానికి అందజేసే విధంగా కార్మిక చట్టాలను రూపొందించుకోవడం జరిగిందని కార్మిక శాఖ నుండి కార్మికులకు రావాల్సిన సంక్షేమ పథకాలకు చెందిన లబ్ధి నేరుగా లబ్ధిదారులు ఖాతాకి బదిలీ చేయడం ద్వారా ఈ పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయడం జరిగేదనీ కానీ గత పది సంవత్సరాల కాలంలో కార్మిక శాఖలోని నిధులను ఇతర శాఖలకు మళ్లించడం ద్వారా సంక్షేమ పథకాల లబ్ధికి చేసుకున్న దరఖాస్తులకు నగదు జమ చేయడం కోసం నిధులు లేకపోవడం వల్ల తీవ్ర జాప్యం ఎదుర్కోవడం జరుగుతుందని ఉన్న కొద్దిపాటి నిధులను కొందరు



దరఖాస్తుదారులకు మంజూరు చేయడం.వారు నిజమైన కార్మికులు కాకపోవడం దళారుల ద్వారా దరఖాస్తు చేయబడిన దరఖాస్తులకు మాత్రమే సంక్షేమ పథకాల నిధులు జమ కావడం జరిగిందని నిజమైన కార్మికులకు లభించని సంక్షేమము పథకాలు తమ బాధ్యతగా అధికారులు గుర్తించిన నాడే ఏ ఆధారం లేని ఆసంగటిత కార్మికుల కుటుంబాల్లో వెలుగులు నింపిన వారవుతారనీ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గంధమల ప్రాజెక్టును 3 టీఎంసీల సామర్థ్యం పెంచాలి

### - కల్తీ విత్తనాలు,ఎరువులు, పురుగుమందులను అరికట్టాలి
### - కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా వినతి పత్రం

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 05 (తెలంగాణ పత్రికఖరీఫ్ సీజన్ లో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, కల్తీ విత్తనాలు, ఎరువులు,పురుగుమందులను అరికట్టాలని, బ్యాంకు రుణాలు ఇవ్వాలని కోరుతూ యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ కార్యాలయం ముందు ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి మెమోరండం అందజేశారు.ఈ సందర్భంగా ఎ ఐ కె ఎం ఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి ,యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు కళ్లెపు అడవయ్య ,బేజాడి కుమార్, లు పాల్గొని మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమైంది. రైతాంగం సాగుకు సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఖరీఫ్ సీజన్ కు సంబంధించిన రైతాంగ సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ఉంది. వ్యవసాయ శాఖ అధికారులు ఎలాంటి వ్యవసాయ ప్రణాళిక లేకుండా గత ఐదు సంవత్సరాల నుండి కొనసాగిస్తున్నారు. దీనితో రైతాంగం ఏ భూములలో ఏమీ పంటలు వేయాలో తెలియక గందరగోళ పరిస్థితిని ఎదుర్కొంటున్నారు.అదేవిధంగా మార్కెట్లో నకిలీ విత్తనాలు, ఎరువులు,పురుగు మందులు ఉండటంతో రైతాంగం కొనుగోలు చేసి మోసపోతుంది.సంవత్సరంలో కనీసం ఐదు నుండి ఆరు లక్షల ఎకరాల వరకు దిగుబడి తగ్గి నష్టపోతున్నారు. రైతాంగంకు కావలసిన విత్తనాలను 20 శాతం



మాత్రమే ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా అందజేస్తుంది. దీనిని ఆసరాగా చేసుకొని ప్రైవేట్, కార్పొరేట్ కంపెనీలు విచ్చలవిడిగా నాణ్యతలేని విత్తనాలను ఉత్పత్తి చేస్తున్న వీటిపై రైతాంగం ఆధారపడుతున్నారు. నాణ్యమైన విత్తనాలను రైతాంగానికి అందించాలని,కల్తీ విత్తనాలను అరికట్టాలని,విత్తనాలపై కార్పొరేట్, బహుళ జాతి కంపెనీల ఆధిపత్యమును అరికట్టాలని తెలియజేస్తున్నాం.2014 నుండి విచ్చలవిడిగా రాజకీయ పార్టీలు రుణమాఫీలా ప్రకటనలు చేయడంతో బ్యాంకు లు రైతాంగానికి రుణాలు ఇవ్వడంలో వెనకబడుతున్నాయి.కావున బ్యాంకు రుణాలను ఇవ్వాలని ప్రభుత్వాలు మొరపెట్టుకున్న బ్యాంకులు రుణాలు ఇవ్వడం లేదు.చిన్నా,సన్న కారు రైతులందరితోపాటు భూములు ఉన్న రైతులందరికీ బ్యాంకు రుణాలు ఇవ్వాలని, కౌలు రైతులతో పాటు మొత్తం రైతంగానికి ఖరీఫ్ సీజన్ లో ఎరువులు, విత్తనాలు, పురుగుమందులతో పాటు బ్యాంకు రుణాలు, వ్యవసాయ పరికరాలు



ఇవ్వాలని కోరుతున్నాము.ఎస్సీ, ఎస్టీ రైతులకు ఉచితంగా ఇవ్వాలని, ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకాన్ని తెలంగాణలో అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్ జనార్ధన్,ఎ ఐ కె ఎం ఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు మామిడాల సోమయ్య , ఉపాధ్యక్షులు చిరబోయిన రాజయ్య, మామిడాల బాల మల్లేష్, సహాయ కార్యదర్శి పిన్నపు రెడ్డి రాఘవరెడ్డి,తమ్ముడి అంజయ్య,కోశాధికారి బర్మబాబు , జిల్లా నాయకులు ఇక్కిరి సహదేవ్, ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి గడ్డం నాగరాజు,పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి ఆర్ సీత,పి వై ఎల్ జిల్లా కోశాధికారి పగడాల శివ, డివిజన్ నాయకులు బుడిగె లక్ష్మయ్య,సమర సింహారెడ్డి,భూష శ్రీశైలం,బడికే ఉపేందర్,ఇక్కిరిసిద్ధులు,గడ్డం మంకయ్య కుర్రి మార్కండేయ,గోరుగంటి ముత్యాలు,సుంచు రాములు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల పొట్ట నింపడమే బిజెపి లక్ష్యం...

### - వర్షాకాలం దృశ్య ముందస్తుగా మూడు నెలల ఉచిత రేషన్ పంపిణీ
### - బిజెపి మండల ఆధ్యక్షుడు కోడె రమేష్



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 5రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ వర్షాకాలం ని దృష్టిలో పెట్టుకొని వచ్చే మూడు నెలలకు ఒకేసారి రేషన్ బియ్యం ఇయ్యడాన్ని సంతోషిస్తూ ఈరోజు మండల ప్రజల తరఫున భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు కోడె రమేష్ ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ కి రేషన్ షాప్ లబ్ధిదారుల చేత ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ పాలాభిషేకం చేశారు లబ్ధిదారులు మోడీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు గంటా అశోక్ మాట్లాడుతూ వన్ నేషన్ వన్ రేషన్ అనే కార్యక్రమం పెట్టి పేద ప్రజలు దేశంలో ఎక్కడైనా రేషన్ తీసుకుని వెసులుబాటు కలిగించిందే కాక ఇప్పుడు మరొక అడుగు ముందుకేసి పేద ప్రజలు ఉపవాసం ఉండొద్దని ఉద్దేశంతోనే వర్షాలను దృష్టిలో పెట్టుకొని దేశ ప్రజలందరికీ ముందుగానే మూడు నెలలకు సరిపడా రేషన్ ఇస్తున్నారు దేశంలో ఎన్ని సమస్యలు ఉన్నా కూడా దేశం పైకి ఉగ్ర దాడులకు దిటైన సమాధానం ఇస్తూనే దేశ ప్రజలను కాపాడుతున్న ఏకైక వ్యక్తి నరేంద్ర మోడీ ఇంత మంచి నాయకుడు దేశ ప్రధాని కావడం భారతదేశ ప్రజలందరూ చేసుకున్న పుణ్యముగా భావించాలని అన్నారు ఈ



కార్యక్రమంలో గంభీరావుపేట ప్రజలతో పాటు భారతీయ జనతా పార్టీ నాయకులు గుర్రపు నాగరాజ్ గౌడ్ బోయన్న గారి శ్రీనివాస్ కొక్కు దేవేందర్ యాదవ్ శ్రీనివాస చారి మంద శ్రీనివాస్ బిద్ది నర్సింలు జమున చంద్రం యాదవ్ పుల్యా నాయక్ రంగు దేవరాజు తదితరులు పాల్గొన్నారు

# పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి కాపాడాలి



### - ఇంచర్ల ఏకో పార్క్ లో మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ఏటూరునాగారం(ములుగు) జూన్5 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:భవిష్యత్ తరాలకు మంచి పర్యావరణం అందించేందుకు మొక్కలు నాటి, వాటిని పెంచి కాపాడాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ప్రజలకు పిలుపునిచ్చారు.గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అటవి శాఖ ఆధ్వర్యంలో ములుగు మండల



కేంద్రంలోని ఇంచర్ల ఏకో పార్క్ లో ఏర్పాటుచేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్ తో కలసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని ప్రతి ఒక్కరు చెట్లు నాటాలని అన్నారు. చెట్టు నీడతోపాటు ప్రకృతి సహజమైన ఆక్సిజన్ ను అందిస్తుందని, చెట్టు నీడ వెలకట్టలేనిదని చెట్లు ప్రగతికి మెట్లని ప్రతి ఒక్కరూ చెట్టు ను నాటి సమాజంలో మార్పు



తీసుకురావాలని శుభ కార్యక్రమాల్లో కేకులను కట్ చేసి హంగామా సృష్టించే బదులు మొక్కలు నాడాలని అన్నారు. చెట్లను పెంచడం నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్ లో వచ్చే తరం ఆక్సిజన్ పెట్టుకునే స్థాయికి వస్తుందని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ ఆర్ ఓ శంకర్, డిప్యూటీ ఎఫ్ ఆర్ ఓ శోభన్, ఎఫ్ ఎస్ ఓ రవీందర్, మమత, ఎఫ్ బి ఓ లు శ్యామ్ సుందర్, శ్యామ్ ప్రసాద్, కిషన్, తదితరులు పాల్గొన్నారు.

# అబ్దుల్ కలాం టీచింగ్ అండ్ లెర్నింగ్ సెంటర్లో బడిబాట సన్నాహక సమావేశం

ధర్మసాగర్ జూన్ 5 (తెలంగాణ పత్రిక): ధర్మసాగర్ మండల కేంద్రం లో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లోని డాక్టర్ అబ్దుల్ కలాం టీచింగ్ లర్నింగ్ సెంటర్ భవనంలో బడిబాట సన్నాహక సమావేశం మండల విద్యాధికారి డాక్టర్ రామ్ధన్ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఇన్చార్జి ధర్మ ప్రకాష్ సమన్వయకర్తగా వ్యవహరించిన ఈ సమావేశంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి అనిల్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం ముద్రించిన పాంప్లెట్స్ ను ఆవిష్కరించి పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న మెరుగైన సదుపాయాల దృష్ట్యా ధర్మసాగర్ మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లల్ని చేర్పించాలని అన్నారు. పరిశీలకులుగా హాజరైన కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ బద్దం సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాశాఖ జూన్ 6 నుండి 19 వరకు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు నమోదు పెంచేందుకు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే బడిబాట కార్యక్రమాన్ని అన్ని గ్రామాల విద్యాభిమానుల సహకారంతో విజయవంతం చేయాలని అన్నారు. జూన్ 6 నుండి 19 వరకు ప్రతిరోజు నిర్వహించాల్సిన విద్యాసంబంధ కార్యక్రమాల



గురించి డాక్టర్ రామ్ధన్ సోదాహరణంగా వివరించారు. వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వారి పాఠశాలల్లో నిర్వహిస్తున్న బెస్ట్ ప్రాక్టీస్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రథమ ఉపాధ్యాయులు మురళి శ్రీనివాస్ నాగేశ్వరి సునంద శ్రీనివాసరెడ్డి మండలంలోని అన్ని ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు యోగా కార్యక్రమంలో పాల్గొని ఆరోగ్యవంతులు కావాలి

**- కలెక్టర్ దివాకర్ టిఎస్.**

ఏటూరునాగారం(ములుగు) జూన్5 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: ప్రతి ఒక్కరు యోగా కార్యక్రమాలలో పాల్గొని ఆరోగ్యవంతులుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ అన్నారు. ఈ నెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎస్పీ కార్యాలయంలో పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగా చేయడం వల్ల ప్రతి ఒక్కరు ఆరోగ్యకరంగా ఉండటమే కాకుండా పలు రకాల వ్యాధుల బారిన పడకుండా యోగ దోదపడుతుందని అన్నారు. 25 రోజుల పాటు జరిగే అవగాహన కార్యక్రమాలలో ప్రజలు పాల్గొనడమే కాకుండా పిల్లలు నుండి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ యోగా కార్యక్రమంలో



పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ లీ చంద్ర, డాక్టర్ సంధ్య (జిల్లా ఇన్చార్జ్) యోగ ఇన్స్ట్రక్టర్ శివ కృష్ణ, హరిత లు పాల్గొన్నారు.

# బడిబాటను విజయవంతం చేయాలి

తెలంగాణ పత్రిక జూన్ 5 దండేపల్లి దండేపల్లి మండలఈనెల 6 నుంచి ప్రారంభం కానున్న బడిబాటను విజయవంతం చేయాలని మండల విద్యాధికారి డి చిన్నయ్య సూచించారు. గురువారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం జరిగిన ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అని మాట్లాడుతూ 6 నుంచి 19 వరకు షెడ్యూల్ ప్రకారం బడిబాట కొనసాగించి బడి బాట గల పిల్లలందరినీ బడిలో చేర్పించాలని ఇందుకోసం స్థానిక ప్రజా ప్రతినిధులు యువజన సంఘాలు అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు పోషకులు అందరి సహకారంతో పిల్లలందరూ ప్రభుత్వ బడిలో చేరే విధంగా చూడాలని కార్యక్రమంలో ఎంపీఓ ప్రసాద్ ఐకెపి ఎపిఎం బ్రహ్మయ్య జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు అనిత అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు



పాల్గొన్నారు

# నూతన గ్రామపంచాయతీ కార్యదర్శికి ఘన సన్మానం

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 05 (తెలంగాణ పత్రిక)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని సాయి గూడెం నూతన గ్రామపంచాయతీ కార్యదర్శిగా కోటగిరి ప్రత్యూష బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సాయిగూడెం బిఆర్ఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో ఆమెను శాలువాతో సన్మానించి, జ్ఞాపికను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు గంగాధరి సుధీర్ కుమార్,ఉపాధ్యక్షుడు ఇంజరాజు,మాజీ గ్రామశాఖ అధ్యక్షుడు కొండ చంద్రారెడ్డి,అంజద్,ముద్దేపాక శీను, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గోపు మహేందర్ రెడ్డి,ముద్దెపాక లక్ష్మయ్య, భీమగాని నరసింహులు,చింతకాయల అంజయ్య, బండి శ్రీనివాస్, బొప్పాపురం వెంకటేష్,సంగీ స్వామి,బొడ్డు మహేందర్, అల్వాల



బాలకృష్ణ, ముద్దేపాక దయాకర్,ముద్దేపాక సురేష్, కిష్టయ్య, కట్టెగుమ్మల సిద్ధారెడ్డి, అలవాల చంటి,పిల్లిట్ల సురేష్,ఉప్పలయ్య, రాంనర్సయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మి గ్రాండ్ ఫ్యామిలీ రెస్టారెంట్ ను ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్ భాగం

కల్లూరు జూన్ 5( తెలంగాణ పత్రిక) కల్లూరు మున్సిపాలిటీ పరిధి టిటిడి కళ్యాణ మండపం పక్కన నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ లక్ష్మి గ్రాండ్ ఫ్యామిలీ రెస్టారెంట్ ను గురువారం ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి ప్రారంభించారు. ఈ సందర్భంగా రెస్టారెంట్ యాజమాన్యం భూసం దుర్గాప్రసాద్, భూసం ప్రశాంత్ లను అభినందించారు. మండల ప్రజలకు రుచికరమైన ,నాణ్యమైన ఆహారం అందించి వినియోగదారుల మన్ననలు పొందాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల యూత్ కాంగ్రెస్ నాయకులు ఆళ్ళకుంట నరసింహారావు,బైర్ల



కాంతారావు,ఉబ్బన కరుణాకర్, బొడ్డు కృష్ణ ,టైలర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధువును ఆశీర్వదించిన ఎమ్మెల్యే మట్టా దంపతులు

సత్తుపల్లి, జూన్ 05 (తెలంగాణ పత్రిక)సత్తుపల్లి పట్టణం, వెంగళరావు నగర్ రోడ్ నెంబర్ – 09 కు చెందిన తడికపల్లి నరేష్ కుమార్తె వివాహ ప్రధానం కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొని నూతన వధువును ఆశీర్వదించారు .ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..



# ప్రపంచ పర్యావరణ దినోత్సవ శుభాకాంక్షలు

**- ప్రపంచ సాంస్కృతిక పర్యావరణ పరిరక్షణ కమిషన్ నేషనల్ కోఆర్డినేటర్ మద్దిశెట్టి సామేలు**



సత్తుపల్లి, జూన్ 05 (తెలంగాణ పత్రిక)ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రపంచ సాంస్కృతిక పర్యావరణ పరిరక్షణ కమిషన్ నేషనల్ కోఆర్డినేటర్ మద్దిశెట్టి సామేలు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి సంవత్సరం జూన్ 5న జరుపుకునే ఈ దినోత్సవం, మన భూమి యొక్క ప్రాముఖ్యతను, పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను గుర్తుచేస్తుంది అన్నారు. నేడు మనం ఎదుర్కొంటున్న వాతావరణ మార్పులు, కాలుష్యం, జీవవైవిధ్య నష్టం వంటి సవాళ్లు మానవాళి మనుగడకే ప్రమాదకరంగా మారాయి అన్నారు. ఈ విపత్కర పరిస్థితుల నుండి మన గ్రహాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది అన్నారు. ప్రపంచ సాంస్కృతిక పర్యావరణ పరిరక్షణ కమిషన్ జాతీయ కోఆర్డినేటర్గా, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని నేను విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. చిన్న చిన్న చర్యల ద్వారా కూడా మనం గొప్ప మార్పును తీసుకురాగలం అన్నారు. ఉదాహరణకు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, చెట్లను నాటడం మరియు సంరక్షించడం, నీటిని పొదుపుగా వాడటం, పునరుత్పాదక ఇంధన వనరులను ప్రోత్సహించడం, పర్యావరణ స్పృహను పెంచడం, మన పూర్వీకులు అందించిన ప్రకృతి సంపదను భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనపై ఉంది అన్నారు. పర్యావరణ పరిరక్షణ అనేది కేవలం ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి నైతిక బాధ్యత అన్నారు. ఈ ప్రపంచ పర్యావరణ దినోత్సవం నాడు మనమంతా పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి, హరిత భవిష్యత్తు కోసం కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

# గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ లో ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమం

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ డిగ్రీ కళాశాల గంభీరావుపేట డిపార్ట్మెంట్ ఆఫ్ బోటనీ అధ్యాపకులు సుచరణ్ మరియు ఎన్ఎస్ఎస్ పి ఓ పాక ధర్మపురి ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి అధ్యక్షతన కార్యక్రమాలను నిర్వహించారు. ఇందులో భాగంగా కళాశాల ఆవరణంలో పలు మొక్కలు నాటారు కళాశాల ఆవరణ ఉన్నటువంటి ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత కాబట్టి మన పరిసరాల్లో ఉన్నటువంటి ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి, ప్లాస్టిక్ నిర్మూలనకు పాటుపడదామని తద్వారా ఆరోగ్యకరమైన వాతావరణ ఏర్పాటు చేసుకుంటామని పిలుపునిచ్చారు ఇట్టి కార్యక్రమంలో వైఎస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం ప్రభాకర్, అధ్యాపకులు ఆంజనేయులు,



శ్రావణ్, మనోహర్, మహేష్, దీపిక భార్గవి, కృష్ణ ప్రసాద్ అద్యపకేతుల బృందం శ్రీనివాసు, సత్యం, శంకరయ్య, సత్యానందం, జహంగీర్, హసీఫా, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు

**- తహశీల్దార్ షేక్ కరీం**

నార్సింగి జూన్ 05 తెలంగాణ పత్రిక మెదక్ జిల్లా నార్సింగి మండలం శేరీపల్లి గ్రామంలో మూడోరోజు రైతు వేదిక లో గురువారం భూభారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమాన్ని తహశీల్దార్ షేక్ కరీం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని అన్నారు. రైతులు ఏమైనా సమస్యలు ఉంటే రెవెన్యూ సదస్సులో పాల్గొని దరఖాస్తు రూపంలో ఇవ్వాలని సూచించారు. జూన్ మూడో తేదీ నుండి 12వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు కొనసాగుతున్నాయని అన్నారు. భూభారతి రెవెన్యూ సదస్సులో భాగంగా మొదటిరోజు భీమ్రావుపల్లిలో 32 దరఖాస్తులు,వల్లూరు గ్రామంలో 62 దరఖాస్తులు,శేరిపల్లి గ్రామంలో ఇప్పటివరకు దాదాపు 64 దరఖాస్తులు వచ్చాయని ఆయన తెలిపారు. దరఖాస్తులను అన్ని పరిశీలించి ఉన్నత అధికారులు



తెలిపిన విధంగా సమస్యలన్నీ కూడా పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్లు శ్రీధర్,మేఘన, సర్వేయర్ శ్రీకాంత్, జూనియర్ అసిస్టెంట్లు శ్రావణ్,నవీన్, బాలయ్య,సిద్ధిరాములు,ఏఎస్ఓ మల్లేశం, రెవెన్యూ సిబ్బంది మహేష్ ప్రశాంత్,అశోక్, సాయి,తదితరులు పాల్గొన్నారు.

# చింతల.శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 5) ఎదులాపురం మున్సిపాలిటీ పరిధి లోని వరంగల్ క్రాస్ రోడ్, శ్రీ రామ్ నగర్ కి చెందిన నిరుపేద కుటుంబం అయిన చింతల.శ్రీను ఇటీవల హైదరాబాద్ బంజారా హిల్స్ లోని విరించి ఆస్పత్రి నందు గుండె ఆపరేషన్ చేయించుకొని వారి నివాసం నందు విశ్రాంతి తీసుకుంటున్న విషయం స్థానిక నాయకుల ద్వారా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి రాగ వెంటనే వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి తన వంతు సహాయంగా 5000 రూపాయలు అందించారు. వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించి ఎల్ల వేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న



చారి, ఎదులాపురం మున్సిపల్ నాయకులు కోటేశ్వర రావు,తోట.రాజేష్,నవీన్ తదితరులు పాల్గొన్నారు

# పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన భాద్యత ప్రతి ఒక్కరిది..

రామగుండం జూన్ 5,ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని గురువారం కాలుష్య నియంత్రణ మండలి నేతృత్వంలో..రామగుండం నగర పాలక సంస్థ,సింగరేణి కాలరీస్ కంపనీ లిమిటెడ్,ఎన్ టి పి సి, అల్ట్రా టెక్ సిమెంట్ కంపనీ,జి పి పి పి జి స్వచ్ఛంద సంస్థ లతో కలసి సంయుక్తంగా నిర్వహించిన ర్యాలీ లో..ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ... పర్యావరణానికి హాని చేసే ప్లాస్టిక్ వాడకూడదని అన్నారు. చెట్లను పెంచాలని అన్నారు. పర్యావరణంపై దుష్ప్రభావం పడకుండా కాలుష్యాన్ని నివారించే చర్యలు చేపట్టాలని అన్నారు. కాగా గోదావరిఖని ప్రదాన చౌరస్తా నుండి కోదండ రామాలయం వరకు భారీ గా ర్యాలీ నిర్వహించి అనంతరం మానవ హారం గా ఏర్పడ్డారు. ఈ సంధర్భంగా ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయంగా బట్ట తో చేసిన పర్యావరణ హిత సంచులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో.. కాలుష్య నియంత్రణ మండలి ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ బిక్షపతి,నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి,సింగరేణి అధికారి డెనిల్ కుమార్,ఆర్ ఎఫ్ సి ఎల్




అధికారి వి.శుక్లా,ఎన్ టి పి సి అధికారి కె వి రావు,అల్ట్రా టెక్ సిమెంట్ జి.ఎం.ఎస్ రెడ్డి,కాలుష్య నియంత్రణ మండలి అధికారులు వీరేష్,కనక జ్యోతి,రామగుండం నగర పాలక సంస్థ అధికారులు కుమార స్వామి,శంకర్ రావు,మెప్మా టి ఎం సి రజనీ,సి ఓ లు,ఆర్ పి లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# గృహ రుణాలపై బీవోబీ శుభవార్త

### వడ్డీరేట్లను 40 బేసిస్ పాయింట్లు తగ్గించిన బ్యాంక్
### కొత్త రుణాలు 8 శాతం వార్షిక వడ్డీతో ప్రారంభం



న్యూఢిల్లీ,: ప్రభుత్వరంగ బ్యాంకింగ్ దిగ్గజాల్లో ఒకటైన బ్యాంక్ ఆఫ్ బరోడా(బీవోబీ) గృహ రుణ గ్రహీతలకు శుభవార్తను అందించింది. గృహ రుణాలపై వడ్డీరేటును ఒకేసారి 40 బేసిస్ పాయింట్లు తగ్గిస్తున్నట్టు నిర్ణయం తీసుకున్నది. ఈతగ్గింపు కొత్తగా గృహ రుణాలు తీసుకునేవారికి వర్తించనున్నదని పేర్కొంది. బ్యాంక్ తీసుకున్న తాజా నిర్ణయంతో వేతన జీవులు తీసుకునే రూ. 15లక్షలకు పైగా గృహ రుణాలపై వడ్డీరేటు 8 శాతంతో ప్రారంభంకానున్నాయి. గరిష్ఠంగా 9.50 శాతం వసూలు చేస్తున్నట్టు పేర్కొంది. వారి క్రెడిట్ స్కోర్ ఆధారంగా వడ్డీరేట్లను నిర్ణయించనున్నట్టు, అలాగే ప్రాసెసింగ్ ఫీజు, ఇతర ఫీజులపై డిస్కౌంట్‌ను కల్పిస్తున్నది. ఇప్పటికే బ్యాంక్ రెపో రేటుతో అనుసంధానమైన రుణాలపై వడ్డీరేటును తగ్గించిన విషయం తెలిసిందే. అలాగే మహిళా రుణగ్రహీతలకు 5 బేసిస్ పాయింట్ల రాయితీని కల్పిస్తున్న బ్యాంక్.. 40 ఏండ్ల లోపు మహిళలు తీసుకునే గృహ రుణాలు, లోన్ ట్రాన్స్‌ఫర్ చేసుకునే వారికి 10 బేసిస్ పాయింట్లు తగ్గిస్తున్నట్టు బీవోబీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజయ్ ముదలియర్ తెలిపారు. గృహాలు కొనుగోలు చేసేవారికి తక్కువ వడ్డీకే రుణాలు అందించాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. అలాగే గత నెలలో మార్జినల్ కాస్ట్ ఆఫ్ లెండింగ్ రేటు(ఎంసీఎల్ఆర్)ని కూడా సవరించింది. ఒక్కరోజు కాలపరిమితి కలిగిన రుణాలపై ఎంసీఎల్ఆ ర్‌ని 8.15 శాతానికి, ఏడాది రుణాలపై 9 శాతంగా నిర్ణయించింది. ఇప్పటికే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఇండియన్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, కెనరా బ్యాంక్‌లు గృహ రుణాలపై వడ్డీరేట్లను తగ్గించాయి. బ్యాంక్ లాభం రూ. 5,048 కోట్లు: బీవోబీ ఆశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. మార్చి త్రైమాసికానికి గాను బ్యాంక్ రూ. 5,048 కోట్ల నికర లాభాన్ని గడించింది. అంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ. 4,886 కోట్లలాభంతో పోలిస్తే కేవలం 3 శాతం వృద్ధిని కనబరిచింది. సమీక్షకాలంలో బ్యాంక్ ఆదాయం రూ. 33,775 కోట్ల నుంచి రూ. 35,852 కోట్లకు ఎగబాకినట్టు బీఎస్‌ఈకి సమాచా రం అందించింది. బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తుల విలువ 2.92 శాతం నుంచి 2.26 శాతానికి దిగిరాగా, నికర ఎన్‌పీఏ 0.68 శాతం నుంచి 0.58 శాతానికి దిగొచ్చాయి. మరోవైపు, 2024-25 ఆర్థిక సంవత్సరానికిగాను రూ. 1,38,089 కోట్ల ఆదాయంపై రూ. 19,581 కోట్ల నికర లాభాన్ని గడించింది. ప్రతిషేరుకు రూ. 8.35 డివిడెండ్‌ను బ్యాంక్ బోర్డు ప్రతిపాదించింది. నిరాశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించడంతో బ్యాంక్ షేరు కుప్పకూలింది. మార్కెట్ ముగిసే సమయానికి 10.27 శాతం తగ్గి రూ. 223.65 వద్ద ముగిసింది.

# ఒత్తయిన జుట్టు కోసం



జుట్టు ఒత్తుగా నిగనిగలాడుతూ ఉండాలని ప్రతిఒక్కరూ ఆశపడతారు. కానీ, నేటి ఉరుకులు పరుగుల జీవితంలో జుట్టుపై శ్రద్ధపెట్టే సమయమెక్కడిదీ? జుట్టు సమస్యలకు ఒత్తిడి, నిద్రలేమి వంటి కారణాలెన్నో. చాలామంది జుట్టురాలడం, చుండ్రు వంటి సమస్యలను తగ్గించుకునేందుకు రకరకాల ప్రయత్నాలు చేస్తుంటారు. హెయిర్ ప్యాక్‌లు, మసాజ్‌లు, రకరకాల చిట్కాలు పాటిస్తారు. ఒత్తయిన జుట్టుకోసం మీరూ ఓసారి ఇలా ట్రై చేయండి.

క్యారెట్: క్యారెట్ వెంట్రుకలను దృఢంగా ఉంచడంలో తోడ్పడుతుంది. దీనిలో విటమిన్ బీ7 పుష్కలంగా ఉంటుంది. దీన్నే బయోటిన్ అని పిలుస్తారు. ఇది జుట్టు ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. అందుకే దీన్ని ఆహారంలో భాగం చేసుకోవాలి. అలాగే క్యారెట్‌ని ఉపయోగించి తయారుచేసిన హెయిర్‌ప్యాక్‌ని అప్పుడప్పుడూ వేసుకోవడం ద్వారా మంచి ఫలితం పొందచ్చు. దీనికోసం కొన్ని క్యారెట్ ముక్కలను తీసుకొని నీటిలో వేసి ఉడకబెట్టి మెత్తటి పేస్ట్‌లా తయారుచేయాలి. ఈ మిశ్రమాన్ని తలకు అప్లై చేసి అరగంట పాటు ఆరనివ్వాలి. ఆ తర్వాత తలస్నానం చేయాలి. ఈ ప్యాక్ వెంట్రుకలు రాలడాన్ని నియంత్రించి వాటిని దృఢంగా పెరిగేలా చేస్తుంది.

గ్రీన్ టీ: గ్రీన్ టీ తాగడంతో పాటు తలకు ప్యాక్‌లా పట్టించడం వల్ల కూడా జుట్టు రాలే సమస్యను తగ్గించుకోవచ్చు. దీనికోసం నాలుగైదు గ్రీన్ టీ బ్యాగ్‌లను.. అరలీటర్ నీటిలో వేసి వేడి చేయాలి. నీళ్లు చల్లారిన తర్వాత పక్కన పెట్టుకోవాలి. తలస్నానం చేసిన తర్వాత ఈ నీటితో తలను బాగా తడపాలి. పది నిమిషాల తర్వాత కడిగేసుకోవాలి. ఇది మంచి కండిషనర్‌గా పనిచేస్తుంది.

మందారం హెయిర్ ప్యాక్: ముందుగా మందార పూలను రెండు రోజుల పాటు ఎండలో ఆరబెట్టుకోవాలి. పూలతో పొడి చేసుకోవాలి. ఇప్పుడు మూడు టేబుల్ స్పూన్ల పెరుగులో ఓ టేబుల్ స్పూన్ మందారం పొడిని కలపాలి. ఇందులో రోజ్ మేరీ ఎస్సెన్స్ కూడా కలుపుకోవచ్చు. ఇది పింక్ రంగులోకి మారిన తర్వాత తలకు పట్టించి ఆరిన తర్వాత తలస్నానం చేయాలి.

# గర్భం దాల్చిన తొలి నాళ్లలో మహిళల్లో కనిపించే సంకేతాలు, లక్షణాలు ఇవే..!

గర్భం దాల్చడం అన్నది మహిళలకు మాత్రమే లభించిన ఒక గొప్ప వరం. ఈ క్రమంలోనే సంతానం లేని ఎందరో మహిళలు సంతానం పొందేందుకు ఆరాట పడుతుంటారు. ప్రస్తుతం చాలా మంది ఆలస్యంగా వివాహాలు చేసుకుంటున్నారు, దీనికి తోడు హార్మోన్ల సమస్యలు వస్తున్నాయి. కనుక చాలా మంది మహిళలు సంతానం పొందలేకపోతున్నారు. అయితే గర్భం దాల్చిన మహిళలకు మాత్రం మొదటి సారి అయితే లక్షణాలు సరిగ్గా తెలియవు. తాము గర్భం ధరించామని కూడా గుర్తించలేరు. కానీ శరీరం తెలియజేసే కొన్ని సంకేతాలు, లక్షణాలను పరిశీలిస్తే మహిళలకు తాము గర్భం దాల్చారో లేదో అన్న విషయం సులభంగా ఇట్టే తెలిసిపోతుంది. ఆ సమయంలో మహిళల్లో కొన్ని నిర్దిష్టమైన లక్షణాలు కనిపిస్తాయి.

నొప్పులు..: గర్భం దాల్చిన మహిళల్లో చాలా వరకు మొదటి రెండు వారాల వరకు ఎలాంటి లక్షణాలు కనిపించవు. కానీ కొందరికి మాత్రం పలు లక్షణాలు కనిపిస్తాయి. ముఖ్యంగా శుక్రకణంతో ఫలదీకరణం చెందిన అండం గర్భాశయ గోడకు చేరుతుంది. ఆ సమయంలో కాస్త రక్త స్రావం అవుతుంది. పీరియడ్స్ వచ్చాక లేదా రావడానికి కొన్ని రోజుల ముందు ఇలా జరుగుతుంది. దీన్ని చూసి చాలా మంది మహిళలు నెలసరి సరిగ్గా రావడం లేదని భావిస్తారు. కానీ గర్భం దాల్చారు అన్న విషయాన్ని గుర్తించలేరు. గర్భం దాల్చిన మహిళలకు పీరియడ్స్ సమయంలో వచ్చే నొప్పుల లాంటి నొప్పులు వస్తాయి. దీంతో ఆ నొప్పులను పోల్చులేకపోతారు. ఇలా కూడా వారికి ఆ విషయం తెలియదు. నీరసం, అలసట..: ఉన్నట్లుండి సడెన్‌గా నీరసం వస్తున్నా, తీవ్రమైన అలసటగా ఉన్నా, విశ్రాంతి తీసుకోవాలని అనిపిస్తున్నా అది గర్భం వచ్చిందన్న విషయాన్ని తెలియజేస్తుంది. అయితే కొందరు మహిళలకు హార్మోన్లలో వచ్చే హెచ్చు తగ్గుల కారణంగా కూడా ఇలా జరుగుతుంది. దీంతో అందుకు అనుగుణంగా చికిత్స తీసుకోవ చ్చు. అలాగే గర్భం దాల్చిన మహిళల్లో కొందరికి స్తనాలు మృదువుగా మారి కాస్త వాపులకు గురైనట్లు అవుతాయి. ముట్టుకుంటే భారంగా అనిపిస్తాయి. కొందరికి ఆ భాగాల్లో సూదులతో గుచ్చినట్లు కూడా అనిపిస్తుంది. నిపుల్స్ ముదురు గోధుమ రంగులోకి మారుతాయి. గర్భం దాల్చిన మహిళలకు పీరియడ్స్ రావు. మహిళలు తమ పీరియడ్‌ను మిస్ అయితే గర్భం దాల్చారేమో చెక్ చేసుకోవాలి. ఇందుకు అవసరం అయితే టెస్టింగ్ కిట్‌ను

# మెగాస్టార్ చిరంజీవితో నయన్ వన్స్ మోర్..





నయనతార గురించి పెద్దగా పరిచయం అవసరం లేదు. తనదైన సినిమాలు చేస్తూ తక్కువ సమయంలోనే దక్షిణాదిలో లేడి సూపర్‌స్టార్ గా పేరును సాధించింది. రెండు దశాబ్దాలుగా సినిమాలు చేస్తూ ఎంతో మంది అభిమానులను సంపాదించుకున్నది.తెలుగు, తమిళం తో పాటు బాలీవుడ్‌లోనూ హవా కొనసాగిస్తుంది. తాజాగా వార్తల్లో నిలిచింది. మెగాస్టార్ సినిమాలో జతకట్టనున్నది. ఈ ప్రతిష్టాత్మక మూవీకి రూ. 18కోట్లు డిమాండ్ చేసినట్లు టాలీవుడ్ సర్కిల్‌లో వార్త తెగ చెక్కర్లు కొడుతున్నది. ఇటీవల నెట్‌ఫ్లిక్స్ 'టెస్ట్'లో నయన్ కని పించింది. ఈ మూవీ ఆశించిన స్థాయిలో విజయం సాధించలేకపో యింది. ప్రస్తుతం పెళ్లి చేసుకొని ఇద్దరు కవలలతో సరదాగా గడుపు తూ.. మరో వైపు వరుస సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా ఉన్నది. తొలిసారిగా బాలీవుడ్‌లో షారుఖ్ ఖాన్‌తో 'జవాన్' మూవీలో నటిం చగా.. ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచింది. ఈ మూవీకి రూ. 12కోట్ల పారితోషకం అందుకున్నట్లు టాక్. అయితే, ఈ మూవీతో తన మార్కెట్‌ని దృష్టిలో పెంచుకొని రెమ్యునరేషన్‌ను భారీగా పెంచేసినట్లు టాక్. మెగాస్టార్ చిరంజీవి హీరోగా ఓ భారీ బడ్జెట్ చిత్రం తెరకెక్కనున్నది. ఈ మూవీలో హీరోయిన్‌గా నయన్‌ను తీసుకోవాలని మేకర్స్ నిర్ణయించారు. ఈ క్రమంలో లేడి సూపర్‌స్టార్ ను సంప్రదించగా.. మూవీకి రూ. 18కోట్లు డిమాండ్ చేసినట్లు టాక్. ప్రస్తుతం నిర్మాతలు చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. నయన్ డిమాండ్‌కు నిర్మాతలు తలొగ్గితే.. సౌత్ ఫిల్మ్ ఇండస్ట్రీలో అత్యధిక పారితోషకం అందుకున్న నటిగా నయన్ నిలువనున్నది.

# సింగిల్‌గానే ఉన్నా!



'కెరీర్ విషయంలో చాలా సంతోషంగా ఉన్నా. జయాపజయాలు మన చేతిలో ఉండవు. ప్రయత్నించడం వరకే మన పని. ఫలితంతో సంబంధం లేకుండా వృత్తిని ప్రేమిస్తూ ముందుకు వెళ్తున్నా' అని చెప్పింది కథానాయిక కేతిక శర్మ. ఈ భామ శ్రీవిష్ణుతో కలిసి నటించిన తాజా చిత్రం 'సింగిల్' ఈ నెల 9న విడుదలకానుంది. గీతా ఆర్ట్స్ నిర్మించిన ఈ చిత్రానికి కార్తీక్‌రాజు దర్శకుడు. ఈ సందర్భంగా మంగళవారం కేతిక శర్మ విలేకరులతో ముచ్చటించింది. ఈ సినిమాలో తాను పూర్వ అనే అమ్మాయి పాత్రలో కనిపిస్తానని, తను ప్రాక్టికల్‌గా ఆలోచించే స్వతంత్ర భావాలు గల యువతి అని చెప్పింది. ఆద్యంతం చక్కటి వినోదంతో సాగే ముక్కోణపు ప్రేమకథా చిత్రమిదని, హృదయాన్ని తాకే ఎమోషన్స్ కూడా ఉంటాయని తెలిపింది. శ్రీవిష్ణుతో పనిచేయడం హ్యాపీగా ఉందని, తన కామెడీ టైమింగ్ చాలా స్పెషల్ అని కేతిక శర్మ పేర్కొంది. డ్రీమ్ రోల్ గురించి చెబుతూ 'రష్మిక మందన్న ప్రస్తుతం గీతా ఆర్ట్స్‌లో 'గర్ల్‌ఫ్రెండ్' సినిమా చేస్తున్నది. అందులో ఆమెది అద్భుతమైన పాత్ర. ఆ తరహా క్యారెక్టర్ చేయాలన్నది నా డ్రీమ్. సాయిపల్లవి, కీర్తి సురేష్ మాదిరిగా పర్‌ఫార్మెన్స్ స్కోప్ ఉన్న రోల్స్ కోసం ఎదురుచూస్తున్నా' అని చెప్పింది. తన రిలేషన్‌షిప్ స్టేటస్ గురించి మాట్లాడుతూ 'ప్రస్తుతానికైతే సింగిలే. మనసుకు నచ్చినవారు తారసపడితే ప్రేమలో పడతానేమో? ఇప్పుడు నా దృష్టంతా కెరీర్ మీదే ఉంది' అని చెప్పుకొచ్చింది.

# తెలంగాణ ముద్దుబిడ్డ.. కరీంనగర్ రైతుబిడ్డ..



తినే తిండిలో విషం లేనిది ఏదైనా ఉందాని వెతుక్కుంటూ పోతే.. రసాయనాలతో కల్తీ కానిదేదీ కనిపించలేదు. మంచి తిండే లేని చోట బిడ్డల్ని పెంచడం ద్రోహమే అనిపించింది అతనికి.సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ కొలువుని, విలాసాల నగరాన్ని వదిలి సొంతూరుకు బయలెల్లాడు. వ్యవసాయం మొదలుపెట్టాడు. విఫలమయ్యాడు. నష్టపోయాడు. మళ్లీ మళ్లీ ప్రయత్నించి సఫలమయ్యాడు. నేలను, తిండిని విషతుల్యం చేస్తున్న రసాయన వ్యవసాయానికి ప్రత్యామ్నాయంగా లాభసాటి సేంద్రియ పద్ధతులకు దారి వేశాడు. ఆ చాళ్లలో పెరిగిన పైరు రైతులకు లాభసాటి మార్గమైంది. శాస్త్రవేత్తలకు ఒక పాఠమైంది. ఆ రైతును ఫెలో ఫార్మర్ అవార్డ్ విజేతని చేసింది. ఈ అవార్డుకు ఎంపికైన ఆరుగురిలో దక్షిణ భారత దేశం నుంచి ఎంపికైన ఒకే ఒక్కడు మావురం మల్లికార్జున్ రెడ్డి. అతను రైతుబిడ్డే కాదు, తెలంగాణ ముద్దుబిడ్డ కూడా!

మాది వ్యవసాయ కుటుంబం. కరీంనగర్ జిల్లా పెద్దకుర్మపల్లి మా ఊరు. మాకు పదహారు ఎకరాల భూమి ఉంది. మా నాన్న మావురం లక్ష్మారెడ్డి ఆదర్శ రైతు. కొత్త పద్ధతుల్లో పత్తి సాగు చేసి అధిక దిగుబడి తీశారు. సేద్యం కోసం చాలా రకాల పనిముట్లను తయారుచేశారు. పొద్దుతిరుగుడు, మిరప, అరటి సాగులో అనేక ప్రయోగాలు చేశారు. రెండు కిలోల విత్తనాలతో శ్రీవరి సాగు చేసి ఎకరానికి 42 క్వింటాళ్ల దిగుబడి సాధించారు. నాన్న శ్రమను ప్రభుత్వం గుర్తించింది. కరీంనగర్ కలెక్టర్ ఉత్తమ రైతు అవార్డు ప్రదానం చేశారు. పాలేర్లు, కూలీలు ఉండటం వల్ల చిన్నప్పుడు వ్యవసాయం చేయలేదు. చూశానంతే. వరంగల్లులో బీటెక్ చదివాను. దారి చూపమన్నోళ్లే దారి చూపారు ఉద్యోగం కోసం ఇరవై ఏళ్ల క్రితం హైదరాబాద్ చేరాను. తెలిసినవాళ్లు హాస్పిటల్ పని మీద హైదరాబాద్ వచ్చేవాళ్లు. ఎటు పోవాలో, ఎట్ల పోవాలో అర్థం కాక తోడు రమ్మనేవాళ్లు. చాలామందిని సిటీలోని పెద్ద హాస్పిటల్స్‌కి తీసుకుపోయాను. వచ్చేవాళ్లలో క్యాన్సర్, మరికొన్ని ప్రమాదకరమైన జబ్బులున్నవాళ్లే ఎక్కువ. ఆరుగురు క్యాన్సర్ పేషెంట్లకు వైద్యం చేయించాను. రోగి సమస్యలు, డాక్టర్ సలహాలు వినడం వల్ల క్యాన్సర్ గురించి కొంచెం అవగాహన ఏర్పడింది. రసాయనాలతో కలుషితమైన ఆహారం తినడం వల్ల ఎక్కువమంది క్యాన్సర్ బారినపడుతున్నారని డాక్టర్లు చెప్పారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగి కావడం వల్ల నాకు ఇంకా తెలుసుకోవాలనే ఆసక్తితో ఇంటర్నెట్‌లో క్యాన్సర్ మూలాలేమిటో తెలుసుకోవడం మొదలుపెట్టాను. ఓసారి తమిళనాడు అగ్రికల్చర్ యూనివర్సిటీ ఒక నివేదిక ఇచ్చింది. ప్రపంచంలో తినే ఆహారంలో ఎంతెంత విషం ఉందని చేసిన ఓ అధ్యయనంలో మనిషి ఆహారంతోపాటు ఎంత విషం తింటున్నాడో పరిశీలించింది. ఒక భారతీయుడు రోజుకు సగటున 354 మిల్లీ గ్రాముల విషాన్ని తింటున్నాడని తేలింది. అదే అమెరికాలో ఒక వ్యక్తి సగటున రోజుకు 7 మిల్లీ గ్రాములు. కూరగాయలు, ఆహార పంటల సాగులో వాడే పెస్టిసైడ్స్ వల్ల ఇంత విషం మనం తినాల్సి వస్తోందని నాకు అర్థమైంది. 'సత్యమేవ జయతే' అనే టీవీ కార్యక్రమంలో 'మీరు రసాయనాలు వాడకుండా సేంద్రియ పద్ధతిలో పండించిన ఆహారం విదేశాలకు అమ్ముతున్నారు. రసాయన పురుగు మందులను ఇక్కడి రైతులకు అమ్మతున్నారు. ఇదేమి ద్వంద్వ నీతి' అని ఒక పెస్టిసైడ్స్ కంపెనీ అధిపతిని వ్యాఖ్యాత అమీర్ ఖాన్ ప్రశ్నించారు. 'డిమాండ్‌ని బట్టి బిజినెస్ చేస్తాం. రైతులు కావాలని అడుగుతున్నారు కాబట్టి పురుగు మందులు అమ్ముతున్నాం' అని ఆయన సమాధానం చెప్పారు. అప్పుడు మనం ఎంత తప్పుడు మార్గంలో వ్యవసాయం చేస్తున్నామో అర్థమైంది.

సత్యం తెలిపిన పాలేకర్: వైద్యానికి సహకరించిన ఆరుగురు క్యాన్సర్ బాధితుల్లో నలుగురు చనిపోయారు. అల్లోపతి డాక్టర్లు చనిపోతారని చెప్పిన ఇద్దరు ఆయుర్వేద వైద్యం వల్ల బతికారు. క్యాన్సర్ బారిన పడకుండా నలుగురికి మంచి విషయాలు చెబుదామని ఇంకా అధ్యయనం చేస్తూ పోయాను. సుభాష్ పాలేకర్ ప్రసంగాలు విన్నాను. తెగుళ్లు, కీటకాల నుంచి పంటలను కాపాడుకునేందుకు ఆయన రసాయనాలు లేని పద్ధతులు చెబుతున్నాడు. ఆచరిస్తున్నాడు. భూమిలో సారం లేక పంటమొక్కలు బలహీనం అవుతున్నాయి. అందుకే తెగుళ్లను తట్టుకోలేకపోతున్నాయని, భూమిని బలోపేతం చేయాలని ఆయన చెబుతున్నాడు. పాడి పంట జంటగా సాగాలనేది పాలేకర్ వాదన. తర్వాత వ్యవసాయ శాస్త్రవేత్తలను కలిశాను. పశువులు, పెంట లేకపోవడం వల్ల రైతులు రసాయన ఎరువులను ఉపయోగిస్తున్నారు. అధిక దిగుబడి వచ్చినా, ఆ తర్వాత భూసారం కోల్పోయి నష్టపోతున్నారని వాళ్లుచెప్పారు. పాలేకర్ చెప్పేది సత్యమని అర్థమైంది. గుండెలపై ఆడించిన అనురాగం: నా స్నేహితుడు రాజా రామ్ బస్వపత్రి బెంగళూరులో ఉద్యోగం చేసేవాడు. తన ఆరేళ్ల బిడ్డ క్యాన్సర్ బారినపడిందని చెప్పాడు. ఇద్దరం క్యాన్సర్ గురించి ప్రతి విషయాన్నీ తెలుసుకునేందుకు ఇంటర్నెట్‌లో వెదికాం. చివరికి తన బిడ్డకు క్యాన్సర్‌కి కారణం ఏమిటో తేల్చుకున్నాం. బెంగళూరులో వాళ్లు తింటున్న ఆహారాన్ని ల్యాబ్‌లలో టెస్ట్ చేయించాడు. నూనె, పాలు, కొబ్బరినీళ్లు కలుషితమని తేలింది. కొబ్బరిచెట్టుపై ఉండే కొమ్ము పురుగుని చంపడం కోసం మోనోక్రోటోపాస్‌ని చెట్టు వేర్ల దగ్గర పెడుతున్నారు. అయితే, కొబ్బరినీళ్లు పోసుకునే సమయంలో ఇలా చేయకూడదు. తెలిసినా లాభాల కోసం రైతులు ఇలా చేస్తున్నారు. ఆ కొబ్బరి నీళ్లలో చేరిన కెమికల్స్ వల్ల ఆ పాప క్యాన్సర్ బారిన పడిందని అర్థమైంది. ఎంత ప్రయత్నించినా ఆ బిడ్డను కాపాడుకోలేకపోయాం.

జీవామృతమే అమృతం: సమగ్ర వ్యవసాయ విధానం ఎంచుకుని పని మొదలుపెట్టాను. కొత్త ఒరవడిలో వ్యవసాయం చేయాలని ప్రయోగాలు చేశాను. పాడి, పంట పద్ధతిలో వ్యవసాయానికి పశుపోషణని అనుబంధం చేశాను. సేంద్రియ పద్ధతిలో నేల ఒక్కసారిగా మారదు.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8341110 143

# మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలి



హుజురాబాద్ జూన్ 05 (తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం వనమాహోత్సవంలో భాగంగా జమ్మికుంట పాత మున్సిపల్ కార్యాలయం నుండి గాంధీ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం మున్సిపల్ పరిధిలోని అబాది జమ్మికుంటలో మొక్కలు నాటి, మెప్మా సంఘ సభ్యులకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ మేనేజర్ జి. రాజిరెడ్డి మాట్లాడుతూ ఒక మార్పు అభివృద్ధి వైపు అనే నినాదంతో ప్రతి ఒక్కరు ఒక్క మొక్కను నాటి, సంరక్షించి పర్యావరణాన్ని సంరక్షించాలన్నారు. మున్సిపల్ పరిధిలోని ప్రజలు, ప్రజా ప్రతినిధులు మొక్కలను రక్షిద్దామని సంకల్పించారు. ప్రతి సంఘ సభ్యురాలు మీ ఇంటి నుండే మొక్కలు నాటడం మొదలు పెట్టాలని, మీ ఇంటితో చుట్టూ పక్కల, పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటి, పర్యావరణాన్ని రక్షించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈలు నరేష్, వికాస్, టిపిబిఓ దీపిక, ఆర్ఐ భాస్కర్, సీనియర్ అసిస్టెంట్ వాణి, శానిటరీ ఇన్ స్పెక్టర్ మహేష్, సదానందం, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్రీకాంత్, వార్డు ఆఫీసర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు ఉస్మాన్ పాషా, కుమార్, రాజేందర్, మెప్మా సి. ఎల్.అర్పిలు జ్యోతి, మంజుల, అర్పిలు, పరిశుద్య కార్మికులు, హరితహారం సిబ్బంది పాల్గొన్నారు.

## పీఎం విశ్వకర్మ ట్రైనింగ్ పొందిన యువతి యువకులకు పనిముట్లు అందజేత



పోతంగల్ తెలంగాణ పత్రిక జూన్ 5. పోతంగల్ మండల కేంద్రంలోని వివిధ గ్రామాల నుండి నిజామాబాద్ లోని ప్రధాన మంత్రి( పిఎం)విశ్వకర్మ ఇన్స్టిట్యూట్ ద్వారా ట్రైనింగ్ పొందిన యువతి యువకులకు పనిముట్లను బిజెపి సీనియర్ నాయకులు పబ్బా శేఖర్ చేతుల మీదుగా అందజేశారు. ఆయన ఈ కార్యక్రమం సందర్భంగా మాట్లాడుతూ..... మండలంలోని వివిధ గ్రామాల 200 మంది యువతీ యువకులు విశ్వకర్మ ఇనిస్టిట్యూట్ ద్వారా వివిధ రంగాలలో ట్రైనింగ్ పొందినారని తెలిపారు. ఆ ట్రైనింగ్ పూర్తి చేసుకొని చేసుకొని వచ్చిన యువతి యువకులకు 10 మందికి లబ్ధిదారులకు పనిముట్లను అందజేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. మిగతా వారికి విడతల వారీగా పనిముట్లు ప్రధానమంత్రి విశ్వకర్మ ఇన్స్టిట్యూట్ ద్వారా అందజేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నవీన్ పవన్ గోపాల్ వడ్డే హనుమంత వడ్ల సంతు వడ్ల శ్రీను నాగేష్ ట్రైనింగ్ పూర్తి చేసిన యువతి యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలి జిల్లా జడ్జి



సంగారెడ్డి జూన్ 5 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి భవాని చంద్ర అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లా కోర్టులో మొక్కలు నాటే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మొక్కలు నాటి భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన గాలిని అందించాలని తెలిపారు. అలాగే ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి ప్రత్యామ్నాయం చూసుకోవాలని తెలిపారు. జిల్లా కోర్టు ఆవరణలో అందరూ కలిసి మొక్కలు నాటారు. మొక్కలు నాటడమే కాకుండా ఆ యొక్క మొక్కలను పెద్దగా అయ్యేవరకు నీరు పోసి అప్పుడే పరిరక్షణ పర్యావరణ అని తెలుస్తుందని ఆమె తెలిపారు.

## సోనాల మండలంలో రెవిన్యూ సదస్సులు

బోథ్, జూన్ 5, తెలంగాణ పత్రిక: సోనాల మండలంలోని పార్డి – కె గ్రామంలో తహసిల్దార్ ఇమ్రాన్ ఖాన్ పఠాన్ ఆధ్వర్యం లో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మాట్లాడుతూ ఏమైనా భూ సమస్యలు ఉంటే తక్షణ పరిష్కారం కొరకు ఇట్టి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పార్డి – కె పుణ్యానాయక్ తాండ గ్రామము లో నివాసగృహాలు కలిగిన భూమిలో కొందరు పట్టాదార్ పేర్ల పైన రెవిన్యూ రికార్డులలో తొలగించలేదని ఇట్టి భూమిని సర్వే జరిపి గ్రామ కంఠంగా నమోదు చేయాలని గ్రామస్తులు కోరినారు. ఇట్టి కార్యక్రమంలో మండల గిర్దవార్ శ్యాంసుందర్ రెడ్డి రెవిన్యూ సిబ్బంది, పంచాయతీ సెక్రటరీ, ఏఈఓ గారు గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు




# ప్రభుత్వ పాఠశాలలో అందే నాణ్యమైన విద్య పట్ల తల్లిదండ్రులకు నమ్మకం కలిగించాలి

## బడిబాట కార్యక్రమం పై సమీక్షించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష




పెద్దపల్లి , (ప్రతినిధి జూన్ 05 ( తెలంగాణ పత్రిక ) :హా ప్రభుత్వ పాఠశాలలో అందే నాణ్యమైన విద్య పట్ల తల్లిదండ్రులకు నమ్మకం కలిగించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో బడిబాట కార్యక్రమం పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,జిల్లాలో ఉన్న 10 కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, 7 ఆదర్శ పాఠశాలలు, 361 ప్రాథమిక పాఠశాలలో, 83 అప్పర్ ప్రైమరీ స్కూల్స్, 104 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ పరిధిలో విద్యా అందిస్తున్నాయని కలెక్టర్ తెలిపారు.బడి బాట కార్యక్రమం ద్వారా జూన్ 6 నుంచి జూన్ 19 వరకు ప్రభుత్వ పరిధిలో నడిచే వివిధ రకాల విద్యా సంస్థలో పిల్లలను జాయిన్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో బడి బాట కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. గత సంవత్సరం బడిబాట కార్యక్రమం ద్వారా 2099 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరారని కలెక్టర్ గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మొదటి రోజే పాఠ్య పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్స్ పంపిణీ చేసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకున్నామని తెలిపారు.హా 10,186 మంది నిరక్షరాస్యులనుహాఉల్లాస్ కార్యక్రమం కింద రిజిస్ట్రేషన్ చేసి వారికి విద్య అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. 3 నుంచి 14 సంవత్సరాలు వరకు వయసు ఉన్నవారు తప్పనిసరిగా పాఠశాలల్లో అడ్మిషన్ తీసుకోవాలని, ఆరోగ్య కారణాల వల్ల తీసుకోలేని పక్షంలో ఓపెన్ టెన్త్ పరీక్షలు రాయించాలని అన్నారు.హా 15 సంవత్సరాల వయసు ఉన్న వారిచే ఓపెన్ ఇంటర్ పరీక్షలు రాసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చేరే పిల్లలకు నాణ్యమైన విద్య బోధన అందుతుందని, ప్రభుత్వం ఇటీవల ఖాళీలను సైతం భర్తీ చేసిందని, అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా అవసరమైన మౌలిక వసతులు కల్పించామని, విద్యపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించిందన్నారు.స్వశక్తి సహాయక సంఘాల సమావేశాల్లో కూడా బడిబాట గురించి చర్చించాలని కలెక్టర్ సూచించారు. జూన్ 12 న జరిగే సమావేశంలో అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు, పిల్లల తల్లిదండ్రులు తప్పనిసరిగా హాజరయ్యేలా చూడాలని అన్నారు.హా పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. గత సంవత్సరం హాజర శాతం అధికంగా ఉన్న విద్యార్థుల, మంచి ఫలితాలు సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులను, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ హా ను పాఠశాల ప్రారంభం సందర్భంగా సన్మానించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల లక్ష్యాలు తల్లిదండ్రులకు స్పష్టంగా తెలిసేలా ముందు రోజే తెలియజేయాల న్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి,హౌజింగ్ పి సి ఓ. నరేందర్, జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య, జి సి డి వో కవిత, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మిల్లర్లు సి ఎమ్ ఆర్ డెలివరీ త్వరితగతిన పూర్తి చేసి ఇవ్వాలి

## - లేనిచో కఠిన చర్యలు తీసుకోబడును-- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్






కామారెడ్డి ,జూన్ 5,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లాలోని మిల్లర్లు సి ఎమ్ ఆర్. డెలివరిని త్వరితగతిన పూర్తి చేయాలని అలాగే బ్యాంక్ గ్యారెంటీలు సమర్పించాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఐ డి ఓ సి కార్యాలయపు కాన్ఫరెన్స్ హాలులో రైస్ మిల్లర్ల, పౌరసరఫరాల అధికారులతో సి ఎమ్ ఆర్ డెలివరి గురించి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిల్లర్లు సి ఎమ్ ఆర్ డెలివరీ త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రభుత్వం రబీ 2023-24 27 జూలై 2025 వ తేదీ వరకు గడువు ఇచ్చిందని పెండింగ్ సి ఎమ్ ఆర్ డెలివరి పూర్తి చేయాలని అన్నారు. ప్రతి రోజు క్రమం తప్పకుండా మిల్లింగ్ జరగాలని, నిర్ణిత సమయానికి సి ఎమ్ ఆర్ డెలివరి పూర్తి చేయాలని రైస్ మిల్లర్లను ఆదేశించారు. సి ఎమ్ ఆర్. డెలివరి చేయని మిల్లులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని 100 శాతం సి ఎమ్ ఆర్. డెలివరి చేయాలని మిల్లులకు అలాగే 100% సి.ఎం.ఆర్. పూర్తి చేసేల అధికారులు ప్రణాళిక తయారు చేయాలని గడువులోగా సి.ఎం.ఆర్. అందించాలని బ్యాంక్ గ్యారెంటీలు వారం లోగ జిల్లా కార్యాలయంలో సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.విక్టర్, జిల్లా పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్, డి సి ఎస్.ఓ మల్లికార్జున బాబు, లీడ్ బ్యాంక్ మేనేజర్ చంద్రశేఖర్, జిల్లా రైస్ మిల్లర్ కార్యవర్గం, జిల్లాలోని బాయిల్ %ండ్ రా రైస్ మిల్లుల యజమానులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే విజయరమణ రావు

పెద్దపల్లి, (ప్రతినిధి జూన్ 05 ( తెలంగాణ పత్రిక ) పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఇందిరా మహిళా శక్తి గ్రూపుకి కేటాయించిన క్యాంటిన్ ను స్థానిక ఎమ్మెల్యే విజయరమణ రావు నాయకులు, ఆసుపత్రి అధికారులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూపెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి లో ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా ఆసుపత్రి కి వచ్చి వెళ్లే ప్రజల కోసం, రోగుల కోసం ప్రభుత్వ ప్రోత్సాహంతోని ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీతోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన మహిళా క్యాంటిన్ ను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. మహిళలకు జీవనోపాధి కల్పించడంకోసం రాష్ట్ర ప్రభుత్వం మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుంది. మహిళా గ్రూపుల ద్వారా మహిళలకు సేవా చేసే అవకాశం రావడం చాలా గర్వకారణం అందరి సహకారంతో ఈ మహిళా క్యాంటిన్ ముందు ముందు కూడా మంచి పురోగతి సాధించాలని ఎమ్మెల్యే కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప,నుగుల్ల మల్లయ్య, భూతగడ్డ సంపత్,బొడ్డుపల్లి శ్రీనివాస్, ఉప్పు రాజు, బొంకురి అవినాష్, జడల సురేందర్, దొడ్డుపల్లి జెగదీష్,తూముల సుభాష్, గుజ్జుల కుమార్, నమనని శ్రీనివాస్,ఆసుపత్రి జిల్లా సూపరింటెండెంట్ శ్రీధర్,డిస్ట్రిక్ట్ రూరల్ డెవలప్మెంట్ ఆఫీసర్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# మన నుంచే మార్పు ప్రారంభం కావాలి

## కలెక్టరేట్ ప్లాస్టిక్ వాడకం తగ్గిస్తూ వాటి డిస్పోజల్ పకడ్బందీగా చేయాలి-కలెక్టరేట్ ఆవరణలో ఏక్ పెడ్ మాకేనామ్ కార్యక్రమంలో మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష






పెద్దపల్లి,(ప్రతినిధి జూన్ 05 ( తెలంగాణ పత్రిక ) సమాజంలో మనం ఆశి స్తున్న మార్పు మన నుంచే ప్రారంభం కావాలని, మనం ముందు ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని, చెత్తను సెగ్రిగేట్ చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం అటవీ శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలో డీసీపీ కరుణాకర్, అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి ఏక్ పెడ్ మాకే నామ్ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, మాట్లాడుతూ, ప్రతి వ్యక్తి తన తల్లి పేరిట మొక్కలు నాటాలని తద్వారా ఆ ఫ్లోర్గతను తగ్గించుకొని పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలన్నారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కార్యాలయ ఆవరణలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, మనం వినియోగించిన ప్లాస్టిక్ చెత్త సెగ్రిగేట్ చేయాలని కలెక్టర్ సూచించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ స్టాఫ్ పూర్తి స్థాయిలో ఇంటి వద్ద కూడా ప్లాస్టిక్ వాడకం నివారించాలని, చెత్తను సెగ్రిగేట్ చేయాలని, ప్రజలలో మనం ఆశిస్తున్న మార్పు మనం ప్రారంభం కావాలని కలెక్టర్ తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ ఆవరణలో ప్లాస్టిక్ ఏరి వేత కార్యక్రమంలో అటవీ శాఖ అధికారి శివయ్య, అటవీ శాఖ సిబ్బంది,జిల్లా అధికారులు, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది తో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## కామారెడ్డిలో మార్కండేయ విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న షబ్బీర్ అలీ




కామారెడ్డి ,జూన్ 5,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) శ్రీ భక్త మార్కండేయ స్వామి యంత్ర-మూర్తి ప్రతిష్టాపన కార్యక్రమానికి గురువారం ముఖ్యఅతిథిగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పాల్గొన్నారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ భక్త మార్కండేయ స్వామి యంత్ర-మూర్తి ప్రతిష్టాపన ముఖ్యఅతిథిగా పాల్గొనడం ఆనందంగా ఉంది శివుడి అనుగ్రహం ద్వారా మార్కండేయుడు చిరంజీవి అయ్యాడు శివుని శక్తి మరియు భక్తుడి భక్తిని ప్రదర్శిస్తుంది.హాభగవంతునిపై నమ్మకం ఉంటే, ఎవరూ మరణం నుండి భయపడాల్సిన అవసరం లేదు. నేను ముస్లిం అయినా మార్కండే యుడు నాతో సేవ చేయించు కుంటున్నాడు నేను సేవ చేస్తున్నాను ఈ దేవునికి లేనిఅసమానతలు మామూలు భక్తులమైన మనకెందుకు అసమానతలు అన్నారు అందరు కలిసిమెలిసి ఉండి మన సంఘాన్ని మన సమాజాన్ని ముందుకు తీసుకెళ్దాం. అభివృద్ధి చేసుకుందాం అన్నారు.

## పాల్వంచలో జరిగిన పలు శుభకార్యాల్లో పాల్గొన్నరాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల.



కొత్తగూడెం ఆర్ సి జూన్ 5 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచలో గురువారం జరిగిన పలు శుభ కార్యక్రమాల్లో,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ,డైరెక్టర్ డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. పాత పాల్వంచకు చెందిన ఫైర్ ఆఫీసర్ మురహరి కూతురి, కుమార్తె పుష్పాలంకరణ వేడుకల్లో,కొత్వాల, సతీమణి విమలాదేవి,దంపతులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. పాత పాల్వంచకు చెందిన కెటీపీఎస్ ఉద్యోగి,పోరండ్ల కర్ణ,దుర్గమ్మల, కుమార్తె,రూప, సాయి,ల వివాహ వేడుకల్లో కొత్వాల, పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

## ప్రపంచ పర్యావరణాన్ని కాపాడాలంటే పెరుగుతున్న భూతాపం



సంగారెడ్డి జూన్ 5 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి. ప్రపంచంలో నానాటికి తిరుగుతున్న జనాభా కారణంగా పల్లెలు, పట్టణాలు అని తేడా లేకుండా, సిమెంట్ రోడ్లు తారు రోడ్లు తో మట్టి అన్నదే కనుమరుగైపోయి ంది. భూమిలోకి వర్షపు నీరు ఇంకే అవకాశం లేకుండా పోయింది. పెరిగిన జనాభాకు అనుగుణంగా ఇల్లు నిర్మించడం కోసం చెట్లని నరికేస్తున్నారు, చివరకు పంట పొలాలు కూడా ఇళ్ల స్థలాలుగా మరియు పెద్ద పెద్ద వెంచర్లుగా చేసి అమ్మడం జరుగుతుంది. ఇలాంటి అప్పుడు పంట పొలాలకు నీళ్లు ఎలా వస్తాయి ఇలా స్థలాలకు నీరు ఎక్కడి నుంచి వస్తుంది మారిపోవడంతో భూతాపం పెరగడంతో పదిమంది నివసించే ప్రదేశంలో 100 మంది ఉంటున్నారు. ఇలాంటి అప్పుడు నివసించే ప్రదేశంలో ఉగ్రభజలాలన్నీ తోడేస్తున్నారు. పరిశ్రమలు ఎక్కువ తొడుకుంటుంటే రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఇంకో దిక్కు నీళ్లను తోడేసుకుంటే భూతాపాన్ని ఎవరు ఆపగలరు. పర్యావరణాన్ని ఎవరు కాపాడగలరు అనే ప్రశ్నార్థకంగా మిగిలింది. ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించడమే ఈ ఏడాది పర్యావరణ దినోత్సవం గా ఐక్యరాజ్యసమితి నిర్ణయించింది మొక్కలు నాటడం, పర్యావరణాన్ని కాపాడుకోవడం మన చేతుల్లోనే ఉంది ప్లాస్టిక్ పూతతో విస్తరాకులు, మైనం పూత కలిగిన మంచినీటి టీ గ్లాసులు, వాడుతున్నారు సహజసిద్ధమైన మోదుగు అరటి ఆకులు, స్టీల్ గ్లాసులు వాడితే మేలు, వాహనాలకు పొల్యూషన్ చెక్కు తప్పనిసరి కాలుష్యాన్ని తగ్గించాలంటే ఎలక్ట్రికల్ వాహనాలే ప్రత్యామ్నాయంగా తెలుస్తుంది. ఇలాంటి అప్పుడు కుటుంబ నియంత్రణ పద్ధతి కూడా పాటించాలని పర్యావరణ పరిరక్షణ మన చేతుల్లో ఉంటుంది కాబట్టి మొట్టమొదటిగా కుటుంబ పరిరక్షణ పాటించవలసిందే ప్రతి ఒక్కరూ.

## మారుతి హాస్పిటల్ ప్రారంభోత్సవానికి హాజరైనా సుడా చైర్మన్

కరీంనగర్ టౌన్, జూన్ 5(తెలంగాణ పత్రిక) కరీంనగర్ లోని సాయినగర్ రాజా థియేటర్ దగ్గర నూతనంగా ఏర్పాటుచేసిన మారుతి హాస్పిటల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి.



# భూసమస్యల పరిష్కారానికి భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులు: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ జిల్లా:– ప్రతినిధి జూన్ 5 తెలంగాణ పత్రిక : ప్రజల భూ సంబంధిత సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. గురువారం మామడ మండలంలోని ఆరేపల్లి గ్రామంలో నిర్వహించిన భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం భూభారతి చట్టాన్ని రూపొందించి అమలులోకి తెచ్చిందని తెలిపారు. కుంటాల మండలంలో ఇప్పటికే పైలట్ ప్రాజెక్టు కింద సదస్సులు విజయవంతంగా నిర్వహించామని, ఇప్పుడు రెండో విడత భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులు ఈనెల 3వ తేదీ నుంచి 20వ తేదీ వరకు జిల్లాలో నిర్వర్తించబోతున్నామని చెప్పారు. గ్రామ రెవెన్యూ సదస్సుల్లో ప్రజలు తమ భూ సమస్యలపై దరఖాస్తులు సమర్పించి పరిష్కారం పొందవచ్చని తెలిపారు. సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను అధికారులు సక్రమంగా రిజిస్టర్లలో నమోదు చేయాలని ఆదేశించారు. అనంతరం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గ్రామంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. ఆర్డీవో రత్నకళ్యాణి, తహసిల్దార్ శ్రీనివాస్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడపిల్లల వివాహాలకు పుస్తే,మట్టెలు అందజేత వధువుల కు చీరలను అందజేసిన శ్రీ కల్కి భగవాన్ ఆలయం

కామారెడ్డి ,జూన్ 5,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన అయిత బాలచంద్రం లలిత దంపతులు కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన మ్యాదరి స్వప్న నాగరాజుల కుమార్తె మ్యాదరి సదా,మద్నూర్ మండలం సుల్తాన్ పేట్ గ్రామానికి చెందిన అమృత వార్ పోషవ్వ అనుమబోయి ల కుమార్తె అమృతవార్ మహిత ల వివాహాలకు పుస్తె మట్టె లను, వధువులకు చీరలను శ్రీ కల్కి భగవాన్ ఆలయం ద్వారా అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ నేటి సమాజంలో కోట్ల రూపాయల డబ్బు ఉన్న పేదవారికి సహాయం చేయాలనే ఆలోచన కొద్దిమందిలో మాత్రమే ఉంటుందని అలాంటి వారిలో అయిత బాలచంద్రం లలిత దంపతులు ఇప్పటివరకు 33 మంది ఆడపిల్లల వివాహాలకు అందజేయడం జరిగిందని,108 మంది ఆడపిల్లల పెళ్లిళ్లకు పుస్తే,మట్టలు ఇవ్వడానికి ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. సామాజిక సేవ కునిదర్శనమని వారికి ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్



ఐవిఎఫ్,కామారెడ్డి రక్తదాతల సమూహం తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రం చంద్రశేఖర్, గోవింద్ భాస్కర్,పార్షి కామ్ శెట్టి,ఎర్రం విజయ్ కుమార్,పప్పుల శ్రావణి,పబ్బ జ్యోతి,పాత స్వరూప,పబ్బు స్వప్న లు పాల్గొనడం జరిగింది.

# పెరకపల్లేలో ఘనంగా పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట

## - పెద్ద ఎత్తున హాజరైన భక్తులకు మహా అన్న ప్రసాదం ఏర్పాటు...- పోచమ్మ ఆలయం నిర్మాణంతోపాటు విగ్రహ ప్రతిష్టతో గ్రామస్తుల్లో సంతోషం...






సైదాపూర్,జూన్ 5(తెలంగాణ పత్రిక):కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం పెరుకపల్లి గ్రామంలో గురువారం పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని గ్రామస్తులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుండి అర్చకులు పాలకుర్తి సుబ్రహ్మణ్య శర్మ ఉదయం నుండి ఆలయం వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున హాజరైన భక్తులకు మధ్య పోచమ్మ తల్లి విగ్రహాన్ని ప్రతిష్టించారు. పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో పోచమ్మ తల్లి ఆలయం నిర్మించి విగ్రహ ప్రతిష్ట చేయడంతో గ్రామస్తుల్లో సంతోషం నెలకొంది. అనంతరం పెద్ద ఎత్తున హాజరైన భక్తులకు మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పోతరాజు శ్రీనివాస్,ముత్యాల మల్లేష్ యాదవ్,ప్రముఖ డాక్టర్ పోతరాజు శ్రీనివాస్, పోతరాజు సుధాకర్,లచ్చయ్య, పోతరాజు ఎర్ర కర్ణాకర్,మల్లేశం, వేణు, వేణుగోపాల్,(.శీనివాస్,లచ్చయ్య,కరుణాకర్, కనకయ్య,జక్కోజ్ కుమార్, నాగభూషణం,కానుగంటి బిక్షపతి,లక్కర్సు బుచ్చయ్య, కుమారస్వామి, పాపయ్య, రామ్మూర్తి,సుదర్శన చారి, తిప్పని పోతరాజు,సదాశివ దేవయ్య, కరుణాకర్,రమేష్,అనిల్,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విద్యార్థుల విద్య సామర్థ్యాల పెంపునకు కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు,ఎంఈఓ లు కృషిచేయాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



పెద్దపల్లి,ప్రతినిధి జూన్ 5 ( తెలంగాణ పత్రిక) విద్యార్థుల విద్య సామర్థ్యాల పెంపునకు కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు,ఎంఈఓ లు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. గురువారం రోజున పెద్దపల్లి అమర్ నగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర లో జరిగిన కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు, ఎంఈఓ ల వర్క్ షాప్ ను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షమాట్లాడుతూ జూన్ 12వ తారీకు నుండి విద్యా సంవత్సరం మొదలవుతుందని , కావున పాఠశాల ప్రారంభం నుండే విద్యార్థుల యొక్క అభ్యాసన సామర్థ్యాలను పెంచడంలో ప్రతి ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ విద్యా సంవత్సరం ప్రారంభం కంటే ముందే ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు హెడ్మాస్టర్ మరియు ఎంఈఓ లు అందరూ కూడా వృత్యంత్ర శిక్షణ పొంది ఉన్నారని ,కావున బోధన నైపుణ్యాలను మెరుగుపరుచుకొని ప్రతి విద్యార్థి యొక్క బోధన సామర్థ్యాలను పెంచాలని గత సంవత్సరం ప్రాథమిక పాఠశాలలో ఎఫ్ .ఎల్. ఎన్ అంత్య పరీక్షలో 69% అచీవ్మెంట్ పొందడం జరిగిందని, ఈసారి విద్యార్థులు ధారాళంగా చదవడంలో అర్థం చేసుకొని రాయడంలో మరియు గణిత సామర్థ్యాలను చాలా చక్కగా చేయడంలో కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు మరియు ఎంఈఓ లు ప్రతినెల జరిగే కాంప్లెక్స్ సమావేశాలలో ప్రత్యేక శ్రద్ధ చూపుతూ 85% అచీవ్మెంట్ ప్లానింగ్ చేసుకోవాలని దీనికి అన్ని విధాలుగా జిల్లా విద్యాశాఖ సహాయ సహకారాలు అందిస్తుందని, ప్రతినెల సందర్శించిన పాఠశాలలో సమీక్షలు నిర్వహించి ఎక్కడైతే సామర్థ్యాలు పెంచాలో అక్కడ ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యాలను పెంచడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి మాధవి, ఏ.ఎం.ఓ. పి.ఎం షేక్ ,ఎంఈఓ లు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం



వనపర్తి జిల్లా ఆత్మకూర్ తెలంగాణ పత్రిక జూన్ 5వనపర్తి జిల్లా ఆత్మకూర్ మున్సిపాలిటీ కేంద్రంలోపోషమ్మ,కరెమ్మ,భూ లక్ష్మమ్మ,కోటమైసమ్మ,బొడ్రాల ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం గురువారం ఆత్మకూరు పట్టణంలో భక్తిశ్రద్ధలతో కొన్ని సాగింది. తెలంగాణ రాష్ట్ర మక్తల్ మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. మున్సిపల్ మాజీ చైర్మన్ గాయత్రి రవికుమార్ యాదవ్,మున్సిపల్ వైస్ మాజీ చైర్మన్ విజయ్ భాస్కర్ రెడ్డి,పిఎ.సిఎస్ ప్రెసిడెంట్,లక్ష్మీకాంత్ రెడ్డి,మక్తల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహ గౌడ్,మాజీ ఎంపీపీ బంగారు శ్రీనివాసులు,మాజీ వైస్ ఎంపీపీ కోటేష్ ,మాజీ కౌన్సిలర్ రామకృష్ణ,విష్ణువర్ధన్ రెడ్డి,మాజీ కోఆప్షన్ నెంబర్ రియాజ్ అలీ,మాసన్న,జానకి రాములు,కర్రె శీను,సోంబాబు, సిద్దు,అంజి. తదితరులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆత్మకూరు మండల కేంద్రంలో నాభి బొడ్రాళ్ళ స్థాపన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి కార్యక్రమంలో బిజెపి మండల నాయకుడు అశోక్ భూపాల్ యాదవ్ రాష్ట్ర బీజేవైఎం కార్యవర్గ సభ్యులు మనోహర్ గౌడ్ ఎస్సీ మోర్చా జిల్లా నాయకులు బోరెల్లి రామ్, మండల నాయకులు దండు రవి, అశోక్ నంద కుమ్మరి మాసన్న మండల యువకులు పాల్గొన్నారు.

# భూభారతితో భూ సమస్యలు పరిష్కారం

## - భూములపై రైతులకు పూర్తి హక్కు కల్పించేందుకే భూభారతి..- ఇందుర్తి రెవెన్యూ సదస్సులో 277దరఖాస్తులు...-రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలన్న తహసిల్దార్ ముద్దసాని రమేష్...



చిగురుమామిడి,జూన్ 5(తెలంగాణ పత్రిక):భూ యజమానులు,రైతులు తమ భూమి రికార్డుల్లో ఏమైనా తప్పులు ఉన్న, అర్హత ఉండి రెవిన్యూ రికార్డుల్లో పేర్లు నమోదు కాకపోయినా ఇతర భూ సమస్యలు ఉన్న అన్ని గ్రామాల్లో నిర్వహించే భూభారతి రెవెన్యూ గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని చిగురుమామిడి తాహశీల్దార్ ముద్దసాని రమేష్ కోరారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలోని రైతు వేదికలో గురువారం ఏర్పాటు చేసిన భూభారతి రెవెన్యూ సదస్సులో తహసిల్దార్ మాట్లాడుతూ భూ భారతి చట్టంతో భూ సమస్యలు పూర్తిగా పరిష్కారం అవుతాయని,భూమి యజమానులకు పూర్తి హక్కులు కల్పించేందుకే రాష్ట్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని అమలు చేస్తుందని తాసిల్దార్ పేర్కొన్నారు.రెవెన్యూ సదస్సులో రైతులు దరఖాస్తు చేసుకున్న సమస్యపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి పరిష్కరిస్తామని తెలిపారు. ఇందుర్తి రెవెన్యూ పరిధిలోని గాగిరెడ్డిపల్లె, ఓగులాపూర్,గునుకులపల్లె గ్రామాల్లోని భూ సమస్యలు ఉన్న రైతుల నుండి మొదటి రోజు 277దరఖాస్తులను స్వీకరించినట్లు తహసిల్దార్ వివరించారు. అనంతరం రైతులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, కాంతాల రామ్ రెడ్డి, వెన్నం రాజిరెడ్డిలు మాట్లాడుతూ గత ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలతో భూ యజమానుల సమయం లేకుండానే భూములను ఇతర పేర్ల మీద మార్చారని, దీంతో బాధిత రైతులు రెవెన్యూ కార్యాలయంలో చుట్టూ తిరుగుతూ మానసికంగా కృంగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ వ్యవస్థలో నాడు చేసిన తప్పులతో రైతులు ఇబ్బంది పడవద్దు అనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని పక్కగా అమలు చేస్తుందని గడ్డం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.రైతుల వద్దకే వచ్చి రైతుల సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కృషిని రైతులు ప్రజలు హర్షిస్తున్నారని,కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని తెలిపారు. ఓగులాపూర్ గ్రామానికి చెందిన బండి పోచవ్వ,చింతగట్టు ఐలవ్వ, నరసయ్య, జెల్లా శివాజీ,జెల్ల భవానిలు చాలా సంవత్సరాలుగా తమ భూ సమస్యలు పరిష్కారం కావడం లేదని రెవెన్యూ సదస్సు వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రెవెన్యూ సదస్సులో డిప్యూటీ తహసిల్దార్ స్వరూప రాణి, ఆర్ఐలు అరుణ్ కుమార్,తారా దేవి,రెవిన్యూ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి రెవెన్యూ సదస్సులు రైతులు సద్వినియోగం చేసుకోవాలి:కామారెడ్డి జిల్లా కలెక్టర్




కామారెడ్డి , జూన్ 5,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ గురువారం భూభారతి రెవిన్యూ సదస్సు సాధశివనగర్ మండలంలోని యాచారం గ్రామంలో పాల్గొని భూ సమస్యలు పరిష్కారం కోసం ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు, యాచారం గ్రామంలోని రేషన్ బియ్యం పంపిణీ పనితీరు పరిశీలించి సక్రమంగా పంపిణీ చేయమని ఆదేశించడం జరిగింది. యాచారం గ్రామంలో బి గణేష్ ఇందిరమ్మ ఇల్లు మార్కింగ్ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులు తొందరగా గృహ నిర్మాణం చేసుకోవాలని బిల్లులు మంజూరు కూడా వెంటనే చేయడం జరుగుతుంది అని తెలపడం జరిగింది. వజపల్లి తండా గ్రామంలో పశువుల షెడ్డు, ఫా పౌండ్, నర్సరీ , ప్రకృతి వనం సందర్శించారు వర్షపు నీటి సంరక్షణ కోసం రైతుల విధిగా పామ్ పౌండ్ ఉపాధి హామీ పథకంలో నిర్మించుకోవాలని సూచించారు ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినం పురస్కరించుకొని యాచారం మరియు వజపల్లి తాండ గ్రామంలో మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సంగ్య నాయక్, మండల ప్రత్యేక అధికారి సతీష్ యాదవ్, రెవిన్యూ డివిజనల్ అధికారి వీణ, %ణ% హౌసింగ్ విజయపాల్ రెడ్డి, డిస్టిక్ సివిల్ సప్లై అధికారి మల్లికార్జున, జిల్లా అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి,మండల స్థాయి అధికారులు ఎంపీడీవో సంతోష్ కుమార్, తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపిఓ సురేందర్ రెడ్డి, ఎంఈఓ యోసెఫ్, ఏపీఎం రాజారెడ్డి, ఏపీవో శ్రీనివాస్ ఏఈ హౌసింగ్ సుచిత్ర తదితరులు పాల్గొన్నారు

# ప్రాగా టూల్స్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీలో న్యాయస్థానం ఆదేశాలతో సర్వే చేసిన రెవెన్యూ అధికారులు

## ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు తో భారీ బందోబస్తు: ఇన్స్పెక్టర్

సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూన్ 05 తెలంగాణ పత్రిక : బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధి లోని ఓల్డ్ బోయినపల్లి రాజరాజేశ్వరి నగర్ లోని ప్రాగా టూల్స్ ఆఫిసర్స్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ ఇండ్ల స్థలాల విషయంలో న్యాయస్థానం ఉత్తర్వుల మేరకు రెవిన్యూ శాఖ అధికారుల విధులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా రక్షణగా పోలీసులు విధులు నిర్వహించినట్లు బోయన్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్.తిరుపతి రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ప్రాగా టూల్స్ ఆఫిసర్స్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ సభ్యులకు అదే విధంగా ఇతరులు కొంతమంది కి సంబంధించిన బంధువులకు మధ్య గత 35సంవత్సరాల కు పైగా విభేదాలు ఉండడంతో సొసైటీ సభ్యులు కోర్టులను ఆశ్రయించారు. కాగా ఇటీవల హైకోర్టు ప్రాగా టూల్స్ ఆఫిసర్స్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ సభ్యులకే ఆ స్థలం చెందుతుంది,అని ఉత్తర్వులు వెలువరించింది. ఈ నేపథ్యంలో బాలానగర్ (గిరిధావర్) రెవిన్యూ ఇన్స్పెక్టర్ నాగమణి పర్యవేక్షణలో ఈ ప్రాంతాన్ని పరిశీలించి సర్వే నిర్వహించారు. ఈ మేరకు అక్కడ ఎలాంటి గొడవలు,అవాంచనీయ సంఘటనలు జరగకుండా,సంబందిత రెవెన్యూ అధికారుల విధులకు ఎలాంటి ఆటంకాలు జరగకుండా



భారీ పోలిసు బందోబస్తు నిర్వహించినట్లు ఇన్స్పెక్టర్ తెలియజేశారు. ఈ క్రమమం లో కొందరు వ్యక్తులు అక్కడ గొడవ చేయడానికి ప్రయత్నించారు. దీంతో సరైన పత్రాలు ఉంటే లోపలి అనుమతి ఇస్తాం అని లేదంటే చట్ట పరమైన చర్యలు తప్పవని హెచ్చరించడంతో సదరు వ్యక్తులు వెనక్కి వెళ్లిపోయినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో సబ్ ఇన్స్పెక్టర్లు శివ శంకర్,గిరిధర్,లతో పాటు భారీ సంఖ్యలో పోలీసులు సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు..

# ప్రపంచపర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా. మున్సిపాలిటీ 23వ వార్డు కూలీ లైన్లో పచ్చదనం పరిశుభ్రత స్వచ్ఛ పర్య వేక్షన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు

కొత్తగూడెం ఆర్ సి జూన్ 5 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. ఈ సందర్భంగా జరిగిన సదస్సులో ముఖ్య అతిథిగా హాజరైన కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీమతికే. సుజాత గారు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్ వై. శ్రీనివాస్ రెడ్డి, మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ప్రతి ఒక్కరు ఉంచుకోవాలని, పచ్చదనాన్ని , స్వచ్ఛధనాన్ని, ప్రతి ఒక్కరూ పరిరక్షించాలని, ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలని, అన్ని బస్తీలలో తడి చెత్త పొడి చెత్తను ప్రతి ఒక్కరు వేరుచేసి ఇవ్వాలని చెప్పారు,సెరిగ్రేషన్ లో భాగంగా తడి చెత్త పొడి చెత్త వేరుచేసి ఇవ్వటంలో 23వ వార్డు కూలీ లైన్ లో డ్వాక్రా గ్రూపులు, మహిళల పాత్రను, 23వ వార్డు ప్రజలను పారిశుధ్య కార్మికులను వారు అభినందించారు,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్ వై. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. కొత్తగూడెం కార్పొరేషన్ గా మారబోతున్న శుభ సందర్భంలో కూలి లైన్ లో పర్యావరణ పరిరక్షణ దినోత్సవ నిర్వహించడం సంతోషకరంగా ఉందని, అన్ని ఏరియాలలో కోతులు కుక్కలను పట్టి వాటిని దూరంగా విడిచి పెట్టాలని ,రానున్న వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని పిచ్చి చెట్లు చెత్తాచెదారం కాల్వల్లో మురుగు లేకుండా గ్యాంగ్ వర్క్స్ చేపించాలని,బ్లీచింగ్ దోమల మందు నిరంతరం చల్లిస్తూ అన్ని వార్డులను బస్తీలను పరిశుభ్రంగా ఉంచాలని ప్రజలకు విష జ్వరాలు రాకుండా మందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు,ఈ సందర్భంగా వార్డు జవాన్ నవీను,




పరిశుద్ధ కార్మికులు కోమలి ,లలిత ,సంజీవ్, రూప, లను మున్సిపల్ కమిషనర్ అధికారులు శాలువాలతో ఘనంగా సత్కరించారు,పచ్చదనం పరిశుభ్రత కాపాడాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తడి చెత్త పొడి చెత్తను వేరు చేసే ఇవ్వాలని కోరుతూ ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించారులి లిఅదేవిధంగా గౌరవ కమీషనర్ గారి చేతులమీదుగా మొక్కలు నాటడం జరిగింద,ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ అహ్మద్ ,వీరభద్రా చారి, అశోక్ చౌహాన్, ఐటీసీ నుండి రవి, వార్డు ఆర్పి మీరాబాయి, వార్డు జవాన్ నవీన్ ,మెప్మా అధికారులు మరియు డ్వాక్రా సంఘాల లీడర్ల సభ్యులు , మహిళా సోదరీమణులు,వార్డు పెద్దలు మున్సిపల్ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు

# మానవత్వం చాటుకున్న జాతీయ బిసి సంక్షేమ సంఘం

## ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మంచర్ల నాగేశ్వరరావు





వెంకటాపురం (తెలంగాణ పత్రిక) జూన్ 5 నిరుపేద కుటుంబాలను పరామర్శించి ఆరోగ్య ఖర్చుల నిమత్తం 6000 రూపాయలు. 50 కేజీల బియ్యం అందజేసి మానవత్వం చాటుకున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మంచెర్ల నాగేశ్వరరావు వెంకటాపురం మండల జాతీయ బిసి సంక్షేమ సంగం కార్యదర్శి బట్ట నాగేందర్ అధ్యర్యంలోలి గత కొంత కాలంగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వంకాయల పెద్ద సమ్మక్క మరియు గుద్దేటి లక్ష్మి గారికి పెరాల్సిస్ తో బాధపడుతున్నా కుటుంబాలకు ఆర్థికంగా సహాయం చేయాలని విషయం తెలుసుకొన్నా గ్రామంలోనీ జాతీయ బిసి సంక్షేమ సంఘం ములుగు జిల్లా ఉపా అధ్యక్షులు మంచర్ల నాగేశ్వరరావు,బట్ట నాగేందర్ తమ వంతు సాయం వంకాయల పెద్ద సమ్మక్క కుటుంబ సభ్యులకు 3000 రూపాయలు. 25 కేజీల రైస్ బ్యాగ్. గుద్దేటి లక్ష్మి కుటుంబ సభ్యులకు 3000 రూపాయలు 25 రైస్ బ్యాగ్ అందజేసి.నీరుపేద కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలవాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యూత్ సభ్యులు సోలం సుధాకర్, కొక్కురి రాజు, మంచర్ల నాగరాజు,బట్ట వెంకటేశ్వర్లు, సొలం సతీష్, బంద రాములు, పొనగంటి కృష్ణారావు, కుంట రఘుబాబు, పొనగంటి ప్రసాద్, బట్ట మోహన్ రావు, గుండారపు కృష్ణ, మంచర్ల సాంబం, కుంట సంపత్,ఎక్కిపోయిన సాయికిరణ్, దర్రాజు కృష్ణమూర్తి, బట్ట పురుషోత్తం, కుంట రఘుబాబు. పోడెం సురేష్. వంకాయల రమేష్. లంజపల్లి నర్సయ్య. బంద శ్రీకాంత్. గుద్దేటి లాల్ సాయం. మాటూరి నర్సింహారావ. మునిగల సోమరాజు. మరియు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని అభినందించారు.

# ప్రపంచ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి భాధ్యత

## ప్రపంచ సాంస్కృతిక పర్యావరణ పరిరక్షణ కమిషన్ నేషనల్ కోఆర్డినేటర్ మద్దిశెట్టి సామేలు



సత్తుపల్లి, జూన్ 05 (తెలంగాణ పత్రిక):ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రపంచ సాంస్కృతిక పర్యావరణ పరిరక్షణ కమిషన్ నేషనల్ కోఆర్డినేటర్ మద్దిశెట్టి సామేలు ప్రపంచ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి భాధ్యత అని తెలిపారు. ప్రతి సంవత్సరం జూన్ 5న జరుపుకునే ఈ దినోత్సవం, మన భూమి యొక్క ప్రాముఖ్యతను, పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను గుర్తుచేస్తుంది అన్నారు. నేడు మనం ఎదుర్కొంటున్న వాతావరణ మార్పులు, కాలుష్యం, జీవవైవిధ్య నష్టం వంటి సవాళ్లు మానవాళి మనుగడకే ప్రమాదకరంగా మారాయి అన్నారు. ఈ విపత్కర పరిస్థితుల నుండి మన గ్రహాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది అన్నారు. ప్రపంచ సాంస్కృతిక పర్యావరణ పరిరక్షణ కమిషన్ జాతీయ కోఆర్డినేటర్గా, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని నేను విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. చిన్న చిన్న చర్యల ద్వారా కూడా మనం గొప్ప మార్పును తీసుకురాగలం అన్నారు. ఉదాహరణకు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, చెట్లను నాటడం మరియు సంరక్షించడం, నీటిని పొదుపుగా వా డటం, పునరుత్పాదక ఇంధన వనరులను ప్రోత్సహించడం, పర్యావరణ స్పృహను పెంచడం, మన పూర్వీకులు అందించిన ప్రకృతి సంపదను భవితరాలకు అందించాల్సిన బాధ్యత మనపై ఉంది అన్నారు. పర్యావరణ పరిరక్షణ అనేది కేవలం ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి నైతిక బాధ్యత అన్నారు దినోత్సవం నాడు మనమంతా పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి, హరిత భవిష్యత్తు కోసం కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

# పర్యావరణ పరిరక్షణకు... ప్రతి ఒక్కరూ తోడ్పడాలి.!

## - సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూన్ 05 (తెలంగాణ పత్రిక):ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సిద్దిపేట మున్సిపల్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సహకారంతో పట్టణంలోని ప్రభుత్వ న్యూ హై స్కూల్ నుండి పాత బస్టాండ్ సర్కిల్ వరకు పర్యావరణం అవగాహన కల్పించేందుకు గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్ ప్రపంచ పర్యావరణ దినోత్సవం పర్యావరణం గూర్చి అవగాహన కల్పించి కాపాడటానికి ప్రోత్సహించేందుకు ఒక ప్రత్యేకమైన రోజుగా పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ వంతుగా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని పిలుపునిచ్చారు. పర్యావరణం మనకు ఒక తల్లి లాంటిదని, పర్యావరణాన్ని కాపాడటం మన ధర్మం, మన సిద్దిపేటను ఆకుపచ్చగా ఉంచడానికి ప్రయత్నించాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి, చెట్లను నరికివేయకూడదని, నీటిని వృధాగా చేయవద్దని, ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారించాలన్నారు. ఒక బాధ్యత గల పౌరులుగా ఉండాలని... మన భవిష్యత్తును కాపాడాలి అని అన్నారు . అంతర్ జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పర్యావరణం పై క్రాంతి స్కూల్ స్టూడెంట్స్ ఫ్లాష్ మాబ్ చేశారు. మానవ పర్యావరణం పై పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఐక్యరాజ్యసమితి సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగిందని.. 1972 జూన్ 5 నుంచి 16 వరకు మానవ పర్యావరణంపై ఐక్యరాజ్యసమితి సమావేశం అయిందన్నారు. ఈ సందర్భంగా 1972 లో యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ ద్వారా ప్రపంచ పర్యావరణ దినోత్సవం ఏర్పాటు చేయబడిందన్నారు. 1973లో మొదటిసారి ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరుపుకున్నారని...అప్పటి నుంచి ప్రతి సంవత్సరం ప్రపంచ పర్యావరణ దినోత్సవమును జూన్ 5 తేదిన అంతర్జాతీయ వైభవంగా జరుపుకుంటున్నారని చెప్పారు. ఈసందర్భంగా అధికారులు 100 రోజుల యాక్షన్ ప్లాన్ పై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం లో డిఈఈ ప్రేరణ, ఎఈఈ పృథ్వీ, టిపిఓ దేవరాజు , టిఎంసి విద్య సాగర్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారి , పొల్యూషన్ కంట్రోల్ బోర్డు టీం , మున్సిపల్ అధికారులు, వార్డ్ ఆఫీసర్స్ మరియు మున్సిపల్ సిబ్బంది , ఎస్ హెచ్ జీ మెంబెర్స్ , బిఎవిఎల్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ నియంత్రణపై నియంత్రణ పాటించాలి:కామారెడ్డి జిల్లా కలెక్టర్



కామారెడ్డి, జూన్ 5,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ప్లాస్టిక్ వినియోగంపై నియంత్రణ పాటించి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా గురువారం జిల్లా కలెక్టర్ కామారెడ్డి మున్సిపాలిటీ లోని సిఎస్ఐ చర్చి గ్రౌండ్ లో వారసంత యందు నిర్వహించిన ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపు మరియు ప్లాస్టిక్ వాడకం నియంత్రణపై నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్వయంగా ప్లాస్టిక్ వ్యర్థాలను ఏరివేసి మాట్లాడారు. పర్యావరణానికి ఇతోధికంగా హాని కలిగించే ప్లాస్టిక్ వస్తువులను వాడకుండా వాటికి బదులుగా జ్యూట్ బ్యాగులను, స్టీలు గ్లాసులు, ప్లేట్లను మరియు ప్లాస్టిక్ ప్రత్యేకంగా పర్యావరణహితమైన వస్తువులనే నిజజీవితంలో వినియోగించి ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేయాలని అన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్క పౌరుడు విరివిగా మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి మరియు జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్, మున్సిపల్ కమిషనర్ రాజేందర్, మెప్మా పీడీ శ్రీధర్, డిఎస్ఓ సిద్దిరాంరెడ్డి, మున్సిపల్ డి ఈ వేణుగోపాల్, టౌన్ ప్లానింగ్ అధికారి గిరిధర్ కుమార్, ఏఇలు,శానిటరీ ఇన్స్పెక్టర్లు, మున్సిపల్ మరియు మెప్మా సిబ్బంది, మున్సిపల్ వార్డు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాబోయే ప్రధాని యోగి ఆదిత్యనాథ్

## ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి, విశ్వహిందూ మహా సంఘటన జాతీయ అధ్యక్షులు యోగి ఆదిత్యనాథ్ పుట్టినరోజు వేడుకల సందర్భంగా మద్దిశెట్టి మనసులోని మాట



సత్తుపల్లి జూన్ 5( తెలంగాణ పత్రిక): సమర్థవంతమైన పరిపాలన దక్షిత, ప్రజా సంక్షేమంపై చూపించే నిస్వార్థమైన రాజనీతి కలిగిన మహా నాయకుడు ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోడీ తర్వాత అంతటి క్రమశిక్షణతో ప్రజాధరణ కలిగిన నాయకుడు ప్రస్తుత ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అని రాబోయే తరానికి కాబోయే ప్రధానమంత్రి అని జూన్ 5 న యోగి ఆదిత్యనాథ్ జన్మదిన వేడుకల్లో విశ్వహిందూ దక్షిణ భారత రాష్ట్రాల ఇన్చార్జి మద్దిశెట్టి సామేలు అన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా తన సుశిక్షమైన పరిపాలన విధానంతో ఉత్తరప్రదేశ్ ను అప్పు లేని రాష్ట్రంగా నిలిపారని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా కేవలం ప్రజలతోనే స్వయంగా మమేకమవుతూ ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను తెలుసుకుంటూ రోజుల వ్యవధిలోనే సమస్యలకు పరిష్కారం చూపుతున్న గొప్ప ముఖ్యమంత్రి యోగి అన్నారు. తన తగ్గింపు స్వభావమే రానున్న రోజుల్లో ఎన్ డి ఏ కూటమి నాయకుల మద్దతుతో ప్రధానమంత్రి అయ్యే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ప్రజా పరిపాలన పై దృష్టి సారిస్తూనే మరోవైపు హిందువుల ఆత్మగౌరవాన్ని, సాంప్రదాయాలను కాపాడే విధంగా విశ్వహిందూ మహా సంఘటనను ప్రపంచవ్యాప్తంగా విస్తరింపజేస్తున్నారని తెలిపారు. ఇప్పటికే 125 దేశాల్లో విశ్వహిందూ మహా సంఘటన కార్యకలాపాలు జరుగుతున్నా యని తెలిపారు. హిందూ ధర్మాన్ని కాపాడటం, హిందు వులపై జరుగుతున్న దాడులను అరికట్టడం, దేవాలయ భూములను కబ్జా కోరల నుండి పరిరక్షిం చడం, తమ ఇష్టదైవాలను పూజించుకునే విధంగా ప్రతి గ్రామంలో దేవాలయాల నిర్మాణాలు చేయడం వంటి కార్యాచరణతో యోగి ఆదిత్యనాథ్ నాయకత్వంలో ప్రణాళిక బద్ధమైన కార్యచరణతో ముందుకెళతామని తెలిపారు. దక్షిణ భారత రాష్ట్రాల ఇన్చార్జిగా బాధ్యతలు అప్పగించినందుకు యోగి ఆదిత్యనాథ్ ఆదేశాలతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో బజరంగదళ్, విశ్వహిందూ పరిషత్, ఆర్ఎస్ఎస్ సహకారంతో హిందూ ధర్మ పరిరక్షణే పనిచేస్తానని ఆయన పుట్టినరోజు సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజులపాటి ఐలయ్య, పానిక రాందాస్, పలగాని శ్రీనివాస్ గౌడ్, లక్ష్మణ్ రావు, సతీష్, సోయం భద్రమ్మ, మోషే, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కి ఉద్యమకళాకారుల వినతి పత్రము






వేములవాడ (తెలంగాణ పత్రిక, జూన్, 05) రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం తేదీ:-5-6-2025 గురు వారం సాయంత్రం 5:30 నిమిషాలకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వేములవాడ నందు తెలంగాణ ఉద్యమ కళాకారుల వినతి పత్రమును వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ పొలిటికల్ అఫైర్స్ కమిటీ %ు% డిలిమిటేషన్ కమిటీ మెంబర్ ఆది శ్రీనివాస్,కి ఉద్యమ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి, వినతి పత్రమును అందచేయడం జరిగింది.అనంతరం యెల్ల పోశెట్టి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు డా. చీమ శ్రీనివాసరావు, ఆదేశానుసారం మేరకు ఈ రోజు తెలంగాణ ఉ ద్యమ కళాకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని గత 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో తెలంగాణ ఉ ద్యమకారులకు కళాకారులకు 250 గజాల ఇంటి స్థలం 25000వేల పెన్షన్ సౌకర్యము కల్పిస్తామని ఆరు గ్యారంటీలలో భాగంగా హామీ ఇవ్వడం జరిగింది ఆ ఎన్నికలలో తెలంగాణ ఉద్యమకారులు ఉద్యమ కళాకారులు ఫోరం (టి యూ ఎఫ్) కాంగ్రెస్ పార్టీ గెలవడానికి ముఖ్య పాత్ర పోషించడం జరిగింది మీరు ఇచ్చిన హామీలు అన్నింటిని నెరవేరుస్తూ ప్రజా పాలన ప్రభుత్వం పని చేస్తున్నందుకు ధన్యవాదములు అదే విధంగా తెలంగాణ ఉద్యమకారులకు కళాకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము హామీల కమిటీ ఏర్పాటు చేసి తెలంగాణ ఉద్యమకారులకు కళాకారులను గుర్తించి గుర్తింపు కార్డులను జారీ చేయాలి. సంక్షేమ పథకాలలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లలో రాజీవ్ యువ వికాస్ పథకంలో 20% శాతం కోటా కళాకారులకు ఉద్యమకారులకు కేటాయించాలి.తెలంగాణ ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి 10 వేల కోట్లు బడ్జెట్ కేటాయించాలి. తెలంగాణ సాంస్కృతిక సారధిలో కళాకారులకు 1000 ఉద్యోగా ఉపాధి అవకాశాలు కల్పించి ఉద్యమ కళాకారులకు కేటాయించాలని కాంగ్రెస్ పార్టీని కోరుచున్నాము అనంతరం వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మాట్లాడుతూ ఇట్టి విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలియజేస్తానని ఉద్యమకారులకు ఉద్యమ కళాకారులకు నా వంతు పూర్తి సహాయ సహకారాలు చేస్తానని తెలియజేశారు అనంతరం ఉత్తర తెలంగాణ కళాకారుల కోఆర్డినేటర్ బొద్దు రాములు, మాట్లాడుతూ మా కళాకారులకు మీ వంతు సహాయం చేయాలని మా కళాకారుల మీద మీ ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని ఎమ్మెల్యే ని కోరుతూ కృతజ్ఞతలు తెలియజేశారు ఇట్టి కార్యక్రమం నందు ఉద్యమ కళాకారుల అధ్యక్షులు బొజ్జ కనకయ్య, కళాకారుల జిల్లా అధ్యక్షులు వారాల దేవయ్య, కళాకారుల ప్రధాన కార్యదర్శి మనువాద లక్ష్మీనారాయణ జిల్లా ఉపాధ్యక్షులు కనపర్తి హనుమాన్లు బుర్రి శంకరయ్య, హనుమకొండ జిల్లా కన్వీనర్ వెన్నమల్ల వెంకటేష్ , వేములవాడ నృత్య కళాకారుల ప్రధాన కార్యదర్శి వెంపటి సంతోష్ కుమార్, ఎర్ర రవిరాజా, మామిండ్ల సత్తయ్య దొంగరి లక్ష్మీ రాజం పుల్లం లచ్చయ్య నేరెళ్ల ముత్యం గౌడ్, నాగరాజు, భూత అంజగౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు వివిధ మండలాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి మహిళా కళాకారులు తదితరులు పాల్గొన్నారు

# రైతుల పాలిట వరం భూభారతి

# -రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## -ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి-తాళ్లపల్లిగూడలో భూభారతి అవగాహన సదస్సు



మంచాల జూన్ 05 (తెలంగాణ పత్రిక):-భూ రికార్డులో తప్పులను సరిదిద్దడానికి రైతులకు మెరుగైన సేవలను అందించడానికి భూభారతి చట్టం తీసుకొచ్చినట్లు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు.గురువారం రోజున తాళ్లపల్లిగూడలో జరిగిన భూభారతి అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూభారతి పోర్టల్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల వ్యవసాయ భూముల నిర్వహణ కోసం భువివాదాలు లేని తెలంగాణ లక్ష్యంగా ప్రజల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం ప్రారంభించినట్లు తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో ఆర్డీవో అనంత రెడ్డి,ఎమ్మార్వో ప్రసాదరావు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి,భూపతిగళ్ల మహిపాల్,ఈసీ శేఖర్ గౌడ్,పాండురంగారెడ్డి,వీఆర్ వన్ ఫౌండర్ వెంకటేశ్వర రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్,బైరక రమాకాంత్ రెడ్డి,చీమల జంగయ్య యాదవ్,పెర్క మూర్తి,గోరి పిరేష్,గౌడ్,జలమోని సత్తయ్య,లింగాల మల్లేష్,కాస గణేష్ యాదవ్,ఏర్పుల నర్సింహ,యశమోని శేఖర్ యాదవ్,గుడ్డిమల్ల చంద్రయ్య,మార నరేష్,అంతటి రాజు గౌడ్,మంతని శివ యాదవ్,అమ్మనబోలు భరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ముగిసిన శ్రీ గురు పీఠం విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవాలు

## ముఖ్య అతిథులుగా విశ్వ యోగి విశ్వంజీ మహారాజ్- ప్రభుత్వ సలహాదారుడు కేసి వేణుగోపాల్ దంపతులు





శివ్వంపేట/ తెలంగాణ పత్రిక 05మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలోని గూడూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ గురు పీఠంలో దేవత మూర్తుల విగ్రహాల ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం మూడు రోజుల లోభాగంగా మూడవ రోజు శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పెద్ద గోనిజన్నారం శివకుమార్ గౌడ్ రమాదేవి దంపతుల ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో వేద పండితుల మధ్య గవ్యాంతపూజలు, మూర్తులు, వాస్తు పూజ, వాస్తు హోమము, వాస్తు బలి పర్యగ్నీకరణ, గ్రామ ప్రదక్షిణ, లక్ష గోధారణ, జలాధివాసము, క్షీరాధివాసము, నీరాజన, మంత్రపుష్పములు, తీర్థ ప్రసాద వినియోగము. ధాన్యాధివాసము, శాంతి కుంభ స్థాపనలు, శాలార్చన, మంటపార్చన, మూర్తిహోమ, శాంతిహోమ, దిశాహోమ, అంగ ప్రత్యంగ హోమములు, వస్త్రాధివాసము , పొలాదివాసము, హారతి మంత్రపుష్పము వంటి కార్యక్రమాలు వేద పండితుల మధ్య మూడవ రోజు పూజాకార్యక్రమాలు కన్నుల పండుగ నిర్వహించారు. సహకారంతో శ్రీ దత్తాత్రేయ స్వామి, మరియు శ్రీ సాయి బాబ దేవాలయమునకు వచ్చిన భక్తులకు శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్ రమాదేవి పుణ్య దంపతులు గురు పీఠం ట్రస్ట్ సభ్యుల సహకారంతో దర్శనమునకు వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారుడు కే సి వేణుగోపాల్ నర్సాపూర్ ఆర్డీవో మైపాల్ రెడ్డి సీఐ రంగా కృష్ణ శివ్వంపేట ఎమ్మార్వో కమలాద్రి శివ్వంపేట ఎస్సై మధుకర్ రెడ్డి గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా బి ఆర్ఎస్ సీనియర్ నాయకుడు పబ్బ రమేష్ గుప్తా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రాజా రమణ గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొడకని సుదర్శన్ గౌడ్ శ్రీ గురు పీఠం ట్రస్ట్ సభ్యులు రమాదేవి సూర్యం కుమార్ గౌడ్ శ్రీనివాస్ గౌడ్ రాజా రమణ గౌడ్ పబ్బ మహేష్ గుప్తా మారెళ్ళ మోహన్రావు నోముల హనుమాన్ రాజ్యం బిక్షపతి మాధవరెడ్డి కొడకంచి శ్రీనివాస్ గౌడ్ శాస్త్రుల వామన్ శర్మ వేద పండితులు మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్ లు పాల్గొన్నారు.

## మాజీ సొసైటీ డైరెక్టర్ కృష్ణారెడ్డి మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ కుటుంబాలకు పరామర్శ.



కోటగిరి తెలంగాణ పత్రిక జూన్ 5. కోటగిరి ఉమ్మడి మండలంలోని కొత్తపల్లి క్యాంప్ చెందిన కొత్తపల్లి సహకార సంఘ మాజీ డైరెక్టర్ చాగం కృష్ణారెడ్డి తండ్రి కోటిరెడ్డి మరణించడంతో దశదిన కర్మకు హాజరై కోటిరెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులకు ఓదార్చే ప్రగాఢ సానుభూతి తెలిపారు. కోటగిరి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గంగాధర్ మాతృమూర్తి లక్ష్మీబాయి ఇటీవల మరణించడంతో ఆమె చిత్రపటానికి పూలమాలవేసి పుష్పాంజలి ఘటించి గంగాధర్ కుటుంబ సభ్యులకు నిజామాబాద్ జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి ఓదార్చే ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట ఉమ్మడి మండలాల మాజీ జెడ్పిటిసి శంకర్ పటేల్ జిల్లా కోప్షన్ నెంబర్ సిరాజ్ మాజీ సర్పంచులు ఎజాజ్ ఖాన్ పత్తి లక్ష్మణ్ మాజీ ఎంపీటీసీలు ఏఎంసీ మాజీ డైరెక్టర్ కోటగిరి సుదర్శన్ బస్వాపూర్ శ్రీధర్ వాసు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 5రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో ఇటీవల ఇందిరమ్మ ఇండ్లు మంజూరీ పత్రాలు అందుకున్న లబ్ధిదారులు గురువారం రోజున జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ని కలిసి కృతజ్ఞతలు తెలిపారు కలెక్టర్ ను కలిసిన వారిలో లబ్ధిదారులు తోపాటు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హమీద్ నాయకులు అక్కపల్లి బాలయ్య, లక్కం నాంపల్లి తదితరులు ఉన్నారు

## మొక్కలు నాటుదాం- పర్యావరణాన్ని పరిరక్షిద్దాం :డాక్టర్ రుబీనా



భీమదేవరపల్లి మండల ప్రతినిధి: జూన్ 5, (తెలంగాణ పత్రిక):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని అని వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ రుబీనా అన్నారు.గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని వంగర ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యం గా మొక్కలు నాటి, వాటిని సంరక్షించి,పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు.తద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణం,కాలుష్యరహిత సమాజాన్ని అందించిన వారమౌతమన్నారు.భూమిపై పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించడానికి చెట్లు ఎంతో ఉపయోగపడతాయన్నారు.ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని,అందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.ప్లాస్టిక్ వినియోగం వల్ల అనేక అనర్థాలు ఉన్నాయని సూచించారు.కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరు పరిసర ప్రాంతాలలో మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సిరిసిల్లలో ఘనంగా రావి నారాయణరెడ్డి జయంతి



సిరిసిల్ల టౌన్ జూన్ 5(తెలంగాణ పత్రిక): రాజన్న సిరిసిల్ల జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో రావి నారాయణ రెడ్డి జయంతి కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్బంగా రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి ఆధ్యుడిగా,సేవా తత్పురుషుడిగా రావి నారాయణరెడ్డి ని స్మరించుకున్నారు, గొప్ప సంఘసంస్కర్తగా పేద ప్రజలు, రెడ్డి బిడ్డల అభివృద్ధి కోసం వామపక్ష సాయుధ పోరాటం చేసిన గొప్ప నాయకుడన్నారు. ఉదార ప్రజాస్వామ్యవాది అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో జిల్లా కోర్ కమిటీ సభ్యులు బాణపురం రంగారెడ్డి, పొన్నాల బాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఎగుమామిడి క్రిష్ణారెడ్డి, గుల్లపల్లి నర్సింహా రెడ్డి, కోశాధికారి– ఏడమల హన్మాంతరెడ్డి ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ కంది భాస్కర్ రెడ్డి, అబ్బాడి తిరుపతి రెడ్డి, సీనియర్ నాయకులు సింగిరెడ్డి రవీందర్ రెడ్డి పాల్గొని నివాళులు అర్పించారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా:– ప్రతినిధి జూన్ 5 తెలంగాణ పత్రిక:భవిష్యత్ తరాలకు ఆరోగ్యవంతమైన పర్యావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చెట్లు మనకు నీడను, ఆక్సిజన్‌ను అందించడంతో పాటు పర్యావరణ సమతుల్యతను కాపాడతాయి. వాటిని నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్ తరాలు ఆక్సిజన్ కొరకు పోరాడే దుస్థితి ఏర్పడుతుందని అన్నారు. కాలుష్యం పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అనేక ఆరోగ్య సమస్యలకు గురవుతున్నారని కలెక్టర్ ఆందోళన వ్యక్తం చేశారు.అలాగే ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందని, ప్రతి ఒక్కరూ తమ జన్మదినాలు, ఇతర ప్రత్యేక సందర్భాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించే అలవాటును పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్యాంపు కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## మూడు నెలల ఉచిత బియ్యం పంపిణీ లో ఏదైనా సమస్యలు ఎదురైతే మా దృష్టికి తీసుకురావాలి:సయ్యద్ ఫైసల్

ఏటూరునాగారం(ములుగు) జూన్5 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: ములుగు మండలంలోని ఇంచర్ల గ్రామం, వెంకటాపూర్ మండలంలోని వెంకటాపూర్ గ్రామంమరియుగోవిందరావుపేట మండలంలో దుంపల్లిగూడెం గ్రామల్లో ఉన్న చౌకదారుల దుకాణలును గౌరవ శ్రీ మహేందర్ జి, అడిషనల్ కలెక్టర్ ములుగు సయ్యద్ ఫైసల్ హుస్సేని, జిల్లా పౌరసరఫరాల అధికారి ములుగు మరియు డిప్యూటీ తాసిల్దార్ సివిల్ సప్లై అదికారులు తనిఖీ చేసినారు మరియు కార్డుదారులతో సంభాషించినారు మూడు నెలల బియ్యం పంపిణీలో ఏమైనా ఇబ్బందులు మరియు సాంకేతిక సమస్యలు ఎదురవుతున్నాయా అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తమదృష్టికితీసుకురావాల్సిందిగా చౌకధార దుకాణం వారికి మరియు కార్డ్ దారులకు కూడా సూచించినది.



మూడు నెలల బియ్యం ఒకేసారి అందుకోవడం కార్డుదారులు కూడా సంతోషం వ్యక్తం చేసినారు మరియు ఎలాంటి సమస్యలు లేవని తెలిపినారు.

## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు కొండల్ రెడ్డి జన్మదిన వేడుకలు



ఆమనగల్లు జూన్ 5 తెలంగాణ పత్రిక:రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు పట్టణ కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోదరుడు ఎనుముల కొండల్ రెడ్డి జన్మదిన వేడుకలు మాజీ మండల అధ్యక్షుడు మండ్లి రాములు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచి పెట్టారు. అనంతరం కొండల్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు అయిల్ల శ్రీనివాస్ గౌడ్, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా, పట్టణ అధ్యక్షుడు వస్పుల మానయ్య, మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు, ఆమనగల్లు, కడ్తాల్ మండల అధ్యక్షులు తెల్గమల్ల జగన్, బీచ్య నాయక్, సీనియర్ నాయకులు రవీందర్ నాయక్, కాలే మల్లయ్య, ఆనంద్ గౌడ్, కొండల్ రెడ్డి, పూసలి వెంకటయ్య, యూత్ కాంగ్రెస్ నియోజవర్గ ఇంచార్జీ కొప్పు రాఘవేందర్, ఎన్ఎస్యుఐ ఫరీద్, దేవరశెట్టి మహేష్, పులికంటి మైసయ్య, చిన్న మైసయ్య, కండె సాయి, లోక్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి మూడు రోజులు గడిచిన ఆన్లైన్ చేయడం లేదు

### - ఆ పోలీస్ స్టేషన్లో దాడి జరిగిన సివిల్ పంచాయితే- రాజకీయ పలుకుబడి ఉంటేనే ఆ పోలీస్ స్టేషన్లో పనులు - వెలుగులోకి వచ్చింది ఒకటే, రానివి ఎన్నో

కామారెడ్డి , జూన్ 5,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లాలోని కొన్ని పోలీస్ స్టేషన్లో వ్యక్తులపై దాడులు జరిగిన అవి సివిల్ పంచాయతీ అంటూకామారెడ్డి జిల్లాలో కనిపించని ఫ్రెండ్లీ పోలీస్ అంటోన్న ప్రజలు. పోలీస్ స్టేషన్కు వెళితే రాజకీయ పరపతి లేదా డబ్బు ఉంటేనే అక్కడ న్యాయం జరుగుతుందని జిల్లా ప్రజలు చర్చించుకుంటున్నారు. కామారెడ్డి జిల్లాలోని బిబిపేట పోలీస్ స్టేషన్ లో ఈనెల మూడవ తేదీన తనపై దాడి జరిగిందని తనకు గాయాలయ్యాయని 100 కు డయల్ చేయగా బిబిపేట పోలీసులు వచ్చి తనకు అయిన గాయాల ఫోటోలు తీసుకున్నారని అదే రోజు బిబిపేట పోలీస్ స్టేషన్కు వెళ్లి ఫిర్యాదు చేయడం జరిగిందని ఆయన ఈనెల 5 వరకు కూడా ఆన్లైన్ చేయలేదని బాధితురాలు పేర్కొంటున్నారు. మండలంలోని జనగామ గ్రామానికి చెందిన డాకూరి సుజాత మోహన్ లకు తమ ఇంటి వెనకాల వృధా నీరు పోవడానికి 1992 సంవత్సరంలో అదే గ్రామానికి చెందిన మద్దూరి కృష్ణారెడ్డి అనే వ్యక్తి వద్ద గజం వెడల్పుతో 65 గజాల పొడవు స్థలాన్ని కొనుగోలు చేశారు. అప్పటినుండి తన ఇంటి నుండి వృధా నీరుతో పాటు వర్షపు నీరు సైతం ఆ మోరిగుండానే బయటకు వెళుతూ ఉండేదని ఈమధ్య డాకూరి శ్రీనివాస్, పాత రాజు ( ప్రస్తుత బిక్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ) అనే వ్యక్తిలు అట్టి మోరి స్థలాన్ని కబ్జా చేసి నీరు పోకుండా చేసి తమకు ఇబ్బంది కలిగించడంతో ఇదేమిటని ప్రశ్నిస్తే డాకూరి శ్రీనివాస్, డాకూరి అమ్రేష్, డాకూరి సత్తవ, డాకూరి నర్సవ్వలు లు మా భార్యాభర్తలపై దాడి చేయడం జరిగిందన్నారు. ఈ విషయంపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి రెండు రోజులు గడిచిన ఆన్లైన్ చేయకపోవడంతో తన భర్త మోహన్ బుధవారం రోజునా బీబీపేట్ ఎస్ఐ ని కలవగా ఇది సివిల్ పంచాయతీ కోర్టులో చూసుకోండి అన్నాడని పేర్కొన్నారు. తిరిగి గురువారం ఆన్లైన్ రిసిప్ట్ కోసం వెళితే ఇప్పటివరకు ఆన్లైన్ చేయలేదని పోలీస్ స్టేషన్లో పోలీసులు తెలపడంతో వెంటనే 100 నెంబర్కు ఫోన్ చేయగా రిసీవ్డ్ కాపీ ఇచ్చారని ఆమె తెలిపారు. ఇప్పటికైనా జిల్లా ఎస్పీ స్పందించి తనకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## జవహర్ నవోదయ విద్యాలయాల్లో ఈ ఏడాది నుండే తరగతుల నిర్వహణ

### -రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి యోగితారాణాలి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 05: ఆయా జిల్లాలకు కొత్తగా మంజూరైన జవహర్ నవోదయ విద్యాలయాల్లో ప్రస్తుత (2025–2026) విద్యా సంవత్సరం నుండే తరగతులు ప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ యోగితారాణా సూచించారు. పాఠశాల విద్యా శాఖ సంచాలకులు నర్సింహారెడ్డితో కలిసి గురువారం ఆమె ఆయా జిల్లాల కలెక్టర్లు, జిల్లా విద్యా శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా విద్యా శాఖ కార్యదర్శి యోగితారాణా మాట్లాడుతూ, జవహర్ నవోదయ విద్యాలయాలకు శాశ్వత ప్రాతిపదికన భవన నిర్మాణాల కోసం అనుకూలమైన స్థలాన్ని గుర్తించాలని కలెక్టర్లకు సూచించారు. ఇప్పటికే స్థల నిర్ధారణ పూర్తయిన జిల్లాలలో నవోదయ విద్యాలయాల భవన నిర్మాణాలకు చొరవ చూపాలన్నారు. శాశ్వత భవనాలు సమకూరే వరకు అందుబాటులో ఉన్న తాత్కాలిక భవనాల్లో ఈ విద్యా సంవత్సరం నుండే తరగతులు నిర్వహించాలని సూచించారు. తరగతి గదులు, నీటి వసతి, టాయిలెట్స్ వంటి కనీస సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. చిన్నచిన్న మరమ్మతులు, ఫర్నీచర్ వంటి వాటి కోసం ప్రతిపాదనలు పంపితే నిధులు మంజూరు చేస్తామని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, జిల్లా విద్యా శాఖ అధికారి పి.అశోక్, పంచాయతీరాజ్ ఈ.ఈ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## రక్తధాన శిభిరంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్డే బోయిన శ్రీనివాసరావు




(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 5):– ఖమ్మం పార్లమెంటు సభ్యులుగా రామ సహాయం రఘురాం రెడ్డి ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా గట్టయ్య సెంటర్ లోని క్యాంప్ కార్యాలయం నందు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం ,కేక్ కటింగ్ కార్యక్రమంలో పొంగులేటి అనుచరులు పాల్గొనడం జరిగింది..అనంతరం పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఈ కార్యక్రమంలో టెలికాం డైరెక్టర్ ఉమ్మినేని కృష్ణ, వడ్డే బోయిన శ్రీనివాసరావు,కరాటే వేణు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ ను పారదోలుదాం పర్యావరణాన్ని కాపాడుకుందాం



నర్సంపేట జూన్ 05 (తెలంగాణ పత్రిక) ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగాగురువారం రోజు దుగ్గొండి గ్రామ పంచాయతి కార్యాలయం లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్బంగా ప్రత్యేక గ్రామ సభ నిర్వహించి మహిళలచే ప్రతిజ్ఞ చేపించారు. గ్రామాల్లో వీది వీది పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి శ్రమదానం చేయడం జరిగింది. మహిళలచే ర్యాలీలు నిర్వహించి ప్లాస్టిక్ రహిత సమాజం కోసం గ్రామ కుడలల్లో ప్రజలను చైతన్య పరుస్తూ స్లోగాన్ల ద్వారా ప్రజలను చైతన్యం చేస్తూ మొక్కలు నాటిన జాతీయ అవార్డు గ్రహీత ఏపిఎం గుజ్జుల రాజకుమార్. ఈ కార్యక్రమం లోం ఏ.పి.యం. గుజ్జుల రాజ్ కుమార్ , పంచాయతి సెక్రటరీ రాజేంద్ర ప్రసాద్ , వి,వో ఓబీ వారు మరియు మహిళా సంఘ లీడర్ లు, వి.వో.ఏ లు శోభ, సువర్ణ సంఘ సభ్యులు, గ్రామ పంచాయతి సిబ్బంది హాజరు కావడం జరిగింది.

## రైతులకు నాణ్యమైన విత్తనాలకు అందించాలి

### జిల్లా వ్యవసాయ అధికారి సందీప్



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 5 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో జిల్లా వ్యవసాయ అధికారి సందీప్ పలు విత్తనాల దుకాణాలను తనిఖీ చేశారు రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని నకిలీ విత్తనాలు అమ్మినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి సలావుద్దీన్ ఎస్సై ప్రేమానందం తదితరులు ఉన్నారు

## రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం జయప్రదం చేయాలి



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 05 ( తెలంగాణ పత్రిక) యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం లో వివేరా హెూటల్ లో 6వ,తేదీన ఏర్పాటు చేసిన రెవెన్యూ ఉద్యోగ సంఘాల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి నల్లగొండ,సూర్యపేట,యాదాద్రి భువనగిరి జిల్లా పూర్వ వీఆర్వోలందరు తరలివచ్చి జయప్రదం చేయాలని పూర్వ వీఆర్వోల సంక్షేమ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రాల బాలకృష్ణ విజ్ఞప్తి చేశారు.గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాగా రెవెన్యూ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి.లచ్చి రెడ్డి, డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ,టీజీటిఏ రాష్ట్ర అధ్యక్షులు ఎస్. రాములు,టీజీటిఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ పాక,రాష్ట్ర సెక్రటరీ జనరల్ పూల్ సింగ్ చౌహాన్,టీజీటిఏ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు రాధా,టీజీఆర్ ఎస్ ఏ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు బాణాల రామిరెడ్డి, భిక్షం,ఉమ్మడి జిల్లాలో అధ్యక్ష కార్యదర్శులు హాజరవుతున్నారన్నారు. పూర్వవిఆర్వో సోదర, సోదరీమణులందరూ పూర్తిస్థాయిలో తరలివచ్చి రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు రెవెన్యూ ఉద్యోగుల ఐకాస ఆధ్వర్యంలో ఉమ్మడి నల్గొండ జిల్లా భువనగిరిలో జరగనున్న రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనంలో ఉమ్మడి నల్గొండ జిల్లాలోని రెవెన్యూ ఉద్యోగులందరూ పాల్గొనాలన్నారు.